V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శుక్రవారం
17-01-2025

సంపుటి : 01 | సంచిక : 255 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



# తప్పు చేయలేదు.. చేయబోను

"నీకు ధైర్యం ఉంటే నీ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో అయినా.. న్యాయమూర్తుల ముందైనా, ఈడీ ఆఫీసులోనైనా కూర్చుందాం. నీకు ధైర్యం ఉంటే నీవే డేట్ ఫిక్స్ చెయ్యి, టైం ఫిక్స్ చెయ్యి, ప్లేస్ ఫిక్స్ చెయ్యి.. నేను వస్తా. లై డిటెక్టర్ పరీక్ష పెట్టి ఎవరు ఏందో తేల్చుకుందాం. ఎవరు నిజాయితీపరుడో.. ఎవరు దొంగనో తెలంగాణ ప్రజలకు తెలుస్తుంది. నేను సిద్ధం." అంటూ రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.ఫార్ములా ఈ రేసు కేసులో గురువారం కేటీఆర్ విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం బయటికి వచ్చిన కేటీఆర్.. కీలక వ్యాఖ్యలు చేశారు.

## తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం

### లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా?

- కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉంది.. న్యాయమే గెలుస్తుంది
- ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు
- విచారణ అధికారులపై గౌరవం ఉంది
- అందుకే ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా
- రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు
- ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా
- ఈడీ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్
- 7గంటలపాటు కేటీఆర్‌ను విచారించిన ఈడీ అధికారులు

**విశ్వంభర, హైదరాబాద్:** ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ

మిగతా2లో...

# అంతరిక్షంలో స్పేడెక్స్ డాకింగ్ సక్సెస్

## మరో ఘనత సాధించిన ఇస్రో

ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్

ప్రధానమంత్రి మోడీ హర్షం

మన దేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయోగాలను ఇది కీలక మెట్టుగా అభివర్ణించిన ప్రధాని

9



తెలంగాణలో ఇచ్చిన గ్యారంటీలను

# అమలు చేస్తున్నాం

- రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం
- 55 వేల ఉద్యోగాలు కల్పించాం
- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది
- ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వాలి
- కాంగ్రెస్ కీలక హామీల పోస్టర్లు విడుదల చేసిన రేవంత్‌రెడ్డి



**ఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలకు సంబంధించి పోస్టర్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఢిల్లీలో 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి

మిగతా2లో...

పెన్-పేపర్ పద్ధతిలో

# నీట్ పరీక్షలు

- కేంద్రం కీలక నిర్ణయం
- దేశమంతా ఒకే రోజు.ఒకే షిఫ్టులో నిర్వహణ
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడి



**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని

మిగతా2లో...



# మొదట వాదనలు వింటాం

- ఆతర్వాతే కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటాం
- స్పష్టం చేసిన బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్
- 'అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్'పై మొదట విచారణ చేపట్టాలని నిర్ణయం

2

అర్హులకే సంక్షేమ పథకాలు

# దక్కాలి



## లూప్‌హోల్స్ లేకుండా అమలు చేయాలని నిర్ణయం

- ఈనెల 26 నుంచి తెలంగాణలో రెండో విడత సంక్షేమ పథకాల జాతర షురూ
- అమల్లోకి రాబోతున్న నాలుగు పథకాలు
- లబ్ధిదారుల ఎంపికను యుద్ధప్రాతిపదికన మొదలుపెట్టిన ప్రభుత్వం
- ముఖ్యంగా రైతు భరోసా అమలు దిశగా వడివడిగా అడుగులు

**విశ్వంభర తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ ప్రజలకు పండుగలాంటి వార్త.. ఆ రోజున పథకాల జాతర.. ఇవిగో పూర్తి వివరాలు ఈనెల 26 నుంచి తెలంగాణలో రెండో విడత సంక్షేమ పథకాల జాతర షురూ కాబోతోంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.. మొత్తం నాలుగు పథకాలు అమల్లోకి రాబోతున్నాయ్. ఇందుకోసం లబ్ధిదారుల ఎంపికను యుద్ధప్రాతిపదికన మొదలుపెట్టింది ప్రభుత్వం. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి... గ్రామ సభల్లో చర్చించి.. ఆ తర్వాతే అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలన్నది ప్రణాళిక. అమలు కార్యాచరణ కోసం జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు చీఫ్ సెక్రటరీ శాంతికుమారి. ఎటువంటి అపోహలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, నిజమైన

మిగతా2లో...

ఫిర్యాదుచేసి 9నెలలవుతున్నా

# స్పీకర్ నిర్ణయం తీసుకోలేదు

- హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరునెలలైనా కనీసం నోటీసు కూడా ఇవ్వలేదు
- నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలి
- పార్టీ మారిన 10మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్



**విశ్వంభర, హైదరాబాద్:** కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది.

మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి

## అంతేగా!






## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 117 | ₹ 139 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 202 | ₹ 229 |

బస్తర్ రీజియన్‌లో

# ఎన్‌కౌంటర్

17 మంది నక్సల్స్ హతం..!

ఈ నెలలో ఇది రెండో ఎన్‌కౌంటర్



**బస్తర్:** ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 17 మంది నక్సలైట్లు హతమయ్యారు. బీజాపూర్ జిల్లా ఊసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పూజారీ కాంకేర్, మారేడుబాక ప్రాంత అడవుల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి ఇరుపక్షాల

మిగతా2లో...



# 8వ వేతన సంఘం ఏర్పాటు

- షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

2

సైఫ్ అలీఖాన్‌పై

# దాడి

- నిందితుడి ఫొటో రిలీజ్ చేసిన పోలీసులు
- ఆ దాడిలో సైఫ్ వీపుపై భాగంలో వెన్నెముక వద్ద తీవ్రగాయం
- ప్రమాదం నుంచి బయటపడినట్లు లీలావతి ఆస్పత్రి వైద్యులు ప్రకటన

2



# తప్పు చేయలేదు.. చేయబోను

**మొదటిపేజీ తరువాయి**

అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు. ''రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తా.



నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. గురువారం ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చువుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా'' అని కేటీఆర్ తెలిపారు.

**7 గంటల పాటు కేటీఆర్‌ను ప్రశ్నించిన ఈడీ అధికారులు**

ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)అధికారులు దాదాపు 7 గంటల పాటు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీసినట్టు సమాచారం. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై ప్రధానంగా ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారించారు. ఫార్ములా--ఈరేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

**ఈడీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత**

కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బాష్పవాయువు, వాటర్‌కెనాన్ల వాహనాలను పోలీసులు తెప్పించారు.

# పెన్-పేపర్ పద్ధతిలో నీట్ పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి**

నిర్ణయించినట్లు తెలిపింది.

''నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది'' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ )లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్యశాఖలు జరిపిన విస్తృత చర్చల్లో ఓఎంఆర్ పద్ధతికే మొగ్గుచూపుతూ నిర్ణయం తీసుకున్నారు.

# తెలంగాణలో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి**

మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను తాము నెరవేర్చుతున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు. ''తెలంగాణలో మేము ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నాం. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. విజయవంతంగా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో 55 వేల ఉద్యోగాలు కల్పించాం. తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వాలి'' అని రేవంత్‌రెడ్డి కోరారు.

**కాంగ్రెస్ ఎన్నికల హామీలు..**

రూ.500లకే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్

300 యూనిట్ల ఉచిత కరెంట్

**ఉచిత రేషన్ కిట్లు**

**యువ ఉడాన్ యోజన:** ఏడాదిపాటు నిరుద్యోగ యువతకు ప్రతి నెలా రూ.8,500

**ప్యారీ దీదీ యోజన:** మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం

**జీవన్ రక్ష యోజన:** రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా

70 శాసనసభ స్థానాలు ఉన్న దిల్లీ (Delhi)కి ఒకేవిడతలో ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# ఫిర్యాదుచేసి 9నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదు

**మొదటిపేజీ తరువాయి**

కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్‌ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని, కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. గతంలో కేశం మేఘాచంద్ర కేసులో ఇచ్చిన తీర్పు అమలు చేయాలని భారాస కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ 3నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును భారాస ప్రస్తావించింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి..

**ముంబయి:** సైఫ్ అలీఖాన్ ఇంట్లో చోటుచేసుకున్న పరిణామాలపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. తాజాగా సైఫ్ ఇంటికి సంబంధించిన సీసీ ఫుటేజీ విడుదల చేశారు. అందులో నిందితుడిని గుర్తించారు. సంబంధిత వీడియోలో నిందితుడు మెట్లు దిగితూ కనిపించాడు. ఆ విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.తెల్లవారుజామున 2.33 గంటలకు నిందితుడు మెట్లు దిగి వెళ్తున్నట్టు ఫుటేజీలో కనిపించింది. బ్యాగ్ తగిలించుకుని, స్కార్ఫ్ భుజంపై వేసుకుని కనిపించాడు. అగ్నిప్రమాదం వేళ వాడే మెట్ల మార్గంలో నిందితుడు సైఫ్ ఇంట్లోకి ప్రవేశించాడని, అతడు దొంగతనం కోసమే వచ్చినట్టు భావిస్తున్నామని స్థానిక డీసీపీ దీక్షిత్ గేడమ్ ఇప్పటికే తెలిపారు. సైఫ్ కుటుంబంలోని పనివారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దొంగపై హత్యాయత్నం కేసు నమోదైంది. గురువారం తెల్లవారుజామున సైఫ్‌పై దుండగుడు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఆ దాడిలో నటుడి వీపుపై భాగంలో వెన్నెముక వద్ద తీవ్రగాయమైందని, ప్రస్తుతం ఆయన ప్రమాదం నుంచి బయటపడినట్లు ఆయనకు చికిత్స అందిస్తున్న లీలావతి ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. శస్త్రచికిత్స చేసి 2.5 అంగుళాల కత్తి ముక్కను అక్కడి నుంచి తొలగించారు. దీంతోపాటు వెన్నుపూసలో ద్రవాలు లీక్ కాకుండా సరిచేశారు. ఎడమ చేయి, మెడవద్ద చోటు చేసుకొన్న గాయానికి ప్లాస్టిక్ సర్జరీ బృందం చికిత్స చేసింది

# మొదట వాదనలు వింటాం

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన 'అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్'పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుంది. పునర్విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని స్పష్టం చేసింది. 811 టీఎంసీల్లో రెండు రాష్ట్రాల వాటా తేల్చడం ముఖ్యమని ట్రైబ్యునల్ పేర్కొంది. మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాతే 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.

# బస్తర్ రీజియన్‌లో ఎన్‌కౌంటర్..

**మొదటిపేజీ తరువాయి**

మధ్య కాల్పులు జరిగాయి. ఈ నెలలో ఇది రెండో ఎన్‌కౌంటర్. మూడు జిల్లాలకు చెందిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), ఐదు బెటాలియన్ల సీఆర్పీఎఫ్, కోబ్రా, సీఆర్పీఎఫ్ 229వ బెటాలియన్ బలగాలు నక్సల్స్ ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టి కాల్పులు జరిపాయి. ఇదే జిల్లాలో ఈ నెల 12న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా నక్సల్స్‌తోపాటు ఐదుగురు నక్సలైట్లు మరణించారు.



# అర్హులకే సంక్షేమ పథకాలు దక్కాలి

**మొదటిపేజీ తరువాయి**

అర్హులకే లబ్ధి దక్కేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా రైతు భరోసా అమలు దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది రేవంత్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలో అసలైన రైతుల కంటే నకిలీ రైతుల జేబుల్లోకే ఎక్కువగా రైతుబంధు నిధులు వెళ్లాయని భావించిన సర్కార్.. తమ హయాంలో ఇటువంటి లూప్‌హోల్స్ లేకుండా అమలు చేయాలని నిర్ణయించింది. ముఖ్యంగా రైతుభరోసా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రేవంత్ ప్రభుత్వం. సాగులో ఉన్న భూమి కోసం ఏటా 12వేలు పెట్టుబడి సాయంగా అందజేయాలన్నది ప్రభుత్వ సంకల్పం నుంది. అధికారంలోకి వస్తే ఎకరాకు ఏడున్నర వెయ్యి చొప్పున రెండు పంటలకూ కలిపి 15 వేలు జమ చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి దీన్ని 12వేలకు కుదించింది రేవంత్ సర్కార్. భూభారతి పోర్టల్ నుంచి పట్టదారు పాస్ పుస్తకాలున్న రైతుల వివరాలను మండల వ్యవసాయ అధికారులకుఅందజేసింది ప్రభుత్వం. ఈ డేటా ఆధారంగా రెవెన్యూ అధికారితో కూడిన ప్రత్యేక బృందాలు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములు ఎక్కడ..? గ్రామాల్లో ఇళ్లు, కాలనీలుగా మారిన భూములేంటి? రియల్ ఎస్టేట్ వెంచర్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాములకు, మైనింగ్‌కు వినియోగిస్తున్న భూములు.. ఇలా క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రతీ సర్వేనెంబర్‌ను పరిశీలించి... వ్యవసాయయోగ్యం కాని ప్రతీ సెంటునూ లెక్క తేల్చడమే టార్గెట్. రాళ్లు-రప్పలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, నివాస స్థలాలకు రైతు భరోసా ఇచ్చి ప్రజాధనాన్ని వృథా చేయకుండా ఈ సర్వే దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అధికారుల సర్వేకు రైతులనుంచి కూడా మద్దతు లభిస్తోంది. గ్రామాల్లో ఒక్కో సర్వే నెంబర్‌ను డిజిటల్ మ్యాప్స్, జిపిఎస్ ద్వారా పరిశీలిస్తారు. 19వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సర్వే చేసిన తర్వాత.. సేకరించిన వివరాలను గ్రామ సభలో చదివి వినిపిస్తారు. 24వ తేదీ వరకు అభ్యంతరాల్ని స్వీకరించి.. చర్చిస్తారు. 25వ తేదీ నాటికి తుదిజాబితాను జిల్లా కలెక్టర్లు నిర్ధారించి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తారు. ఇన్‌చార్జ్ మంత్రులతో ఆమోదం తీసుకుంటారు. 26 నుంచి అర్హులైన రైతులకు రైతు భరోసా అమలు చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 68 లక్షల 99 వేల మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలున్నాయి. ధరణి రికార్డుల ప్రకారం మొత్తం భూమి 1.52 కోట్ల ఎకరాలు. ఇందులో సాగు చేయని భూములు తీసేస్తే కోటి 30 లక్షల ఎకరాలు మాత్రమే మిగులుతాయని, వీటికి మాత్రమే రైతు భరోసా అందుతుందని ప్రాథమిక అంచనా వేసింది ప్రభుత్వం. ఇందుకోసం 7 వేల 625 కోట్లు అవసరమౌతుంది. తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది.. అందరూ ఈ నాలుగురోజుల పాటు ఉరుకులు పరుగుల మీద సర్వే చేస్తారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారుల ఎంపిక చేసి డేటా సిద్ధం చేస్తారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం శుభవార్త..

# ప్రత్యేక ప్యాకేజీ సిద్ధం?

**ఢిల్లీ:** ఆర్థికంగా నష్టాల్లో ఉన్న రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (వైజాగ్ స్టీల్ ప్లాంట్) పరిరక్షణకు కేంద్రం సిద్ధమైంది. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా, నిర్వహణ పరంగా నష్టాలను ఎదుర్కొంటోంది. దీన్ని అధిగమించేందుకు భారీగా సాయం అందించాలని నిర్ణయించింది. గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో స్టీల్ ప్లాంట్ అంశంపై చర్చ జరిగింది. ఆర్థిక వ్యవహారాల కేబినెట్ ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టు సమాచారం. రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్‌ను నడిపేందుకు సిద్ధమైనట్టు సమాచారం. దీనికి సంబంధించిన విధివిధానాలను కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి శుక్రవారం వెల్లడించే అవకాశముంది. ఇటీవల సీఎం చంద్రబాబు.. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీ అందించాలని కోరిన విషయం తెలిసిందే. స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాదని గతంలోనే కేంద్ర మంత్రి కుమారస్వామి వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ మార్గాలపై పలుమార్లు మంత్రిత్వశాఖ చర్చలు జరిపింది.



**కొన్ని నెలలుగా కార్మికుల ఆందోళన..**

నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. కనీస సామర్థ్యంతో పనిచేస్తుండడమే నష్టాలు పెరిగిపోవడానికి కారణమని కేంద్రం అంచనాకు వచ్చింది. దీంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ఉక్కు పరిశ్రమల మాదిరిగా సొంతంగా గనులు లేకపోవడమే విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలకు కారణమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌ను కూడా కార్మిక సంఘాలు చేస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో కార్మికుల ఆశలు చిగురించాయి. విశాఖ ఉక్కు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధం కావడంతో.. ప్రత్యేక ప్యాకేజీ విధివిధానాలు ఎలా ఉంటాయన్న అంశంపై కార్మిక వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# అఫ్జల్‌గంజ్‌లో బీదర్ దొంగల ముఠా కాల్పులు

**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని అఫ్జల్‌గంజ్‌లో గురువారం రాత్రి కాల్పులు కలకలం సృష్టించాయి. ట్రావెల్స్ ఆఫీసు మేనేజర్‌పై దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులకు పాల్పడిన ముఠాను బీదర్ ఏటీఎం దొంగల ముఠాగా పోలీసులు తేల్చారు. దొంగల ముఠాను పట్టుకునేందుకు బీదర్ పోలీసులు హైదరాబాద్‌కు వచ్చారు. పోలీసులను చూసిన దొంగల ముఠా.. తప్పించుకునేందుకు అఫ్జల్‌గంజ్‌లో ఉన్న ఓ ట్రావెల్స్ కార్యాలయంలోకి ప్రవేశించారు. పోలీసులపై కాల్పులు జరుపుతుండగా.. అక్కడే ఉన్న ట్రావెల్స్ కార్యాలయం మేనేజర్‌కు బుల్లెట్లు తగిలాయి. దీంతో అతనికి తీవ్ర రక్తస్రావం జరిగింది. అప్రమత్తమైన హైదరాబాద్ పోలీసులు కూడా బీదర్ పోలీసులతో పాటు దొంగల ముఠాను పట్టుకునేందుకు యత్నిస్తున్నారు.



**అసలేం జరిగిందంటే..?**

కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌లో పట్టపగలే దోపిడీ దొంగలు రెచ్చిపోయిన సంగతి తెలిసిందే. బీదర్‌లో గురువారం ఉదయం ఏటీఎంకు డబ్బులు తరలిస్తున్న వాహనంపై దోపిడీ దొంగలు దాడి చేశారు. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు సెక్యూరిటీ గార్డులు మృతి చెందారు. దాడి అనంతరం డబ్బు పెట్టెతో దుండగులు అక్కడి నుంచి ఉడాయించారు. అందులో సుమారు రూ.93 లక్షల నగదు ఉన్నట్లు సమాచారం. మరోవైపు దాడి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిని అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఇక దొంగలు తెలంగాణ వైపు తమ బైక్‌ను మళ్లించినట్లు బీదర్ పోలీసులు నిర్ధారించుకున్నారు. దీంతో బీదర్ నుంచి హైదరాబాద్ నగరానికి గురువారం సాయంత్రం వరకు చేరుకున్నారు. అఫ్జల్ గంజ్ వద్ద దొంగలకు బీదర్ పోలీసులు తారసపడ్డారు. దీంతో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు అఫ్జల్ గంజ్‌లో ఉన్న ప్రయివేటు ట్రావెల్స్ కార్యాలయంలోకి దొంగలు ప్రవేశించి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ట్రావెల్స్ కార్యాలయం మేనేజర్‌కు గాయాలయ్యాయి.

# 8వ వేతన సంఘం ఏర్పాటు..

**దిల్లీ:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి. త్వరలోనే కొత్త కమిషన్ ఛైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించనున్నారు.

**షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం**

శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఎన్‌జీఎల్‌వీ, ఎల్ఎంవీ3 ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది. మనుషులను రోదసిలోకి పంపడానికి అనుకూలంగా లాంచ్‌ప్యాడ్ రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నాలుగేళ్ల వ్యవధిలో దీనిని పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం..

# యాదాద్రి జిల్లా వాసులు నలుగురు మృతి

**ఔరంగాబాద్:** మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం.. అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడడంతో, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొండగడప గ్రామానికి చెందిన వారు. షిరిడి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇక నలుగురు మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసుల విచారణలో తేలింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మీనాక్షి పత్తి మిల్లులో భారీ అగ్ని ప్రమాదం



**విశ్వంభర, కాటారం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మీనాక్షి పత్తి మిల్లులో గురువారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రస్తుతం మిల్లులో సుమారు 2వేల క్వింటాళ్ల పత్తి ఉందని చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పారు. రూ.కోటి మేర నష్టం జరిగినట్లు మిల్లు యాజమాన్యం తెలిపింది.

# ఆప్ గెలిస్తే.. మద్యం పాలసీ అమలు తప్పదు

ఢిల్లీ: ఢిఇల్లీ ముఖ్యమంత్రి ఆతిశీపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. దేశ రాజధానిలో మళ్లీ మద్యం పాలసీని అమలు చేసేందుకు ఆమె మొగ్గు చూపుతున్నారంటూ ఆరోపించింది. మద్యం మాఫియా ప్రయోజనాల గురించి సీఎం ఆలోచిస్తున్నారంటూ వ్యాఖ్యానించింది. ఇటీవల ఓ జాతీయ మీడియా సంస్థకు ఆతిశీ ఇచ్చిన ఇంటర్వ్యూలో మద్యం పాలసీపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. అనేక రాష్ట్రాలు అవలంబించిన ఈ విధానం ద్వారా గణనీయంగా ఆదాయం పెరిగిందని ఆమె వ్యాఖ్యానించారు. ఆతిశీ వ్యాఖ్యలపై కాషాయ పార్టీ మండిపడుతోంది. దేశ రాజకీయ చరిత్రలో ఇది చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని విమర్శించింది. ''లిక్కర్ మాఫియా ప్రయోజనాల కోసం ఆప్ ఆలోచిస్తోంది. రాజకీయా చరిత్రలో ఇదో చీకటి అధ్యాయం. సీఎం ఇలా మాట్లాడడం ఆమోదయోగ్యం కాదు. ఆమె వ్యాఖ్యలు ఎంతో బాధాకరం. ఇప్పటికే లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జైలుకు వెళ్లిన మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఆప్ సీనియర్ నేతలు మనీశ్ సిసోదియా ఇతర నాయకులు.. ఎన్నికల్లో విజయం సాధిస్తే మళ్లీ దీన్ని అమలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది'' అని బీజేపీ నేత రవి శంకర్ ప్రసాద్ ఆరోపించారు.

# జైపాల్ రెడ్డికి ప్రముఖుల నివాళులు

**విశ్వంభర, హైదరాబాద్:** స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా గురువారం హైదరబాద్ నెక్లెస్ రోడ్డు వద్ద ఉన్న ఆయన ఘాటు వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ప్రముఖులు, కుంటుంబీకులు, అభిమానులు. జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రముకులు మాజీ ఉపరాష్ట్రపతి పతి వెంకయ్య నాయుడు, ఉండవల్లి అరుణ్ కుమార్, కేవీపీ రామచంద్రరావు, కేశవరావు, కోదండరాం, జానారెడ్డి, ఈటల రాజేందర్, ప్రసాద్ కుమార్, గుత్తా సుఖేందర్ రెడ్డి, దైవజ్ఞ శర్మ తదితరులు.

యువత జైపాల్ రెడ్డి స్ఫూర్తి తో ముందుకెళ్లాలి

మాజీ కేంద్ర కేబినెట్ మంత్రి, అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత ఎస్. జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి , టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి తో కలిసి హైదరబాద్ లోని ఆయన సమాధిని సందర్శించి, పూలమాల తో శ్రద్ధాంజలి ఘటించారు. వారు మాట్లాడుతు దేశ రాజకీయాల్లో అమూల్యమైన సేవలను అందించిన ఘనత వహించారని, నైతిక విలువలకు కట్టుబడి పనిచేసిన మహనీయుడని తెలిపారు. ఆయన చూపిన మార్గం స్ఫూర్తిగా ఉండాలని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.





















# మోడీ, రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు..

### కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు



**విశ్వంభర, వరంగల్ :** ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్డి రాజ్యాన్ని పడగొట్టి.. బీసీ రాజ్యాన్ని నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్‌లో మీడియాతో కేఏ పాల్ మాట్లాడారు. వరంగల్‌లో మీట్ ది ప్రెస్ పెట్టకుండా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను అడ్డుకున్నారని కేఏ పాల్ ఆరోపణలు చేశారు. సదాశివపేటను అభివృద్ధి చేసినట్టు వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీని గెలిపించండి.. 100 రోజుల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తాను. సంవత్సరంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తానని పాల్ పేర్కొన్నారు. కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి వసూలు చేసిన ట్యాక్స్ డబ్బులతో ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్వెస్టర్లు లేక అదానీకి కట్ట పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పులు పెరుగుతున్నాయి. ప్రజలు కష్టాల పాలవుతున్నారు అని పాల్ పేర్కొన్నారు.రెడ్ల పార్టీలల్లోని బీసీలు బయటకు రండి.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొడుదాం. చిత్తశుద్ధి ఉన్న ఏ ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకూడదు. రాబోయే ఎన్నికల్లో తాను సీఎం అవుతానని కేఏ పాల్ ప్రకటించుకున్నారు.

## కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకొస్తారు

### : సుంకె రవిశంకర్



**విశ్వంభర, హైదరాబాద్ :** ఫార్ములాఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కడిన ముత్యంలా బయటకు వస్తారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఎన్ని చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు చేపట్టినా ఏమీ చేయలేరన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యానికి లేదని పేర్కొన్నారు.నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి రైతులకు నీళ్లందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈడీ కార్యాలయం వద్ద అరెస్టు చేసిన పలువురు బీఆర్ఎస్ నేతలను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిలో పల్లెరవికుమార్ గౌడ్, క్రిశాంక్, సుమిత్రానంద్, పావని గౌడ్, కీర్తిలత గౌడ్, తదితరులు ఉన్నారు.

## భాగవత్ దేశ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు: మమతా బెనర్జీ



**కోల్‌కతా:** అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందింస్తూ.. ఇది దేశ చరిత్రను వక్రీకరించడానికి ఆర్ఎస్ఎస్ పన్నుతున్న పథకమని విమర్శించారు. ''భాగవత్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. అవి భారతదేశ చరిత్రకు వ్యతిరేకమైనవి. ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక, అసంబద్ధమైన వ్యాఖ్యలతో దేశ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. దేశాన్ని మతం ఆధారంగా విభజించాలని చూస్తే మేము ఊరుకోము. దేశం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం'' అని మమతా బెనర్జీ అన్నారు.

ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ మాట్లాడుతూ భాగవత్ తన వ్యాఖ్యల ద్వారా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి.. అసంఖ్యాక త్యాగాలు చేసిన వారిని అవమానించారని దుయ్యబట్టారు. ఆయన ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భాజపా తప్పుగా వక్రీకరించి ప్రచారం చేస్తోందని విమర్శించారు.దేశానికి నిజమైన స్వాతంత్ర్యం రామమందిర ప్రతిష్ఠాపన రోజునే వచ్చిందని ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు.

## కోటి దాటిన టీడీపీ సభ్యత్వాలు..

### కార్యకర్తలు, నాయకులకు చంద్రబాబు అభినందనలు

**విశ్వంభర, అమరావతి:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ఒక కోటి (1,00,52,598) దాటడం ఎంతో గర్వకారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల సభ్యత్వ నమోదులో ఇదో గొప్ప రికార్డు అని వెల్లడించారు. అసాధారణమైన ఈ లక్ష్యాన్ని చేరుకున్న వేళ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఘనత తనకు ఎనలేని సంతృప్తిని ఇచ్చిందన్నారు.ఈ మహా క్రతువులో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు, నాయకుడికి అభినందనలు తెలిపారు. కార్యకర్తల కష్టమే ఈ ఫలితమని స్పష్టం చేశారు. కోటి మంది పసుపు సైన్యంతో పార్టీని తీర్చిదిద్దిన కార్యకర్తే పార్టీకి అధినేత అని పేర్కొన్నారు. కార్యకర్తల పార్టీగా దినదిన ప్రవర్ధమానమై తెలుగు దేశం వర్ధిల్లుతోందన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న నారా లోకేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు దేశాన్ని బలపరచడం అంటే రాష్ట్రాన్ని బలపరచడమేనని తెలిపారు. కార్యకర్తల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో మరింతగా శ్రమించి పార్టీని, రాష్ట్రాన్నిసమున్నత స్థానంలో నిలిపేందుకు అనుక్షణం ప్రయత్నిస్తామని ఈ సంతోష సమయంలో అందరికీ మాట ఇచ్చారు.



# 100 ఏళ్లుగా ప్రతి కుంభమేళాకు స్వామి శివానంద



**ప్రయాగ్‌రాజ్:** ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు క్యూ కడుతున్నారు. మూడు రోజుల్లోనే ఆరు కోట్ల మంది హాజరైనట్లు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో మహాకుంభ నగర్‌కు చేరుకున్న పద్మశ్రీ గ్రహీత, ప్రముఖ యోగా సాధకులు స్వామి శివానంద క్యాంపు వద్ద భక్తులు క్యూ కడుతున్నారు. దాదాపు 129 ఏళ్ల వయసు (ఆధార్ ఆధారంగా) ఉన్న ఆయన.. గడిచిన 100 ఏళ్లుగా ప్రతి కుంభమేళాకు హాజరవుతున్నారని ఆయన శిష్యులు చెబుతున్నారు.

ప్రయాగ్‌రాజ్ కు వచ్చిన స్వామి శివానంద.. సెక్టార్ 16లో క్యాంపు ఏర్పాటు చేశారు. క్యాంపు బయట అతికించిన ఆధార్ కార్డు పోస్టర్‌పై ఆయన జన్మదినం ఆగస్టు 8, 1896గా పేర్కొన్నారు. ఉదయాన్నే ధ్యానం చేస్తుండగా.. ఆయన దర్శనం కోసం క్యాంపు బయట భక్తులు క్యూ కట్టారు. బెంగళూరు నుంచి వచ్చిన ఓ శిష్యుడు శివానంద గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు.

**పేద కుటుంబం నుంచి!**

''స్వామి ఓ పేద కుటుంబంలో జన్మించారు. కనీసం ఆహారం లభిస్తుందన్న ఆశతో.. గ్రామానికి వచ్చే సాధువులకు అప్పగించాలని ఆయన తల్లిదండ్రులు భావించారు. ఆయనకు నాలుగేళ్ల వయసున్నప్పుడు ఓంకారానంద గోస్వామికి అప్పగించారు. రెండేళ్ల తర్వాత కుటుంబీకులను చూసేందుకు వచ్చేసరికి అతడి సోదరి చనిపోయింది. మరో వారం వ్యవధిలోనే తల్లిదండ్రులిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. అప్పటినుంచి ఒంటరిగా మిగిలిపోయారు. నాలుగేళ్ల వరకు ఎప్పుడూ పాలు, పండ్ల రుచి కూడా చూడలేదట. ఆనాటి పరిస్థితులే స్వామి ప్రస్తుత జీవనశైలికి మార్చాయి'' అని బెంగళూరు భక్తుడు మీడియాకు వివరించాడు.

''స్వామి ఎటువంటి విరాళాలు స్వీకరించరు. ఎటువంటి కోరికలు లేవు. ఏ జబ్బూ లేదు. నూనె, ఉప్పు వంటివి లేకుండా ఉడికించిన ఆహారం మాత్రమే తింటారు. పాల పదార్థాలు కూడా ముట్టరు. రాత్రి తొమ్మిదింటికి పడుకొని ఉదయం మూడు గంటలకే మేల్కొంటారు'' అని మరో భక్తుడు చెప్పాడు. యోగా సాధకుడిగా ఉన్న ఆయన్ను గుర్తించిన ప్రభుత్వం.. పద్మశ్రీతో సత్కరించిందని మరో భక్తుడు పేర్కొన్నాడు. ''ఉదయాన్నే లేచి యోగా కోసం కనీసం అరగంట కేటాయించండి. శారీరక శ్రమ లేకపోవడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. ఆరోగ్యకరమైన జీవనానికి నడక ఎంతో అవసరం'' అని నేటి యువతకు స్వామి శివానంద సందేశం ఇస్తున్నారు. ఇదిలాఉంటే, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన స్వామి శివానందను భారత ప్రభుత్వం 2022లో పద్మశ్రీతో సత్కరించింది. నిరాడంబర జీవితం గడుపుతూ యోగ, ధ్యానంలో విశేష సేవలందించినందుకు గాను ఈ పురస్కారం అందిస్తున్నట్లు పేర్కొంది. ఆ సమయంలో ఆయన వయసు 125ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

## వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీపై టీటీడీ ఈవో సమీక్ష



**విశ్వంభర, తిరుమల:** జనవరి 19న వైకుంఠద్వార దర్శనం ముగుస్తున్నందున ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీపై ఉన్నతాధికారులతో తితిదే ఈవో జె.శ్యామలరావు సమీక్ష నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ మణికంఠ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

భక్తులకు టీటీడీ సూచనలు..

తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనం చివరి రోజు ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ శుక్రవారం (జనవరి 17)తో ముగియనుంది.జనవరి 20న దర్శనం కోరే భక్తులకు జనవరి 19న ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేయరు. భక్తులు సర్వదర్శనం క్యూ లైన్‌లో మాత్రమే శ్రీవారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది.

జనవరి 19న ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టిక్కెట్లు జారీ చేయం.

జనవరి 20న టీటీడీ ప్రొటోకాల్ భక్తులను మినహాయించి.. వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేసిన టీటీడీ. జనవరి 19న వీఐపీ బ్రేక్ దర్శనం కోసం సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదు.

పైన పేర్కొన్న సూచనలు దృష్టిలో ఉంచుకుని భక్తులు తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందించుకుని తితిదేకు సహకరించాలని అధికారులు కోరారు.

## విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికోసం 'స్కిల్ స్ప్రింట్'



**విశ్వంభర, హైదరాబాద్ :** విద్యార్థులు, నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు 'టీ వర్క్స్', యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'స్కిల్ స్ప్రింట్' పేరిట ప్రత్యేక ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయమై రూపొందించిన పోస్టర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. 'తెలంగాణను నైపుణ్య మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్ గా మారుస్తాం. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర యువతలో ఉద్యోగ నైపుణ్యాల పెంపుదలకు కృషి చేస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. 'స్కిల్ స్ప్రింట్'కింద 90 రోజులపాటు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం ఉంటుంది.

'స్కిల్ స్ప్రింట్' కార్యక్రమంలో భాగంగా ఇంజినీరింగ్, రోబోటిక్స్, మేనేజ్‌మెంట్, సేల్స్, బిజినెస్ డెవలెప్ మెంట్, మార్కెటింగ్ తదితర రంగాల్లో డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం. సంబంధిత పరిశ్రమల నిపుణులు మార్గనిర్దేశం (మెంటార్ షిప్) చేస్తారు. టీ - వర్క్స్ లోని అధునాతన సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవచ్చు. సొంతంగా ప్రాజెక్టులను రూపొందించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తాం. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా అకాడమిక్ క్రెడిట్స్ ఇస్తాం' అని తెలిపారు. ఆసక్తి గల కళాశాలలు, విద్యార్థులు టీ - వర్క్స్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. Yisu.in వెబ్ సైట్లో కూడా వివరాలు దొరుకుతాయి. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సీఈవో తనికెళ్ల జోగిందర్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఇంఛార్జి రిజిస్ట్రార్ ఛమాన్ మెహతా పాల్గొన్నారు.

## సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి మృతి పట్ల సీఎం చంద్రబాబు సంతాపం



**విశ్వంభర, అమరావతి:** సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి రమేష్ కుమార్ మృతికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం తెలిపారు. శిక్షణ కోసం లక్షద్వీప్ వెళ్లిన రమేష్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. లక్షద్వీప్‌లో ఉన్న ఏపీ పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరితో మాట్లాడిన సీఎం.. ప్రత్యేక విమానంలో రమేష్‌కుమార్ భౌతికకాయాన్ని రాష్ట్రానికి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. రమేష్‌కుమార్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాలని చిరంజీవి చౌదరికి సూచించారు.

## బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్న సీఎం రేవంత్: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**విశ్వంభర, కరీంనగర్:** సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కడికిపోయాయని ప్రశ్నించారు. హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు భరోసా, రైతుబీమా పథకాలు ఎక్కడ అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు.అక్రమ కేసులతో కేటీఆర్‌ను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములాఈ రేసు నిర్వహణకు ప్రపంచ దేశాలు పోటీపడతాయని చెప్పారు. దేశంలోని ఎన్నో రాష్ట్రాలు రేసు నిర్వహణకు పోటీపడ్డాయి. కేటీఆర్ ఎంతో కష్టపడి హైదరాబాద్‌లో ఈ రేసును నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచితే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనను మరిపిస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములాఈ రేస్ నిర్వహణతో టెస్లా వంటి ఎన్నో పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. ఓటుకు నోటు కేసులో దొంగ కాబట్టి.. రేవంత్ అందరూ దొంగలే అనుకుంటున్నారని విమర్శించారు. అవినీతి అనేదే లేనప్పుడు ఈడీ కేసు ఎలా పెడుతుందన్నారు. ఒకసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావులను అరెస్టు చేసి రాష్ట్రాన్ని దోచుకోవాలని రేవంత్ చూస్తున్నారని ఆరోపించారు.సంజయ్ కుమార్ కోట్లాది రూపాయలకు అమ్ముడు పోయాడని, అందుకే నీది ఏ పార్టీ అని అడిగానని చెప్పారు. మా బట్టలు విప్పుతామంటే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో లేకుంటే వార్డు మెంబర్‌గా కూడా గెలవడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ సమీక్ష సమావేశంలో మంత్రుల ఆదేశాల మేరకు ఎమ్మెల్యేనైన తనను అంతా బెదిరించారని చెప్పారు. కరీంనగర్ ఆర్డీవో ఎవరో తనకు తెలియదని, ఆయన తనపై ఎలా కేసు పెడతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గతంలో మంత్రి డీకే అరుణని తిట్టలేదా, జూపల్లి కృష్ణారావుని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఆయనపై కేసు పెట్టారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమారే తనపై దాడి చేశాడన్నారు. సమావేశంలో తనది కాంగ్రెస్ పార్టీ అని అధికారుల సమక్షంలో చెప్పిన సంజయ్ కుమార్‌ను డిస్ క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసు, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు లేవని, పీడీ యాక్ట్ ఎలా పెట్టాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఒకవేళ పెట్టాలనుకుంటూ రేవంత్ రెడ్డితో మొదలు పెట్టాలన్నారు.13 నెలల్లో అక్రమ అరెస్టులు తప్ప రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఒక్క హామీ నెరవేర్చకుండా 13 నెలలుగా రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. అవినీతే లేని ఫార్ములాఈ కార్ రేసు కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు. కాంగ్రెస్ చిల్లర చేష్టలతో బీఆర్ఎస్ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. కేటీఆర్, హరీశ్‌రావులపై మాట్లాడే స్థాయి మేడిపల్లి సత్యంకు లేదని విమర్శించారు.

# వికారాబాద్ జిల్లా సాహిత్య దర్పణం అనంత

**భువనగిరి లక్ష్మీ నరసింహ స్వామి డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు రీడర్ గా పనిచేస్తున్న రోజులవి. వక్తగా, వ్యాఖ్యాతగా వివిధ సందర్భాలకు ఎన్నో ప్రదేశాలకు వెళ్లేవాడిని. అక్కడక్కడ ఎన్నో సాహిత్య సాంస్కృతిక సంస్థలు ఉండేవి. వాటిని చూసినప్పుడల్లా నా వికారాబాద్ ప్రాంతంలో రెండు, మూడు అయినా సాహిత్య సంస్థలు ఉండాలి కదా! అని భావించే వాడిని. కానీ ఉద్యోగ రీత్యా, వికారాబాద్ ప్రాంతానికి దూరంగా ఉండడం వల్ల ఇక్కడి కవులు రచయితలతో ఒకరిద్దరు తప్ప అంతగా సన్నిహిత సంబంధాలు లేకపోవడం వల్ల నా ఆలోచన సాకారం కాలేదు. ఉద్యోగ విరమణ అయింది. కాలం గడుస్తూ ఉంది. తెలంగాణ సారస్వత పరిషత్తు వాళ్లు వికారాబాద్ జిల్లా- సమగ్ర స్వరూపం తీసుకురావడానికి కన్వీనర్ గా ఉండమని కోరారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కవులు, రచయితలతో చర్చించే అవకాశం కలిగింది. ఈ క్రమంలో దోరవేటి చెన్నయ్య గారు ఒకరోజు 'అనంత' అనే పేరుతో వికారాబాద్ జిల్లా కేంద్రంగా సాహిత్య సంస్థ ఉంటే ఎలా ఉంటుంది? ఆలోచించమన్నాడు. ఎన్నో ఏండ్ల నా ఆశ నెరవేరుతున్నందుకు సంతోషపడుతూ 'అనంత సాహిత్య సాంస్కృతిక సంస్థ' ఏర్పాటు చేద్దాం అన్నాను. మిత్రులను, కవులను రచయితలను సంప్రదించాం. సంతోషం, సంసిద్ధతను వ్యక్తం చేశారు. అలా ఈ సంస్థ 10/05/2023 నాడు అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ఆవిష్కృతమైంది. ఆ సందర్భంగా బృహత్ కవి సమ్మేళనం జరిగింది. వాటిని పుస్తక రూపంలో తీసుకురావాలని సంకల్పించాం. ఆలస్యమైనా శ్రమకోర్చి సంస్థ వార్షికోత్సవానికి 'అనంత' పేరులో రావడం ఆనందదాయకం.**




ఇందులో రూప పరంగా పద్య కవితలు, గేయ కవితలు, వచన కవితలు ఉన్నాయి. వస్తుపరంగా ఆధ్యాత్మిక, సామాజిక, భావాల అభివ్యక్తి ఉంది. ఇవి వివిధ సందర్భాలకు ఆయా కవుల స్పందనలు. అనుభవాల, అనుభూతుల వ్యక్తీకరణలు. ఇందులో చేయి తిరిగిన పద్య కవులు, సోయగంగా రాసే గేయ కవులు, శిల్ప సుందరంగా రాసే వచన కవులూ ఉన్నారు. మొదటగా భారతాంబ హృదయం ఉప్పొంగేలా 'అనంత' జగాలని ఏలాలని 'అనంత గీతం' కోరుకుంటుంది.

పద్యభాగంలో భిన్న విషయాలకు ప్రతిరూపాలు 'పన్నగేంద్రశయన పద్యాలు. స్త్రీమూర్తుల ఘనతను తెలియజేసేవి 'స్త్రీమూర్తి' పద్యాలు, మానవతా విలువలకు మకుటాయమానాలు 'విద్యా మానవతా విలువలు'. 'మన కవులు' పద్యాలు మహాకవుల ఆశయాల్ని పేర్కొన్నాయి. పసిడి మాటలు కట్టాయి 'పంతులయ్య మాట' పద్యాలు. సభ్యతా సంస్కారాలు కలుషితమైపోతున్నాయని ఆవేదన చెందాయి 'క్రమశిక్షణ' పద్యాలు. అనంత సాహితి చిరకాలం వర్ధిల్లాలనేది 'అనంత సాహితీ మాత' ఆకాంక్ష. 'వికారాబాద్ జిల్లా', 'నా వికారాబాద్', 'ధన్య భూమి' పద్యాలు వికారాబాద్ ఔన్నత్యాన్ని చాటుతాయి. ప్రజల అనుచితమైన ప్రవర్తనను పరమేశునకు వినిపిస్తాయి 'భక్తజన పోష పరమేశ' పద్యాలు. 'పల్లవించు వీరబ్రహ్మ మాట' 'నిఖిల జగమునేలు నీలకంఠ' పద్యాలు సామాజిక విషయాలను చెక్కాయి. రామచంద్రుని ఘనతను తెలుపుతాయి 'భద్రగిరి నివాస' పద్యాలు. కవితా సుధను వర్షించాయి 'పద్య కవితా సుధ' పద్యాలు. మారిన పల్లె రూపాన్ని ఆవిష్కరించింది 'పల్లె రూపం మారె' పద్యం. సుఖశాంతులను, శుభాలను కలుగజేయాలని కోరుకుంటుంది 'క్రోధి నామ వత్సర' పద్యం. చెట్ల గొప్పతనాన్ని చక్కగా అక్షరీకరించాయి 'మ్రాను మనవి' పద్యాలు.

**కందం:** చిగురించును మన కోసము
చిగురించును నరికినంత చిత్రముగానే చిగురించును తగవెంచక చిగురించెడి ప్రేమవోలె చిరునగవులతోన్న

ద్యం పోతన శిల్పాన్ని తలపిస్తుంది. భావం మానవుల పట్ల చెట్లకున్న ప్రేమను చిగురింప చేస్తుంది. పార్వతీ మాతను కమనీయ రమణీయంగా వర్ణించాయి 'శ్రీ వెండికొండ పార్వతీ మాత' పద్యాలు. భరత భూమి ఔన్నత్యాన్ని 'భరత భూమి' పద్యం తెలియజేయగా ప్రత్యేక రాష్ట్రోద్యమాన్ని తెలియజేశాయి 'రాష్ట్రోదయం' పద్యాలు.

గేయ భాగంలో 'అనంత' సంస్థ సభ్యులు వ్యవహరించే విధానానికి దిక్సూచి 'మనదంతా కవికులం' గేయం. వేద భూమి, ఆర్య భూమి, ఋషి భూమియైన భారతదేశాన్ని చూడాలని ఆకాంక్షిస్తుంది 'చూడాలని ఉంది' గేయం. కవులకు రచనానిర్దేశం చేస్తుంది ఓ! కవి గేయం. కవి జయరాజు 'శిలా నీవే, శిల్పం నీవే, శిల్పి నీవే'... గేయాన్ని తలపిస్తుంది ఓ! కవి గేయం. బతుకమ్మ వాతావరణాన్ని చిత్రిస్తున్నాయి 'మావూరి బతుకమ్మ' మణిపూసలు.ఓటు విలువను తెలుపుతాయి 'ఓటు మణిపూసలు'. నైతిక జీవన విధానానికి దర్పణం 'నైతిక విలువలు' మణిపూసలు. కృష్ణశాస్త్రి గేయాన్ని తలపిస్తుంది 'తొగ చెలీ" గేయం.మణిపూసల రచన విధానానికి నిదర్శనం 'మణిపూసలు గేయం'.

అన్నార్తుల నడుగనట్టి కన్నీటిని తుడువనట్టి కవితల్ని నేనంటాను సారహీనమైన మట్టి కవిత్వ ధ్యేయాన్ని మకుటాయమానం చేసిందీ మణిపూస. భరతభూమి ఘనతను చాటింది 'భరత భూమికి ప్రణతులిదిగో' గేయం. సమత, మమత, సద్భావం సహకారంతో కలిసిమెలిసి ఉండాలంటుంది 'అంతా కలిసి పాడాలి' గేయం.ఉస్మానియా విశ్వవిద్యాలయం చేసిన మలిదశ పోరాటానికి ప్రతిబింబం 'తెలంగాణ పోరాటం – ఓయూ' గేయం. పరిణామ క్రమంలో ఏది ఆగదని తెలుపుతుంది 'గెలుపు దాగుతున్నదా!' గేయం. పర్యవసానాలను పరిశీలించ మంటున్నాయి. 'మద్యపానం' మణిపూసలు. మానవత్వ భావంతో సోదరత్వ స్నేహంతో బతుకుమని సార్వజనీన సత్యాన్ని ఆవిష్కరిస్తాయి 'సార్వజనిత'సారము' మణిపూసలు, రామాలయమనే పద్యాన్ని తెలియజేస్తాయి 'రామరాజు' మణిపూసలు. విద్య విలువను విప్పి చెబుతుంది 'చదువు గొప్పతనం'. సహాయ సహకార భావమే దైవత్వం అంటున్నాయి 'దేవుడెక్కడ లేడు' మణిపూసలు. అన్నదాత జీవనాన్ని చిత్రించాయి 'రైతు' మణిపూసలు, సైనికునికి వందనం చేస్తాయి 'సైనిక వందనం' మణిపూసలు. గీత జ్ఞానాన్ని వికసింపజేశాయి 'గీత 'జ్ఞానం' మణిపూసలు. యువతను మేల్కొలిపాయి మరికొన్ని మణిపూసలు. కష్టించే తత్వాన్ని మేలుకొలుపుతాయి 'ఓ నరుడా!' మణిపూసలు, జన్మరాహిత్యాన్ని కోరుకుంటుంది 'నన్ను పంపరాదా..?' గేయం. వివిధ విషయాల మణిపూసలు 'శ్రీనాగ్' మణిపూసలు. వచన కవితా విభాగంలో ఆధునికత పేరుతో మోడరన్ ఫుడ్స్ తింటూ అనారోగ్యాన్ని పెంచుకుంటున్న వైనాన్ని తెలియజేస్తుంది 'అనారోగ్యాన్ని పెంచుకుంటున్నాం' కవిత. భ్రూణ హత్యల నివారణాన్ని కోరుకుంటుంది. 'మాతృత్వం ఓ ప్రశ్నార్థకం' కవిత. ఏరు దాటాక తెప్ప తగలేసే మానవ నైజాన్ని పాత సామాన్లను పడేసే పద్ధతికి అన్వయించి చూపుతుంది 'మనుషుల గతి ఇంతే' కవిత. అనంతగిరి ఔన్నత్యాన్ని వర్ణించి చూపుతుంది 'అనంతగిరి' కవిత. జీవితంలోని ప్రాధాన్యాంశాలను తెలుపుతుంది 'ప్రధానం' కవిత. ఓటు విలువకు అక్షరాకృతి 'అమ్ముకోకు ఓటు'. పక్షులతో మానవులకు ఉన్న బంధాన్ని తెలుపుతుంది 'అనాది బంధం'. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటుంది 'మళ్లీ మూలాల్లోకి'. స్నేహమాధుర్యానికి సాక్ష్యం 'దోస్తాన'. తెలంగాణకు కల్కితురాయి బాబాసాహెబ్ అంబేద్కర్ అంటుంది 'ఆకాశ సాహెబ్'... కవిత. ఇజాల ముసుగు తొలగిస్తుంది 'ధర్మం'. ఆడపిల్లలపై జరిగే అకృత్యాలకు ప్రతిరూపం 'పులివై దూకాలె'. జాగృతి రూపాలకు నిదర్శనం 'జాగృతి'. మౌనం యొక్క ఆకృతులను తెలుపుతుంది 'మౌనం' కవిత. మానవత్వం ఉన్న మనిషికై అన్వేషణ చేస్తుంది 'కనిపిస్తే చెప్పండి' కవిత. అడవుల, పక్షుల ప్రాధాన్యతకు ప్రతిరూపం 'ప్రార్థన'. పసికందులను చంపే కసాయిల పట్ల ఆవేదన 'భూతల్లి' కవిత. వృద్ధాప్య సంక్షోభాన్ని వివరిస్తుంది 'చేతి కర్రనే మాకు చేదోడు వాదోడు' రామచంద్రుని అంతరాత్మను ప్రశ్నిస్తుంది 'నాలోని స్వగతం'. రైతు జీవన వ్యథకు అక్షరాకృతి 'రైతే రాజన్న మాట బూజు పట్టిందెందుకు?'. జగత్ రక్షకుడు జగన్నాథుడంటుంది 'ఈ జగమంతా జగన్నాథుని స్వరూపం' కవిత. కాదేదీ కవిత కనర్హం అంటూ చాట ఔన్నత్యాన్ని చాటి చెబుతుంది 'చాట పద్యం' కవిత.

నువ్వు పుట్టినప్పుడు చాటల పట్టలేవంటూ అమ్మ
నవ్వు చాట నిండ బియ్యం అయ్యేది
అమ్మ చాటకు పెండ పూసి పసుపు రాసి ఎల్లమ్మ తల్లిని చేసేది

ఇంటికి ఎంతమంది చుట్టాలు వచ్చినా ముందు చాటతోనే మాట్లాడేది అమ్మ మా అమ్మకు ఈ చాటనే చేతి దోస్తు రోజూ బియ్యం చెర్గుతూ కడుపునిండా మాట్లాడుకునేటోళ్లు ఇప్పుడు మాట్లాడడానికి అమ్మ లేదని తెలిసాక చాట కూడా గోడకు ఫోట్వెంది.

మాయదారి నగరం మాయల తీరుతెన్నులకు అద్దం 'మహానగరం కాదిది మాయ నగరం'. నీటికై అల్లల్లాడే కల్లోలాన్ని చూపుతుంది 'కురియవే ఓ వాన చినుకు'. జై జవాన్ అంటుంది 'జయహో! జవాన్' కవిత. అసమ సమాజాన్ని విశ్లేషిస్తుంది 'ఏం జరుగుతుంది' కవిత. పక్షి గొప్పతనానికి ప్రతిరూపం 'భాగ్యశాలి'. స్త్రీల ఔన్నత్యాన్ని అక్షరీకరించింది 'అవనికే అందం అతివ'. విలువలు లోపించిన జీవనానికి కవితా రూపం 'వింత బతుకు'. తారతమ్యాల జీవనానికి నిదర్శనం 'నా కలల భారతం' కవిత. ప్రేమాభిషేకానికి అక్షరాభిషేకం 'నాలో దాగిన నువ్వు'. బొడ్రాయి విశిష్టతను తెలిపేది 'రంగు రాళ్ళు' కవిత. అమ్మ ఔన్నత్యానికి నిదర్శనం 'అమ్మా నీకు వందనం'. కలమే కవికి వరమంటుంది 'కలం కవికి.. ఓ వరం' కవిత

ఈ కవిత్వ సంకలనం చదివిన తర్వాత నా వికారాబాద్ జిల్లా కవులు రచయితలు ఏ జిల్లా కవులు, రచయితలకు తీసిపోరని ఘంటాపథంగా చెప్పవచ్చు.ఇంత సాహిత్య సంపద ఈ జిల్లాల్లో ఉన్నదా! అని ఆశ్చర్యపడనూ వచ్చు. ఎటొచ్చీ శ్రమకోర్చి వెలికితీసి వెలుగులోకి తీసుకురావడమే జరగాలి. జరుగుతూ ఉండాలి. అనంత సాహిత్య సాంస్కృతిక సంస్థ వెలుగుతూ ఉండాలి.

తెలంగాణ సాహిత్య చరిత్రలో వికారాబాద్ జిల్లా రచన ఔన్నత్యాన్ని చాటిచెప్పే కవితా దర్పణమిది. ఈ సంకలన నిర్మాణంలో పాలుపంచుకున్న కవులకు, రచయితలకు, ముద్రణలో శ్రమకోర్చిన సంస్థ సభ్యులకు ముఖ్యంగా సంపాదకుడు కమలేశ్ కు నా హృదయపూర్వక అభినందనలు



- డాక్టర్ తూర్పు మల్లారెడ్డి
919849192154

# శాస్త్ర సాంకేతికతను పిడికిట బట్టిన మానవుడు

**21వ శతాబ్దం సాంకేతిక శతాబ్దం. మానవ పరిణామ క్రమంలో ఊహించని పురోగతిని సాధించిన శతాబ్దం. మానవుడు తన సుఖాల కోసం శాస్త్ర సాంకేతికతను పిడికిట బట్టి విశ్వ విజేతగా నిలుస్తున్నాడు. ప్రకృతి శాసనాలను సైతం అతిక్రమిస్తూ స్వార్థంతో తన పతనాన్ని తానే కొనితెచ్చుకుంటున్నాడు. ఈ క్రమంలో సమాజంలో అనాదిగా ఏర్పరచుకున్న సాంస్కృతిక నైతిక మానవీయ విలువలకు తిలోదకాలిస్తున్నాడు. డాలర్ల మోజులో నేటి విద్యా విధానం కూడా ఈ తరహా యాంత్రిక జీవనాన్ని ప్రోత్సహిస్తున్నదనే చెప్పాలి. పాఠశాల విద్య అనంతరం శాస్త్ర సాంకేతికత వైపు వెళ్లే విద్యార్థులకు నైతిక విలువలు నేర్పే పాఠాలు లేకపోవడం విషాదకరం. ఇంటర్ స్థాయిలో భాషా బోధనలో నైతిక విలువలకు సంబంధించిన పాఠాలు ఉన్నా కార్పొరేట్ కళాశాలలో వాటిని బోధిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ పూర్తి అయిన విద్యార్థులు యంత్రాలుగా కాక మానవత్వం ఉన్న మనుషులుగా తయారవుతారనుకోవడం అత్యాశ అవుతుంది. డాలర్ కలల ప్రపంచంలో విహరిస్తూ కన్న తల్లిదండ్రులను కూడా మర్చిపోతున్న లక్షలాదిమందిలో కుడికాల వంశీధర్ వంటి మానవీయస్పృహ ఉన్న అతి కొద్ది మంది సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు ఇందుకు మినహాయింపు. కవిత్వం జీవితం నుంచే ఉద్భవిస్తుంది అనడానికి కుడికాల వంశీధర్ రచించిన సాఫ్ట్ వేర్ నానీలు ఒక ఉదాహరణ. వృత్తిరీత్యా సాఫ్ట్ వేర్ ఉద్యోగి అయిన వంశీధర్ తన చుట్టూ ప్రపంచాన్ని కవిత్వంలోకి తీసుకువచ్చారు. సాధారణంగా కవులు చూసే ప్రపంచం వేరు. సాఫ్ట్ వేర్ ప్రపంచం వేరు. సాఫ్ట్వేర్ రంగంలో లేని ఏ ఇతర కవి కూడా ఈ నానీలను ఇంత గొప్పగా రాయలేడని కచ్చితంగా చెప్పగలను. అత్యాధునిక వృత్తి అయిన ఈ రంగంలో సాధకబాధకాలను పైకి కనిపించని విభిన్న కోణాలను అద్భుతంగా ఆవిష్కరించారు. నానీలలో వాడిన ప్రతీకలు అలంకారాలు సైతం కంప్యూటర్ పరిభాషలోనే ఉండడం వంశీధర్ సాధించిన నవ్యత. ప్రపంచీకరణ నేపథ్యంలో భద్రత లేని ఆధునిక వెట్టిచాకిరి వ్యవస్థను ఈ నానీలలో తూర్పారాబట్టారు.**

## తన సుఖాల కోసం ప్రకృతి శాసనాలను అతిక్రమిస్తున్నాడు

## సాంస్కృతిక, నైతిక, మానవీయ విలువలకు తిలోదకాలిస్తున్నాడు

## సాఫ్ట్వేర్ జీవితాలను ఆవిష్కరించిన నానీలు




ఇవాళ ప్రపంచమంతా కంప్యూటర్ గుప్పిట్లో దాగి ఉంది. ఈ విషయాన్నిఅందమైన నానిగా మలిచాడు. బ్యాగులోకి/ దూరుతున్న ల్యాప్ టాప్/ భూగోళం/ తాబేలులా ముడుచుకున్నట్టు... చదువుతున్న పాఠకుడికి అందమైన భావ చిత్రం మనోఫలకం పై రూపు కట్టేలా రాయడం వంశీధర్ కే సాధ్యం. సమస్త విజ్ఞానం గూగుల్ లో లభిస్తుంది కానీ గుండెల్లో గుబళించాల్సిన ప్రేమ మాత్రం దొరకదు అని చెప్పడం మనిషితనాన్ని కాపాడుకోవాలని ప్రజలను హెచ్చరించడమే.

కొన్ని పరిచయాలు / దూరమవుతాయి / వాడని పాస్వర్డ్ / మరచిపోయినట్లు... నిజంగానే తరచుగా కలుసుకుంటూ ఉండడం మాట్లాడుకుంటూ ఉండడం ద్వారా స్నేహాన్ని బంధుత్వాలను నిలబెట్టుకోవచ్చు. అంతేగాని చాలాకాలం వరకు వారితో సత్సంబంధాలు నెరపకపోవడం వల్ల ఆ బంధం తెగిపోయే ప్రమాదం ఉంది. దీనిని చాలాకాలం వాడకుండా వదిలేసిన పాస్వర్డ్ తో పోల్చడం ఎంతో సముచితంగా అనిపిస్తుంది. సాఫ్ట్వేర్ హార్డ్వేర్ అనే పదాలను ఆ రంగంలో లేని వారికి నిర్వచించడమే కష్టం. అరటిపండు ఒలిచి పెట్టినంత తేలికగా హార్డ్ వేరే/ సాఫ్ట్ వేర్ కు కవచం/ కొబ్బరి చుట్టూ/ పెంకులా... అంటారు. పామరులకు సైతం సాంకేతిక భాషను అలవోకగా అందిస్తున్న నాని ఇది . ఇటువంటిదే మరొక నాని లో మనిషి దేహాన్ని హార్డ్వేర్ గాను మనసు ప్రాణం అనే కనిపించని అంశాలను సాఫ్ట్వేర్ గాను పోల్చి చెప్తారు.

సమాజంలో మానవ స్వభావాన్ని చిత్రించడానికి కూడా ఈ కవి టెక్నాలజీ వాడుకున్నారు. ట్విట్టర్లో తిట్టుకుంటారు / ఫేస్బుక్లో పొగుడుకుంటారు / వారికి/ రెండు నాల్కలు... అంటూ మానవ మనస్తత్వాన్ని తేటతెల్లం చేశారు. ఇవాళ సెల్ఫోన్ కంప్యూటర్ మనిషి జీవితాన్ని పూర్తిగా ఆక్రమించేశాయి. అవి లేకుండా క్షణం గడవని పరిస్థితిని కల్పించాయి. నిజంగా మనిషిగా జీవించే పరిస్థితులు కనుమరుగవుతున్నాయి. ఈ దుస్థితిని కళ్ళకు కడుతూ జీవించే కాలాన్ని/ కోల్పోతున్న దైన్యం/ సోషల్ మీడియాదే /ఆ పుణ్యం అని సోషల్ మీడియా మనిషి జీవితంలో చొరబడ్డ వైనాన్ని వివరించారు.

సాఫ్ట్ వేర్ రంగం ఓ రంగుల ప్రపంచం. అద్దాల మేడలు ఇస్త్రీ చెరగని ఇన్ షర్టు సడలని వస్త్రాలంకరణ చూసేవాడికి గొప్ప కొలువు అని అనిపిస్తుంది. కానీ ఎవరికీ చెప్పుకోలేని వెట్టిచాకిరి, ఉద్యోగ అభద్రత వారిని వెన్నాడుతూనే ఉన్నాయి. ఆ రంగంలోని చీకటి కోణాలు తెలిసినవాడు కనుకనే 'రోజు కూలికి ఎక్కువ/ వెట్టిచాకిరికి తక్కువ/ ఇదండీ/ సాఫ్ట్వేర్ ప్రపంచం... అని వంశీధర్ అనగలిగాడు. రోబోలను సృష్టించే సాఫ్ట్వేర్ ఇంజనీర్ కూడా రోబోలా పనిచేయవలసిన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక ఉద్వేగాలని అణచుకొని యాంత్రికంగా పనిచేయవలసిన స్థితి ఈ రంగంలో కనిపిస్తుంది. అందుకే వీకెండ్ లో ఒక స్వేచ్ఛామయ ప్రపంచంలో విహరించాలని సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు తపిస్తుండడం సహజమే. అందుకే ఐదు రోజులు/ పనితో చెమరింతలు/ వారాంతాలలో/ ఆగని కేరింతలు... ఇట్లాంటి మానసికపరమైన అంశాలు అనేకం వంశీధర్ కవిత్వీకరించగలిగారు. తరాల తరబడి సమాజంలో అన్ని కులాల భాగస్వామ్యంతో సామాజిక వ్యవస్థ నడుస్తూ వచ్చింది. పెరుగుతున్న ఆధునిక శాస్త్ర సాంకేతిక ఫలితంగా కులవృత్తులు ధ్వంసం అవుతున్నాయి. ఇదే సందర్భంలో కాలానుగుణంగా వచ్చే నూతన మార్పులకు అనుగుణంగా కొత్తవృత్తులు ఉద్భవిస్తున్నాయి. సాఫ్ట్వేర్ రంగం కూడా అటువంటిదే. దీనిని కంప్యూటర్ కులం అని నిర్వచిస్తారు వంశీధర్.

నిరంతరం కవిత్వం కోసం తపించే వంశీధర్ మగత నిద్రలో కూడా కవిత్వాన్ని కలవరిస్తున్నాడు 'మగతలో/ కీప్యాడ్ పై చేయి పడింది /అల్లుకున్న / అక్షరాలు కవిత్వమైనై ' అనే నాని దీనికి నిదర్శనం. పెన్ డ్రైవ్ లు వచ్చిన తర్వాత సిడిలు కాస్త తగ్గినవి కానీ ఇంతకుముందు సిడి ల ద్వారానే సమాచారాన్ని కంప్యూటర్ లో ప్రవేశపెట్టడం జరిగేది. కొన్నిసార్లు ఈ సిడీలు కంప్యూటర్ లో ఇరుక్కుని ఇబ్బంది పెట్టేవి. ఈ స్థితిని భావాన్ని అందుకోలేని కవి మనసుతో పోల్చడం వంశీ కవి హృదయానికి నిదర్శనం. నేటి కవులు కూడా కంప్యూటర్ యుగానికి అనుగుణంగా అప్డేట్ అవుతున్నారు. కలం కాగితం తో పని లేకుండానే కవిత్వం రాసేస్తున్నారని చమత్కరిస్తారు.'కవిత్వం/ ఎప్పుడైనా రాసుకోవచ్చు/ కంప్యూటరే / నాకు కలం కాగితం' అంటారు.

కంప్యూటర్ రంగంతో అంతగా పరిచయం లేని పాఠకులకు కూడా అలవోకగా నానీలు అర్థం కావడానికి వీలుగా తెలియని సాంకేతిక పదాలకు ఫుట్ నోట్స్ ఇవ్వడం బాగుంది. ఈ నానీలో అనంతరం కూడా వంశీధర్ ఇటీవల కాలంలో వివిధ పత్రికల్లో విరివిగా సాఫ్ట్వేర్ రంగంపై అద్భుతమైన కవిత్వాన్ని వెలువరిస్తున్నారు. ఈ రంగంలోని బహుముఖ పార్శ్వాలను కవిత్వంలోకి తీసుకురావడానికి వంశీధర్ చేస్తున్న ప్రయత్నం తెలుగు సాహితీ లోకానికి ఒక గొప్ప చేర్పు. వంశీధర్ ప్రయత్నాన్ని అభినందిస్తూ మరిన్ని గొప్ప కావ్యాలను తెలుగు సాహిత్యానికి అందిస్తారని ఆశపడుతున్నాను.



- సాగర్ల సత్తయ్య
7989117415

## రోడ్డు ప్రమాదాలపై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన



**విశ్వంభర, నాగారం:** జిల్లా కలెక్టర్ రోడ్డు రవాణా శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు నాగారం మండలం వర్ధమాను కోట గ్రామంలో రోడ్డు భద్రత మా సోత్సవాలు నిర్వహించారు. మాదకద్రవ్యాలు, గంజాయి నియంత్రణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, పారిశుద్ధ్యం, ప్రకృతి వైఫల్యాలు అనే అంశాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి, సూర్యాపేట జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు కళాబృందంచే కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతిక సారధి కళాకారులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్ , వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, మల్లెపాక శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెల్లగమల్ల జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టరర్స్ వస్పుల శ్రీశైలం, కండె రంగయ్య, బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ ఖలీల్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, టౌన్ ప్రెసిడెంట్ వస్పుల మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్య, కృష్ణ నాయక్,పెరుమండ్ల వెంకట్ రెడ్డి ఖాదర్, ఖాదర్,కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పర్వతాలు కాలే మల్లయ్య, రాగ్యా, శేఖర్ రెడ్డి, శ్రీధర్,గాజుల సురేష్ మైసయ్య, విజయ్ రాథోడ్ నాజార్, మహేష్,కొప్పు సుదర్శన్, రామకృష్ణ, గోపాల్, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వైబ్రేట్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం



**విశ్వంభర, హైదరాబాద్:** వైబ్రేట్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగపల్లి కాంగ్రెస్ ఇన్చార్జ్ మధాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, స్కూల్ ఛైర్మెన్ రాధాకృష్ణ గంధం రాములు, సంపత్ అధిలిలాపౌండేషన్ డాక్టర్ ఆది నారాయణ గుప్త , వెంకటేష్ గుప్త పలువురు పాల్గొన్నారు. ఈ వేడుకలో ప్రతిభ చాటిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవార్డులు బహుకారించారు.

## అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ప్రారంభం



**విశ్వంభర, చండూరు:** మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ను ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న చండూరు పట్టణంలో ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ఏర్పాటు కావటం సంతోష దాయకమని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. క్లినిక్ నిర్వకులు డా. మద్దెల లఖన్, ఆశ కిరణ్ లు మాట్లాడుతూ ప్రజలకు ఆయుర్వేద చికిత్స పై నమ్మకం కలిగించాలనే ఉద్దేశ్యంతో ఈ క్లినిక్ ప్రారంభించటం జరిగిందని అన్నారు. ఈ క్లినిక్ నందు వెన్ను నొప్పి, మెడ నొప్పి, చర్మవ్యాధులు, మధుమేహ వ్యాధులకు చికిత్స మరియు పంచకర్మ ప్రక్రియ ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్నాల లింగయ్య, కర్నాటి లక్ష్మయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డా.వీరమళ్ళ లింగస్వామికి ఘన సన్మానం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరమళ్ళ లింగ స్వామి గౌడ్ కి యం.ఎస్సీ, పీహెచ్.డి అనాటమీలో, మోకాలి కీలు దానిలో ఉన్న వివిధ లిగమెంట్స్, మెనిస్కస్ ల పై చేసిన పరిశోధనలకు గాను డాక్టర్ డీవై పాటిల్ విద్యాపీట్ యూనివర్సిటీ, పూణే, మహారాష్ట్ర వారు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతలు, తెచ్చి పెట్టిన సందర్భంగా, గ్రామానికి వచ్చిన లింగస్వామి గౌడ్ ను మంగళవారం గ్రామ ప్రజలు యువకులు, కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, పెంటయ్య, వెంకటేష్, మధు, గోపాల్, జగన్, రమేష్, సైదులు, వెంకట రమణ, శ్రీనివాస్, నాగభూషణ్, రమేష్, కృష్ణ, ఐలయ్య, శ్రీశైలం, అచ్చాలు నరసింహ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ వయసు పెంచవద్దు

### - టీపీటీఎఫ్



**విశ్వంభర, నెల్లికుదురు:** పదవీ విరమణ వయసు పెంచవద్దని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీ నివాస్ అన్నారు.శ్రీరామ్ ప్రవీణ్ అధ్యక్షతన ఆలేరులో గురువారం జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. ఏజ్ పెంపు నిర్ణయం నిరుద్యోగులకు ఆశని పాతంగా మారుతుందన్నారు.ఈ నిర్ణయం గత ప్రభుత్వ తప్పిదాలను కొనసాగించడమేనని,ఫైనల్ పేమెంట్స్ తదితర బెనిఫిట్స్ చెల్లించలేకనే పెంపు నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.2004 నుంచి బెనిఫిట్స్ చెల్లించకపోవడం దారుణమ న్నారు. పెంపు నిర్ణయం వెనక్కి తీసుకొని వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భిక్షపతి రవి తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురిని అరెస్టు చేసిన ఎస్ఓటి పోలీసులు

○ వివరాలు వెల్లడించిన షాద్‌నగర్ సీఐ



**విశ్వంభర, షాద్ నగర్:** సహాయం చేస్తామంటారు తర్వాత నీకు తెలియకుండానే నీ నుండి డబ్బులు కాజేస్తారు. అదెలాగో తెలిసేలోగా పరారవుతారు.ఫిర్యాదు దారుడు ఇచ్చిన కేసు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం శ్రీనివాసుల గూడెం గ్రామానికి చెందిన కుమ్మరి రాజు తండ్రి/రాములు (36),వృత్తి డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గత సంవత్సరం ఆగష్టు 5న మధ్యాహ్నం 1గంట 5నిముషాల షాద్ నగర్ పట్టణంలోని జడ్చర్ల రోడ్డు వద్ద ఉన్న ఐడీబీఐ ఏటీఎం లో తన కార్డు ద్వారా డబ్బులు డ్రా చేద్దామని వెళ్ళగా, డబ్బులు రాకపోవడంతో వెనకాలే ఉన్న వ్యక్తి పరిచయం చేసుకుని తీసిస్తానని చెప్పి ఏటీఎం కార్డుతో తనిఖీ చేయగా అతను కూడా రావడం లేదని చెప్పడంతో అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగిందన్నారు. అనంతరం 1 గంట 30నిముషాల సమయంలో నా మొబైల్ కు 42,000 వేల రూపాయలు డ్రా అయినట్లు వెంట వెంటనే మెసేజెస్ రావడంతో, బ్యాంకుకు వెళ్లి అడగగా, బ్యాంకు వాళ్ళు ఇది నీ ఏటీఎం కాదని చెప్పగా ఖంగు తిన్న సదరు బాధితుడు అదే రోజు నేరుగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు. కేసు ధర్యాపులో భాగంగా 14 జనవరి 2025 న శంషాబాద్ ఎస్ ఓ టీ మరియు షాద్ నగర్ పోలీసులు సాంకేతిక ఆధారంగా కేసును చేదించి నిందితులను అరెస్టు చేసి, విచారణ చేయగా నిరక్షరాస్యులను, వృద్ధులను, మహిళలను టార్గెట్ చేసుకుని ఏటీఎం ల వద్ద ఉండి నకిలీ ఏటీఎం కార్డులను మార్చి డబ్బులు డ్రా చేయడం జరుగుతుందని పోలీసులకు తెలియజేశారని అన్నారు. ఇలా నకిలీ ఏటీఎం ల ద్వారా డబ్బులు డ్రా చేయడం ఇప్పటివరకు మొత్తం 15 చోట్ల షాద్ నగర్ వద్ద 2 సార్లు, బాలానగర్ 01, దుండిగల్ 01, శంషాబాద్ 02, సనత్ నగర్ 01, మహిళాదేవ్పల్లి 01, పటాన్చెరువు 02, గచ్చిబౌలి01, జీడిమెట్ల 01 లలో ఏటీఎం కేంద్రాలకు వద్దకు వచ్చే వారి నుండి ముందుగా అనుకున్న ప్రకారం ఏటీఎం పనిచేయడం లేదని వారికి చెప్పి, చేతిలో ఉన్న అలాంటి మరో ఫేక్ ఏటీఎం ఇచ్చి, వాళ్లు వెళ్లిన అనంతరం అసలైన ఏటీఎం లతో డబుల్ డ్రా చేయడం జరుగుతుందని పోలీసుల ముందు ఒప్పుకున్నారు. నిందితుని వద్దనుండి షాద్ నగర్ పోలీసులు కేసులకు సంబంధించిన రెండు లక్షల 38 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. శంషాబాద్ డీసీసీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్,ఎస్ ఓ టీ డీ సీ పీ శోభన్ కుమార్, ఎస్ఓటీ. డీసీపీ శోభన్ కుమార్, ఎస్ ఓ టీ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్ఓటీ సబ్ ఇన్స్పెక్టర్ తరుణ్,స్టాఫ్,షాద్ నగర్ ఏసీపీ ఎన్.రంగాస్వామి పర్యవేక్షణలో, షాద్ నగర్ ఇన్స్పెక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు విచారణ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు డీ ఐ. క్రైమ్ డీ ఎస్ ఐ. శరత్ కుమార్, మరియు క్రైమ్ టీం పీసీస్ మోహన్,కర్ణాకర్, రాజు,రఫీ, కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించారని మీడియా ద్వారా వెల్లడించారు. వీరికి తగిన రివార్డులను పై అధికారుల ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు.

కాగా ఏటీఎం ల వద్ద బాధితుల నుండి డబ్బులు డ్రా చేసిన నిందితులు కరీమణు సహాని (33) తండ్రి నందు సహాని, నివాసం తొండుపల్లి గ్రామం శంషాబాద్, రూఫ్ దేవ్ సహాని (34) తండ్రి బలరామ్ సహాని, సహిబ్ సహాని (34) తండ్రి బల రామ్, నివాసం తొండపల్లి గ్రామం శంషాబాద్, ఈ ముగ్గురిలో ఇద్దరిది బీహార్ రాష్ట్రం కాగా, ఒకరిది పంజాబ్ రాష్ట్రం..పై ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఏసీపీ తెలిపారు.

## వ్యవసాయ రంగంపై యువత దృష్టి సారించాలి

*రైతు కమిషన్ సభ్యురాలు భవానీ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తు ,రైతు సంక్షేమం కోసం నిరంతం పాటు పడుతుందని రైతు కమిషన్ సభ్యురాలు భవానీ రెడ్డి అన్నారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో మార్పులు చేర్పులు జరగాలని, యువత వ్యవసాయంపై ద్రుష్టి సారించాలన్నారు.శాస్త్ర సాంకేతికతను వ్యవసాయ సాగులో జోడించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మూసధోరణిలో సాగు చేయడం మానేసి వినూత్న పద్ధతుల్లో సాగు చేయాలన్నారు. తక్కువ పెట్టుబడి, తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడి వచ్చే పంటలు వేసి లాభపడాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. అయితే ఇలాంటి పద్ధతులు యువత సాగుపై ద్రుష్టి సారించినప్పుడే సాధ్యమౌతుందన్నారు. విదేశాల్లో ఐటీ కంపెనీల్లో లక్షల్లో జీతాలు తీసుకునే వారు సైతం వ్యవసాయంపై ఫోకస్ చేస్తున్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. యువత వ్యవసాయంపై మక్కువ పెంచుకుంటే వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ యువ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత నివ్వడానికి సిద్ధంగా వుందన్నారు. యువ రైతుల సమ్మేళనం ఏర్పాటు చేయడానికి సైతం వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఎల్లవేళలా సిద్ధం అని ఆమె పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంపై ఆసక్తి ఉన్న యువతకు వ్యవసాయ రంగంలో మెళుకువలు, సాగుపై అవగాహన కల్పించడానికి వ్యవసాయ శాఖ, కమిషన్ సపోర్ట్ చేస్తుందని భవానీ రెడ్డి తెలిపారు.

## ఉపకారవేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**విశ్వంభర, మహబూబాబాద్:** తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలు చేయుచున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణములు, వాణిజ్య సంస్థలు, కర్మాగారములు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక లేదా ఇతర ట్రస్టులలో పని చేయుచున్న కార్మికుల పిల్లలు మరియు కార్మికులకు వివిధ కోర్సులలో 202324 విద్యాసంవత్సరములో ఉత్తీర్ణులయిన వారికి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనముల కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారములు సంబంధిత, సహాయ కార్మిక కమిషనర్ వారి కార్యాలయములో పొందవచ్చునని పూర్తిచేసిన దరఖాస్తులు 15 ఫిబ్రవరి 2025 లోపుగా సంబంధిత కార్మిక శాఖ కార్యాలయములో సమర్పించవలెనని అసంపుర్తిగాయున్న లేక గడువు తరువాత సమర్పించబడిన దరఖాస్తులు తిరస్కరించబడునని కార్మిక శాఖ అధికారి రమేష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

10వ తరగతి, ఐ.టి.ఐ, వారికి 1000 రూపాయలు, పాలిటెక్నిక్ 1500 రూపాయలు, ఇంజనీరింగ్ మెడిసిన్, బి.ఎస్.సి. (అగ్రికల్చర్ ) బి.ఎస్.సి. (వెటర్నరి), బి.ఎస్.సి. (నర్సింగ్ ), వి.ఎస్.సి. (హార్టికల్చర్ ) బి.సి.ఎ,యం.సి.ఎ, బి.పార్మసి, యం.పార్మసి, బి.బి.ఎ. యం.బి.ఎ.. డిప్లమా ఇన్ మెడికల్ లేబోరెటరీ టెక్నిషియన్,పి.జి.డిప్లమా ఇన్ మెడికల్ లేబోరెటరీ టెక్నిషియన్ కోర్సులు పూర్తి చేసిన వారికి 2000 రూపాయల చొప్పున ఉపకారవేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు.

అభ్యర్థులు వారి క్లాసు లేదా కోర్సులలో మార్కుల శాతం ఆధారంగా ఎంపిక చేయబడతారు. ఎంపిక అయిన అభ్యర్థులకు ఉపకారవేతనాలను సంబంధిత సహాయ కమీషనర్లు మేడే నాటికి లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**విశ్వంభర, మహబూబాబాద్:** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం జిల్లాలోని దంతాలపల్లి, నరసింహులపేట, చిన్న గూడూరు మండలల్లో విస్తృతంగా పర్యటించారు.దంతాలపల్లి మండలం ఆగపల్లి, గున్నపల్లి గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి సంబంధిత వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు క్యాంప్ లు నిర్వహించాలన్నారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. జనవరి 26 నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందించేందుకు సిద్ధం కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలు కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## జర్మనీలో ఘనంగా ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025



**విశ్వంభర, బషీర్ బాగ్:** వైవిధ్యం, కళ గ్రాండ్ ప్రదర్శన బెర్లిన్ లోని భారత రాయబార కార్యాలయం, ఠాగూర్ సెంటర్ సహకారంతో జర్మనీలో జనవరి 10 నుంచి 12 వరకు ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ను నిర్వహించింది. ఈ ఎడిషన్ లో ఫ్రాంక్ ఫర్ట్, హాంబర్గ్, మ్యూనిచ్, బెర్లిన్ తో సహా అనేక నగరాల్లో ప్రేక్షకులను ఆకర్షించి, 10 కి పైగా భాషలలో 20 కి పైగా చిత్రాల 40 ప్రదర్శనలను ప్రదర్శించింది.బెర్లిన్ లో జరిగిన గాలా సాయంత్రం ప్రారంభమైన మెహతా బాయ్స్ ప్రీమియర్ తో ఫెస్టివల్ ఆహ్లాదకరంగా ప్రారంభమైంది. శేఖర్ కపూర్, బొమన్ ఇరానీ, అపర్శక్తి ఖురానా, పూజా సరూప్, అవినాష్ తివారీ, రాహుల్ చిట్టెల్లా, కాను బెహల్, లక్ష్మీప్రియ దేవి, అతుల్ సబర్వాల్ వంటి ప్రముఖ దర్శకులు, నటులు, దర్శక నిర్మాతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ అవార్డు గ్రహీత గుల్ మోహర్, మనోజ్ బాజ్ పాయ్ నటించిన డిస్పాచ్ చిత్రాలు ఈ జాబితాలో ఉన్నాయి. అంబాసిడర్ అజిత్ గుప్తా, ప్రీతి గుప్తే భారత, జర్మన్ ప్రముఖులను ఈ గ్రాండ్ ఈవెంట్ కు ఆహ్వానించారు.బెర్లిన్ లోని పోట్స్ డామర్ ప్లాట్జ్ వద్ద సినీమాక్స్ ఎక్స్ తో సహా అత్యాధునిక వేదికలపై ప్రదర్శనలు జరిగాయి. ఫెస్టివల్ ముఖ్యాంశాలలో పోస్ట్ స్క్రీనింగ్ ప్రశ్నోత్తరాల సెషన్లు ఉన్నాయని పేర్కొంది. బెర్లిన్ లోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ లో తమ ఉత్సాహాన్ని పంచుకుంది.



## మృతుల కుటుంబాలకు మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ గ్రామంలో పల్లుగూడెం రాములు వయసు రిత్యా అనారోగ్యంతో బుధవారం రాత్రి మరణించారు. అదేవిధంగా మాదారం గ్రామానికి చెందిన చిలుకల పుల్లమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, గ్రామ పెద్దలు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు అండగా రూ. 5,000 ల చొప్పున ఇరువురి కుటుంబాలకు రూ. 10,000 ల ఆర్థిక సహాయం అందజేశారు. పదవులు ఉన్న లేకున్నా ప్రజాసంక్షేమై తమ ధ్యేయమని, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని కుటుంబానికి భరోసానిచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, రైతు డైరెక్టర్ నర్సింహ్మా, మూడ బాలయ్య, యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.

## సావిత్రమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలు



**విశ్వంభర, నాగారం:** మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాతృమూర్తి గుంటకండ్ల సామిత్రమ్మ జ్ఞాపకార్థంగా సావిత్రమ్మ (ఎస్)ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాగారం మండల కేంద్రంలో ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామస్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా నిర్వాహకులు మాట్లాడుతూ కబడ్డీ , వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి బహుమతి రూ. 5,000 లు, రెండవ బహుమతి రూ. 3,000 లు, మూడవ బహుమతి రూ. 2000 లు, రింగ్ బాల్, స్కిప్పింగ్ మొదటి బహుమతి రూ. 2000 లు, రెండవ బహుమతి 1500 రూపాయల నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలను నేటి నుండి రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో గుండగాని అంబయ్య , ఎలుక సైదులు, ఆనంతుల సత్తయ్య , చిప్పలపల్లి సోమయ్య , చిప్పలపెల్లి రాములు , చిప్పలపెల్లి చిరంజీవి , కూరం వెంకన్న , కన్నెబోయిన భద్రయ్య , కత్తుల వెంకన్న, దేవరకొండ మురళి, వంగూరి అంజయ్య , చిప్పలపెల్లి ఎల్లయ్య , చిప్పలపెల్లి పండు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్ సీజన్-3 విజేతలకు బహుమతి ప్రదానం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కె.ఎం.జి ఛాంపియన్స్ కెప్టెన్ మహేష్ రెడ్డి, ద్వితీయ బహుమతి కె.ఎం.జి సూపర్ స్ట్రైకర్స్ కెప్టెన్ తండ కిరణ్ లకు మారేపెల్లి మల్లారెడ్డి, అంజిరెడ్డి, రామ్ రెడ్డి, శేఖర్, మధుకర్ రెడ్డి, శివారెడ్డి, వివేక్ నందా రెడ్డి లు బహుమతులు అందజేశారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ, కొమ్మాయిగూడెం ప్రీమియర్ లీగ్ సీజన్3 ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. క్రీడారంగంలో గ్రామం ముందంజలో ఉండాలని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరీఎల్ 3 స్పాన్సర్స్, మహేష్ రెడ్డి, శివ, రాజు, అమరేందర్, శేఖర్, వెంకటేష్, రమేష్, నవీన్ రెడ్డి, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 3 నుండి చెర్వుగట్టు బ్రహోత్సవాలు



**విశ్వంభర, నార్కెట్‌పల్లి:** ఫిబ్రవరి 03 నుండి 09 వరకు నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహోత్సవాలు జరుగనున్నాయి. ఈ బ్రహోత్సవాలను పురస్కరించుకొని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపఠి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బ్రహోత్సవాల ఏర్పాట్లను సమీక్షించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి అధికారులను ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

○ కలెక్టర్ ప్రావిణ్య




**విశ్వంభర, హనుమకొండ:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బీ, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ కి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. రోడ్డు సేఫ్టీకి తీసుకోనున్న ముందస్తు చర్యల వివరాలను గురించి వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కడిపికొండ ఆర్ఓబీ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడు వరకూ కొనసాగుతున్న పనులను పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బీ అధికారులు కృషి చేయాలన్నారు. కటాక్షపూర్ వద్ద పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇక వడ్డేపల్లి జంక్షన్ నుండి గోకుల్ నగర్ వరకు సిగ్నల్స్ పనిచేసేవిధంగా, విద్యుత్ లైట్లు వెలిగే విధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల శాఖ గుడిపాడు జంక్షన్ వరకు రోడ్డు పనులను పూర్తి చేయాలి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వడ్డేపల్లి చర్చి సిగ్నల్స్ పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని, విద్యుత్తు లైట్లు వెలిగే విధంగా చర్యలు చేపట్టండి. రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి. బ్లాక్ స్పాట్స్ వద్ద చర్యలు చేపట్టాలని, తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాలంటీర్లు లను నియమించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించే విదంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజు రోజుకు వాహనాల వినియోగం పెరుగుతున్నందున అదేస్థాయిలో ట్రాఫిక్ పెరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, ప్రయాణిస్తే ఎదురయ్యే ప్రమాదల పట్ల సమాజంలో అవగాహన పెరగాలన్నారు. ట్రాఫిక్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని. ట్రాఫిక్ అంశాల పట్ల యువతలో చైతన్యం రావాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వారిని గోల్డెన్ అవర్ గురించి తెలియాలన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ శాఖ రవాణ, ఆర్టీసీ, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలకు సంబంధించి అమలు చేయడంలో అన్ని శాఖల బాధ్యత ఉంటుందని, రోడ్లకు ఇరువైపులా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ శాఖ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డి.సి.పి సలిమా, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్, ట్రాన్స్‌పోర్టు, ఆర్.అండ్.బి, పోలీసు శాఖల, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

**విశ్వంభర, దేవరుప్పుల:** దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల ఆ నారోగ్యంతో మృతిచెందిన వారి కుటుంబాలను పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందిస్తూ, వారికి చేయూత గా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ఝాన్సీ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షుడు నల్లా శ్రీరాములు, బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, మండల నాయకులు ఓడపల్లి రవి, కొంగరి ఉమేష్, ఆయా గ్రామాల అధ్యక్షులు నాయకులు, యువత నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## రామాలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



**విశ్వంభర, తంగళ్ళపల్లి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామం శ్రీ సీతారామయ్య ఆలయ రాములు బండ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా మూడవసారి దుబ్బాక రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లెల్ల గ్రామం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల ఆలయ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షుడిగా మూడోసారి దుబ్బాక రమేష్‌ను నియమించడం జరిగిందని, అలాగే పాత కమిటీని కొనసాగిస్తున్నట్లు వెల్లడిస్తూ మరికొన్ని రోజుల్లో నిర్వహించనున్న రాముల బండ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియకమైన అధ్యక్షుడు దుబ్బాక రమేష్ మాట్లాడుతూ శ్రీ రామాలయ కమిటీ అధ్యక్షునిగా మూడవసారి నాకు అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు గ్రామ ప్రజలకు నా యొక్క కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సకల సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దుబ్బాక రమేష్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నీతి చంద్రిక కథలు పిల్లలకి ఆసక్తి కలిగిస్థాయి



**విశ్వంభర, హైదరాబాద్:** తెలుగు భాషా వ్యాకరణం ను సులభ శైలిలో అందించిన చిన్నయ సూరి వ్యాకరణ సిద్ధాంత కర్త అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా పరవస్తు చిన్నయ సూరి యాదిలో సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కొలెటి దామోదర్ మాట్లాడుతూ తెలుగు భాషా వికాసానికి సూరి రచనలు దోహదం చేశాయి అన్నారు. బాలల కదా రచయిత చొక్కాపు రమణ మాట్లాడుతూ చిన్నయ సూరి రచించిన నీతి చంద్రిక కథలు పిల్లలకి ఆసక్తి కలిగి వినోదం గా వుండే రీతిలో నీతి నిజాయితీ ల విలువలు గురించి అవగాహన కలిగిస్తాయి అని చెప్పారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై కవి పెద్ధురి వెంకట దాసు గాయని డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

**విశ్వంభర, హైద్రాబాద్ :** అదిలేల ఫౌండేషన్ వీ పీ ఫౌండేషన్ స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ మాతృదేవోభవ సస్థాన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సూర్యలోక్ కాంప్లెక్స్ యందు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అథితులుగా అధిలేల ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆది నారాయణ గుప్త, కె బీ శ్రీధర్, నరగొనే వెంకటయ్య , గంధం రాములు, సుధాకర్ పద్మిని వందనం రాజు, సుదర్శన్, ఆలపాటి కొండలరావు, శ్రీ వాణీ, కృష్ణమూర్తి, చిత్ర , పుష్పాంజలి , వెంకటేష్, గుప్త పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలి

- క్షేత్ర స్థాయి పర్యటన లో సాగు చేయని భూములని జాగ్రత్తగా గుర్తించాలి
- అదనపు కలెక్టర్ పి రాంబాబు



**విశ్వంభర, సూర్యాపేట:** జనవరి 26 నుండి చేపట్టబోయే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం హుజూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల మంజూరు పథకాలపై ఆర్ డీ ఓ శ్రీనివాస్ లు తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు లబ్ధిదారుల గుర్తింపు ని క్షేత్ర స్థాయి పర్యటనలో అర్బన్ లో మున్సిపల్ కమిషనర్, రూరల్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించారు.అంతకుముందు హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామం లో జరుగుతున్న సేద్యం చేయని భూముల సర్వే ని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. సాగు చేయని భూముల గుర్తింపు విషయం లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే పై అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. సాగు చేయని భూములని గుర్తించి అట్టి పట్టాదారులను రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ సూపరిటీడెంట్ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్క్రాప్ దొంగల అరెస్ట్



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ దొంగతనం కేసు వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి సుభాష్ నగర్ లోని ఓ స్క్రాప్ గోడౌన్ లో ట్రక్కుతో సహా రాగి(కాపర్) స్క్రాప్ ను దొంగిలించిన కేసును బాలానగర్ సీసీఎస్ మరియు జీడిమెట్ల పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. సాంకేతిక పరిజ్ఞానం తో ఐదుగురు నిందితులను గుర్తించి గురువారం ఉదయం షాపూర్ నగర్ లో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు పాతనేరస్థులుగా వివిధ చోరీ కేసుల్లో ఉన్నారని గుర్తించారు. వారి వద్ద నుండి 7లక్షల 64వేలు నగదు. 7లక్షల విలువ గల ఒక టన్ను కాపర్ స్క్రాప్, 3 చెరవాణిలు, 2 అశోక్ లైలాండ్ ట్రక్కులు(విలువ 4లక్షలు) స్వాదీనం చేసుకున్నారు. వాటి విలువ 18.64 లక్షల అంచనా. జరిగిన దొంగతనంపై గోపిరెడ్డి బాలకృష్ణ ఈ నెల 11 వ తేదీ న ఫిర్యాదు చేశాడు. దీనిని చాలెంజిగా తీసుకున్న బాలనగర్ ఎస్ఓటీ మరియు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగింది.నిందితులను పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించగా నేరం అంగీకరించారని తెలిపారు. నిందితులు సయ్యద్ ఫిరోజ్, మహమ్మద్ ఆలం, అస్లాం ఖాన్, మహమ్మద్ గఫూర్ మరొకరు సోహైల్ పరారీ లో ఉన్నట్లు వీరిపై గతంలో హయత్ నగర్, పంజాగుట్ట లో సైతం దొంగ తనం కేసులు ఉన్నట్లు డి.సి.పి తెలిపారు. వీరిని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. కేసు ఛేదించడంలో కీలకంగా పనిచేసినందుకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజు, ఎస్సై గిరీష్, జీడిమెట్ల డీ ఐ, కనకయ్య, ఎస్ఐ శ్యాంబాబు,తో పాటు ఇందుకు సహకరించిన సిబ్బందిని అభినందించారు.

## అయోడిన్, సమతుల్య ఆహారంపై కళా జాత




**విశ్వంభర, రామన్నపేట:** ఇన్స్టిట్యూట్ ఫర్ ద గ్లోబల్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని కక్కిరేణి, ఎన్నారం, పల్లివాడ, మునిపంపుల గ్రామాల్లో కళాకారులతో కళా ప్రచార జాత నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ నిర్వాహకులు చిరుమర్తి ఉదయ్ పాల్గొని మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు వల్ల కలిగే అనర్థాలకు దూరంగా ఉండాలని, అంగన్వాడి సెంటర్ లో అందించే ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని, సమతుల్య ఆహారం అనేది చురుకైన జీవితానికి, శ్రేయస్సుకు మూలస్తంభం అని, ఇది శక్తి ఉత్పత్తి, కణజాల మరమ్మత్తు, రోగనిరోధక శక్తి పనితీరు, జీవక్రియ నియంత్రణకు కీలకమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు, మాక్రో న్యూట్రియెంట్‌లను అందిస్తుందని తెలిపారు. అయినప్పటికీ, నేటి వేగవంతమైన ప్రపంచంలో, చాలా మంది ప్రజల ఆహారం యొక్క ప్రాముఖ్యతను విస్మరిస్తున్నారని, అందుకే గ్రామాలలో కళాజాతర ద్వారా ఆహారం యొక్క ప్రయోజనాలు, నివారించాల్సిన ఆహారాలను అర్థం చేసుకోవడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, అంగన్వాడి టీచర్లు సుధా, ఉమా, యశోద, వసంత, ఏఎన్ఎం కేతమ్మ, ఆశా కార్యకర్తలు కవిత, మంగమ్మ, ధనమ్మ, కళాకారులు అరుణ్, బిక్షపతి, వెంకన్న, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం



**విశ్వంభర, తంగళ్ళపల్లి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రులు బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోటి 75లక్షల అభివృద్ధి పనులకు మంజూరు చేయడంపై బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. తంగళ్ళపల్లి మండలానికి కోటి 75 లక్షల వర్కులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఇక ముందు కూడా మండల అభివృద్ధి కొరకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కోరడం జరిగిందని తెలియజేస్తూ ఇకముందు కూడా మండలంలో చాలా అభివృద్ధి పనులు చేపడతారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇటుకల రాజు, మహేందర్, జనరల్ సెక్రెటరీ కాళీచరణ్, బీజేపీ మహిళా మండల అధ్యక్షురాలు కోడం భవిత, సోషల్ మీడియా కన్నె అరుణ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు కోసిని వినయ్, అమర్, కొండరాజు శ్రీను, బాల మల్లేశం, రాజు, మధుసూదన్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నమూన ఇంటికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**విశ్వంభర, నెల్లికుదురు:** స్థానిక మండల పరిషత్ ఆవరణంలో ఇందిరమ్మ ఇల్లు నమూనా ఇంటికి గురువారం ఎమ్మెల్యే డా.భూక్య మురళీ నాయక్ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి గురువారం శంకుస్థాపన చేసి పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల కేటాయింపులో వికలాంగులు, వితంతువులకు, ఇంటి స్థలం ఉన్న పేదవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి ఏటా 3,500 చొప్పున వస్తాయన్నారు. లబ్ధిదారులకు బిల్లు చెల్లింపులు విడతల వారిగా ఉంటాయన్నారు. రైతు భరోసా, భూమిలేని నిరుపేదల కోసం రూ.12,000 తదితర పథకాలు ఈనెల 26 నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో ఎవరైనా ప్రలోభాలకు పాల్పడితే డయల్ యువర్ ఎమ్మెల్యే 83284 73007 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయండని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ కో నిచింతల రాజు, ఎంపీడీవో బాలరాజు, హౌసింగ్ డీఈ రాజయ్య, ఎం ఏ ఓ యాస్మిన్, ఎంపీ ఓ పద్మ, ఏపీఎం వరదయ్య, ఏఈ లు బి జగదీష్, ఎస్ కే లాల్ సాహెబ్,ఏఎంసీ డైరెక్టర్లు నరేందర్,యాకసాయిలు,భాస్కర్ కాంగ్రెస్ మండల బ్లాక్ జిల్లా నాయకులు ప్రభాకర్ గౌడ్,యాదవ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలాజీ, వెంకటేష్,యాలాద్రి,వెంకట్ రెడ్డి, లింగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## పలు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఉచిత డయాలసిస్ కేంద్రం, ఎన్ సీ డీ క్లినిక్ లను స్థానిక ఎమ్మెల్యే డా, మురళీ నాయక్ తో కలిసి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 9 లక్షల రూపాయలతో ఆరో వార్డు బేతులు గ్రామంలో భూక్య సునీత రవి చేతుల మీదుగా ఎమ్మెల్యే తో కలిసి సీసీ రోడ్ శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ నాయకులు వార్డ్ మెంబర్లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకిలో రైతుభరోసా కోసం తహసీల్దార్ క్షేత్రస్థాయి పరిశీలన



**విశ్వంభర, రామన్నపేట:** ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించేందుకు ప్రాథమిక క్షేత్రస్థాయి పరిశీలన కోసం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామాన్ని రామన్నపేట మండల తహసీల్దార్ సందర్శించడం జరిగింది. సర్వే నెంబరు 326, 327 మొదలగు వాటిలో లేఔట్ ప్లాట్ల భూమి వెరిఫికేషన్ లో మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి, రామన్నపేట మండల తాహసీల్దారు, ఎంపీడీవో, వ్యవసాయ విస్తరణ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం



**విశ్వంభర, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రక్త దాన శిభిరం నిర్వహించారు. ఈ శిభిరం లో లేతకరి రాజబాపు, నగునూరి రాజు, గగ్గురు దుర్గారాజ్, తూనూరి సంతోష్, సకినారపు సందీప్, రాయన్ ఖాన్, రెవెల్లి రాకేష్, గోరె నగేష్, కీర్తి శరత్ నార్ల గణేష్, మహబూబ్, అరిగేల సుమన్, దుగ్యాల రాము, శ్రవణ్ కుమార్,సయ్యద్ ముస్తకు అలీ,నాగేష్, గణేష్ నాయక్, సుబ్రహ్మణ్యస్వామి, శివ ఠాకూర్, రంజిత్, సుంకరి సుమన్ తదితర 21మంది రక్త దానం చేసినట్లు, రక్త దానం చేసివారికి ప్రశంశ పత్రాలు అందించి,కృతజ్ఞతలు తెలియజేయటం జరిగిందని. వైద్యాధికారిని డాక్టర్ సుస్మిత తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అక్షయ్, డాక్టర్ హరిణి ల్యాబ్ టెక్నీషియన్ లు శ్రీకాంత్, సంధ్య,శ్రీను నర్సింగ్ ఆఫీసర్ సౌజన్య,కీర్తి పి హెచ్ ఎన్ నీరజ, హెల్త్ సూపర్ వైజరు సమ్ము, హెల్త్ అసిస్టెంట్ రాజరమణయ్య, ఆశ వర్కర్లు శ్రీలత, సుశీల ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ




**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా కేంద్రీయ విద్యాలయం, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ముకేశ్ కుమార్ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ మార్గదర్శికాలను అందరు పాటించాలని, రోడ్ సేఫ్టీ రూల్స్ పైన విద్యార్థులు అవగాహన పెంచుకోవడం వల్ల ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ఉపాధ్యాయులు గిరిధర్ శుక్ల, టంజీయ డాల్మా,రితేష్ కుమార్, సతీష్ కుమార్ చౌదరి, రోడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతర ఉత్సవాలు విజయవంతం

*** ఈవో అద్దంకి నాగేశ్వరరావు**

**విశ్వంభర, వరంగల్:** వరంగల్ జిల్లా అయినవోలు మండలంలోని అయినవోలు మల్లికార్జున స్వామి జాతర విజయవంతం జరిగినందుకు గాను ఈవో అద్దంకి నాగేశ్వరరావు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. మీడియా సమావేశంలో ఈవో మాట్లాడుతూ ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు 2025 సంవత్సరం జాతర ఉత్సవాలు గురువారం సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటగా విఘ్నేశ్వరపూజ పుణ్యాహవాచనం, సంప్రోక్షణ మహాన్యాసపూర్వక "శత" రుద్రాభిషేకములు, "అన్నపూజ" మహానివేదన నీరాజన మంత్ర పుష్పము, తీర్థప్రసాద వితరణ, సమారాదన, మహాదాశీర్వచనము, పండిత సన్మానములు చేయడం జరిగినదని అన్నారు. అయినవోలు జాతర ఉత్సవాలు విజయవంతంగా జరిగినదని అద్దంకి నాగేశ్వరరావు ప్రజాప్రతినిధులకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో దేవాలయం కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ , అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ, పాతర్లపాటి నరేష్ శర్మ, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదర్శప్రాయుడు పుచ్చలపల్లి సుందరయ్య



విశ్వంభర, రామన్నపేట: ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి రాజకీయాలకు చుక్కాని లాంటిదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, శోభనాద్రిపురం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సుందరయ్య విగ్రహావిష్కరణ, కామ్రేడ్ కొండకింది శ్రీనివాస్ రెడ్డి స్మారక భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభకు ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శోభనాద్రిపురం గ్రామంలో సీపీఎం కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా నాయకత్వానికి స్వాగతం పలికారు. అనంతరం బహిరంగ సభలో తమ్మినేని మాట్లాడుతూ, పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం అని, స్వచ్ఛమైన కమ్యూనిస్టు విలువలను ఆచరించి భవిష్యత్ తరాలకు అందించినవారని, ఉత్తమ పార్లమెంటేరియన్ గా, తెలంగాణ సాయుధ పోరాటానికి సారధిగా, చిన్నతనంలో దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి తన జీవితాన్నే పేదలకు అంకితం చేసినవారని, సుందరయ్య లాంటి నాయకుడి విగ్రహాన్ని గ్రామంలో నెలకొల్పి భవిష్యత్ తరాలకు వారి స్ఫూర్తిని కొనసాగించడం అభినందనీయమన్నారు. గత కాలం నుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు పోరాట కేంద్రంగా శోభనాద్రిపురం ఉన్నదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. స్వాతంత్ర సమరయోధులు కొండకింది శ్రీనివాసరెడ్డి స్మారక కార్యాలయాన్ని ప్రారంభించి, అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ, సుందరయ్య గతంలో గ్రామంలో ఉమ్మడి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారని, నాటి నుండి నేటి వరకు పెత్తందారుల అధిపత్యాన్ని సహించకుండా అనేక కూలి, రైతు పోరాటాలు చేస్తూ ముందుకు పోతున్నారని వారి పోరాట స్ఫూర్తిని కొనసాగించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ పబ్బతి లింగయ్య, జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొడిగె బసవపున్నయ్య, ఇతర జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నిధులతో శంకుస్థాపనలు



విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ పట్టణంలోని 24వ వార్డు లో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు నిధుల నుండి 5 లక్షలతో ఇందిరా కాలనీ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులు, 10 లక్షల రూపాయలతో యాదవ నగర్ నుండి ఇందిరా కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణం, 10 లక్షల రూపాయలతో బట్టు అంజయ్య కాలనీలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్, 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు శంకుస్థాపనలు చేశారు. వారితోపాటు మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి , వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్న , కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ , మార్నేని రఘు , మార్నేని కిరణ్ , ఏఈ కుమార్ , మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



విశ్వంభర, కల్వకుర్తి: కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన నాగమ్మ, మహేష్, బంగారయ్య కల్వకుర్తి నుండి తోటపల్లి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో దుర్మరణం పాలై అక్కడికక్కడే మృతిచెందారు. మరొకరికి తీవ్ర గాయాలై కాలు విరిగి హైదరాబాద్ లోని వెల్ నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. వారి కుటుంబాలను పరామర్శించి 15,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబాలకు పార్టీ తరుపున అండగా ఉంటామని తెలిపారు. వీరందరూ నిరుపేద అణగారిన దళిత కుటుంబాలకు చెందిన వారని, వీరి గోస ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.

## ఘట్టు మైసమ్మ జాతరకు సర్వం సిద్ధం



విశ్వంభర, ఘట్కేసర్: మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగ తర్వాత జరిగే గట్టు మైసమ్మ జాతరకు ఈ ఆదివారం 19న జరిగే అమ్మవారి జాతరకు అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. ఈవో భాగ్యలక్ష్మి మరియు ఘట్కేసర్ మున్సిపల్ ఆధ్వర్యంలో జరిగే ఈ మైసమ్మ జాతర విద్యుత్ అలంకారాలతో అమ్మవారి ఆలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్దారు. ఈవో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రజా ప్రతినిధులు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంటున్న నేపథ్యంలో ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈ మైసమ్మ జాతర సందర్భంగా ప్రజా ప్రతినిధులు రానున్నడంతో ప్రజలు భక్తులు ట్రాఫిక్ కు సహకరించాలని ఘట్కేసర్ సీఐ పరశురాం తెలియజేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



విశ్వంభర, నెల్లికుదురు: మండల కేంద్రం నెల్లికుదురు జడ్పీహెచ్ఎస్ లో విద్యాభ్యాసం చేసిన 201213 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. అందరి క్షేమ సమాచారాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. నాటి స్మృతులను గుర్తు చేసుకొని ఆనందపడ్డారు. ఆటపాటలతో గడిపారు. విద్యాబుద్ధులు చెప్పిన అప్పటి గురువులు ప్రస్తుత ఆ స్కూల్ హెచ్ఎం ఎం రవి,వెంకటరత్నం, యాకస్వామి ,సికిందర్,శంకర్ నాయక్,రాజిరెడ్డి, నాగేశ్వరరావు,శోభ,పద్మ,బిక్షం లకు పాదాభివందనం చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ కూడలిలో బెంచీలు ఏర్పాటు

విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం: నారాయణపురం మండల పరిధిలో ని కడప గండి తండాకు చెందిన రాజగోపాల్ రెడ్డి వీర అభిమాని కరంటోత్ మోహన్ నాయక్ కడప గండి తండా గ్రామ కూడలిలో బెంచీలను ఏర్పాటు చేశారు. గ్రామంలో వృద్ధులు, యువకులు ఆహ్లాదకర వాతావరణంలో సాయంకాలం అందరూ కలిసి ఒకే చోట ముచ్చటించేందుకు 50వేల రూపాయలతో గ్రామ కోడలిలో 15 బెంచీలను ఏర్పాటు చేశామని మోహన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిచ్య నాయక్, ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, ఐఎన్టీయూసీ అధ్యక్షులు దంజ్య నాయక్, సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు మోత్య నాయక్, రాజు, భాస్కర్, శ్రీను, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## బస్టాండ్‌లో మరుగుదొడ్లకు గొళ్లాలు కరువు




విశ్వంభర, ఆమనగల్లు : ఆమనగల్లు బస్టాండు నాలుగు మండలాలకు ముఖ్య కూడలి గా ఉంది ప్రతిరోజు వేలమంది బస్సుల్లో ప్రయాణిస్తూ ఉంటారు. శ్రీశైలం, మద్దిమడుగు, ఉమామహేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లేవారు చాలామంది పట్టణం మీదుగా వెళుతుంటారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో మహిళల రద్దీ విపరీతంగా ఉంటుంది. అలాంటి మండల కేంద్రంలోని బస్టాండ్ వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. చుట్టూ ఉన్న షాపులతో భారీగా సంస్థకు ఆదాయం వస్తున్న కనీసం మరుగుదొడ్లకు గొళ్లాలు పెట్టలేని స్థితిలో ఉందా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. మహిళల పరిస్థితి మరి దారుణంగా ఉంది గొళ్లాలు లేక ఒకరు మరుగుదొడ్డికి వెళితే బయట మరొకరు నిలబడవలసి వస్తుంది. ఇక బస్టాండ్లో త్రాగునీరు అసలు ఊసే లేదు, కనీస సౌకర్యాలను మరచి ఆదాయాన్ని దండుకుంటున్నా ప్రయాణికులకు కనీస సౌకర్యాలను కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు అనడంలో ఆమనగల్లు బస్టాండ్ ను చూస్తే తెలిసిపోతుంది. నాలుగు మండలాల ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రయాణికుల కనీస సౌకర్యాలను మెరుగు పరచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## డ్రగ్స్,గంజాయికి వ్యతిరేకంగా యువత పోరాడాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి జగన్



విశ్వంభర, తలకొండపల్లి: తలకొండపల్లి మండలం లింగరావుపల్లిలో క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతుల తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి మహమ్మారి విచ్చలవిడిగా పెరుగుతోందన్నారు. యువత, విద్యార్థులు దానికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి భవిష్యత్తు పై దృష్టిసారించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పిప్పళ్ళ శివశంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి.సిద్ధు, సీఐటీయూ నాయకులు పెంటయ్య క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశ్వంభర దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన కౌన్సిలర్



విశ్వంభర, పోచారం: మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడాలో ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం అనే శీర్షికకు విశ్వంభర దినపత్రికలో వచ్చిన వార్తకు కౌన్సిలర్ గురువారం వివరణ ఇచ్చారు. సర్వేనెంబర్ 71 మరియు 75 కు ఆనుకొని ఉన్న మిగులు భూమిని స్థానికులు 28 గుంటల భూమిని కబ్జా చేసినట్లు తేలడంతో, కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఆ భూమిని సర్వే జరిపించి వారి నుండి 28 గుంటల భూమిని విడిపించి ప్రస్తుతానికి దాన్ని చుట్టూ ఫెన్సింగ్ చేయడం ఇప్పుడు దాని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడానికి అధికారులతో మాట్లాడటం జరిగిందని, ప్రభుత్వ అధికారులు కూడా దానికి అంగీకరించి దాని చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కొరకై అధికారులు ఒప్పుకున్నందున ఆ భూమిలో ప్రజలు ఊహించినట్లు స్మశాన వాటిక నిర్మిస్తారేమోనని అపోహ పడుతున్నారు. ఆ భూమిలో ఎటువంటి స్మశాన వాటిక కానీ వేరే ఏ విధమైన దానికి ఉపయోగించటానికి కాదని ఆ భూమిని చుట్టుపక్కల ఉన్నవారు కబ్జా చేయకుండా ఉండటానికి మాత్రమే దాని చుట్టూ ఫినిషింగ్ చేయడం జరిగిందన్నారు. దాని విషయంలో ప్రజలు ఎటువంటి అపోహలకు గురికావలసిన అవసరం లేదని స్థానిక కౌన్సిలర్ గొంగోళ్ల మహేష్ వివరణ ఇచ్చారు.

## పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయ కమిటీ ఎన్నిక



విశ్వంభర, సూర్యాపేట: పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థాన అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పీసీసీ సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. జాతర ప్రాముఖ్యతను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. 5 రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు.

జాతర కోసం ఏర్పడ్డ కమిటీ కాదని పూర్తి స్థాయిలో పెద్దగట్టు అభివృద్ధి కోసం ఏర్పడ్డ కమిటీ అని పేర్కొన్నారు. ప్రతి పౌర్ణమికి ఆలయానికి భక్తులు వస్తారని వారికి సౌకర్యంగా ఉండేందుకు వసతికి ఏర్పాటు చేయాలని సూచించారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేసిన ఘనత రాంరెడ్డి దామోదర్ రెడ్డి దేనని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. సీసీ రోడ్లు, హల్ నిర్మాణం రాంరెడ్డి దామోదర్ రెడ్డి హయాంలోనే జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెద్దగట్టుకు నిధులు మంజూరు చేసినా ఈ రోజు వరకు 0 బ్యాలెన్స్ ఉండటం దురదృష్టకరమని అన్నారు. శిలా పలకాలకు పార్టీ రంగులను వేసిన ఘనత గత బీఆర్ఎస్ పాలకులు చేసింద్రని రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి విమర్శిచారు.

## పోలీసు విధులకు ఆటంకం కలిగించిన యువకులపై కేసు నమోదు



విశ్వంభర, తంగళ్ళపల్లి: తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలో ఉమెన్స్ సేఫ్టీలో భాగంగా విధులు నిర్వహిస్తున్న బ్లూ కోర్టు సిబ్బందిపై గుండి ప్రశాంత్ దాడి చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తంగళ్ళపల్లి ఎస్ఐ రామ్మోహన్ మాట్లాడుతూ. విధుల నిర్వహణలో భాగంగా 2025 జనవరి 15 న రాత్రి ఏడు గంటల సమయంలో ఉమెన్స్ సేఫ్టీలో భాగంగా విధులు నిర్వహిస్తున్న బ్లూ కోర్ట్ సిబ్బంది. ఐకేపీ సెంటర్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవిస్తూ ఉండగా బ్లూ కోర్ట్ సిబ్బంది అక్కడికి వెళ్లి వారి వివరాలు సేకరించిన సమయంలో దురుసుగా ప్రవర్తిస్తూ అందులో ఉన్న గుండి ప్రశాంత్ తండ్రి దేవయ్య కులం ముదిరాజ్ గ్రామం రామన్న పల్లె అను అతను పోలీసులను దూరంగా చేతులతో నెట్టివేస్తూ వారి విధులకు ఆటంకం కలిగించారని బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ ప్రశాంత్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి గురువారం గుండి ప్రశాంతును అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచగా గౌరవ సిరిసిల్ల కోర్టు ముద్దాయికి 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించి కరీంనగర్ జైలుకు తరలించడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్ ఐ రామ్మోహన్ తెలిపారు. మండలంలో ప్రజలు ఎవరైనా బహిరంగంగా మద్యం సేవిస్తూ ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగిస్తూ చట్ట వ్యతిరేక కార్యపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై కేసును నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




విశ్వంభర, మరిపెడ: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రజ్ఞా పాఠశాలలో గురువారం 199798 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 27 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ,చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సదర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఒక దివ్యాంగుడు నాకు ట్రై సైకిల్ కావాలని అడగగానే పూర్వ విద్యార్థినీ విద్యార్థులు గంట్ల సజితా రెడ్డి, శోభారాణి, సురేందర్ రెడ్డి,సరిత,వెన్నె సరిత,హమీద్ కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం.ఉపేందర్ రెడ్డి,రాంరెడ్డి,నాగార్జున,యాదయ్య,రామచంద్రయ్య,ప్రతాప్ సింగ్,కే ఉపేందర్ రెడ్డి మరియు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సదస్సుకు

## హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు



విశ్వంభర, జూలూరుపాడు: ఎస్సీ ల ఏ.బి.సి.డి వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న మహా జననేత ప్రజా ఉద్యమ గొంతుక మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్షలాది డప్పులు , వేలాది గొంతుకల చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతంలో భాగంగా గురువారం పాల్వంచ లో జరిగిన భారీ ప్రదర్శన మరియు లారీ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా సన్నాహక సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణమాదిగ పాల్గొన్నారు. ఈ సన్నాహ సభకు జూలూరుపాడు మండలం నుండి ఎంఆర్పీఎస్ మండల కమిటీ మహా ప్రదర్శన సన్నాహక సదస్సు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంగల గురునాథం ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి, మండల అధ్యక్షుడు దిబ్బెందుల సాయికుమార్, గార్లపాటి కృష్ణ, చంగల జాంబు, చంగాల స్టాలిన్, గార్లపాటి బద్రి,మిరియాల సాయి, గోపి, సాయి,సురేష్, విసనపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం



విశ్వంభర, సూర్యాపేట: సూర్యాపేట లో హనుమాన్ నగర్ ముత్యాలమ్మ టెంపుల్ కాలనీ వాసులు అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం జరిగింది. జాతీయ రహదారి పక్కన గల అయ్యప్ప స్వామి టెంపుల్ లో ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలేటి ప్రవీణ్ రెడ్డి , మంగళపల్లి వీరారెడ్డి , బంగారు శ్రీధర్, నరసింహారావు , గురులింగం శంకర్ , తదితరులు అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిత్తారమ్మ జాతరకు రూ. 15,000ల ఆర్థిక సహాయం

విశ్వంభర, పటాన్ చేరు: సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం జిన్నారం, మాదారం గ్రామంలో ఈ నెల 19 న జరగనున్న శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు 15,000 రూపాయల ఆర్థిక సహాయం ఆలయ కమిటీ సభ్యులకు కాలల్ రాజు గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాలాల్ రాజు గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ దేవతల జాతర్లు జరుపుకోవడం మన పెద్దల నుంచి వస్తున్న ఆచారం అన్నారు.కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా భక్తులతో పూజలందుకుంటున్న మాదారం శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు ప్రతిఏటా సంక్రాంతి పండుగ తరువాత జరుపుకునే జాతర అంబేద్కర్ కాలనీ వాసులు బంధువులతో కలిసి ఘనంగా నిర్వహిస్తారనీ అని అన్నారు. గ్రామ దేవతల జాతరకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమములో సుదర్శన్, దుర్గయ్య, యాదయ్య, రాములు, ప్రభాకర్,రవి, తదితరులు పాల్గొన్నారు.



# అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయండి

**○ కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి**



**విశ్వంభర, ఢిల్లీ:** తెలంగాణలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ శాఖ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో ఢిల్లీలోని ఆయన కార్యాలయం ఇందిరా పర్యావరణ్ భవన్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో తెలంగాణవ్యాప్తంగా 161 ప్రాజెక్టులు నిలిచిపోయాయని వివరించారు. 38 ప్రాజెక్టులకు వన్యప్రాణి సంరక్షణ చట్టాల పరమైన అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు. ఈ ప్రాజెక్టుల్లో అత్యధికం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నాయని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. అనుమతులు రాకపోవడంతో జాతీయ రహదారులు, ఏజెన్సీ ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం, పీఎంజీఎస్‌వై, పొరుగు రాష్ట్రాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు నిలిచిపోయాయని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఆయా పనులకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తికి కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, పీసీసీఎఫ్ డొబ్రియల్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులున్నారు.

**ఆర్టీసీ బస్సులను ఈ మోడల్‌లోకి మార్చేందుకు సహకరించండి : కేంద్ర మంత్రి కుమారస్వామికి సీఎం వినతి**

హైదరాబాద్ నగరంలోని వంద శాతం బస్సులను ఎలక్ట్రిక్ మోడల్‌లోకి మార్చేందుకు సహకరించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ఆయన కార్యాలయంలో సీఎం గురువారం సాయంత్రం భేటీ అయ్యారు. పీఎం ఈడ్రైవ్ పథకం కింద జీసీసీ పద్ధతిలో బస్సులు కేటాయించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు ఎలక్ట్రిక్ కిట్ అమర్చి రిట్రో ఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చేందుకు అవకాశం ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి కుమారస్వామి దృష్టికి సీఎం ఏ.రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. హైదరాబాద్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించే 2,800 బస్సులను జీసీసీతో పాటు రిట్రో ఫిట్మెంట్ మోడల్ కింద కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ, మహబూబాబాద్ ఎంపీలు రఘువీర్ రెడ్డి, బలరాం నాయక్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులున్నారు

* కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆయన కార్యాలయంలో గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ, మహబూబాబాద్ ఎంపీలు రఘువీర్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులున్నారు.

## పలు మండలాల్లో అదనపు కలెక్టర్ పర్యటన



**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ధోర్నగూడెం, ముత్తారం గ్రామ పంచాయతీలో రైతు భరోసా, రేషన్ కార్డుల విచారణ క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల పరిశీలన, రైతు భరోసా పథకం అమలు, మహముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పలు కార్యాచరణల అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీలో పథకాల అమలు పరిస్థితులపై అవగాహన కల్పించారు. ఈ పరిశీలనలో పథకాల అమలు విధానం, లబ్ధిదారుల సమస్యలు, అధికారుల నుంచి వచ్చిన నివేదికలను పరిశీలించి, తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న మాజీ సర్పంచ్ యాదగిరి



**విశ్వంభర, చింతపల్లి:** రోడ్డుపై దొరికిన బ్యాగులో లభించిన బంగారం, నగదును బాధితులకు స్థానిక చింతపల్లి పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్ఐ భీమనమోని యాదయ్య చేతుల మీదుగా మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి బాధితులకు అందించారు. ముచ్చర్ల యాదగిరిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ తన కారులో హైదరాబాద్ వెళ్తుండగా విజయపురి ఎక్స్ రోడ్ వద్ద ఒక చిన్న హ్యాండ్ బ్యాగ్ రోడ్ పై పడి ఉండడం డ్రైవర్ ఎండీ.చోటు గమనించి కారును ఆపి బ్యాగును తీసి చూడగా అందులో 23000 వేల రూపాయల నగదు, సుమారు 5 గ్రాముల బంగారు వస్తువులు, సెల్ ఫోన్ తోపాటు ఆధార్ కార్డు ఉండడంతో దాని ఆధారంగా అట్టి వస్తువుల రామావత్ రోజాకి చెందినవిగా గుర్తించి వెంటనే డిండి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లుకు తెలియపరచగా అట్టి వస్తువులను రోజా కు స్థానిక ఎస్ఐ భీమనమోని యాదయ్య చేతుల మీదుగా ఇప్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ భీమనమోని యాదయ్య, మాజీ సర్పంచ్ ను అభినందించారు. బ్యాగ్ పోగొట్టుకున్న మహిళ రామావత్ రోజా కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయి సేవిస్తూ పట్టుబడిన యువకులు

**విశ్వంభర, సంగారెడ్డి:** గంజాయి సేవించిన ఐదు మంది యువకులను అదుపులోకి తీసుకున్న సంఘటన రామచంద్రపురం పోలీస్ స్టేషన్ లో బుధవారం రాత్రి జరిగింది. రామచంద్రాపురం పట్టణంలోని రాయసముద్రం చెరువు కట్టపై బుధవారం రాత్రి కొందరు యువకులు గంజాయి సేవిస్తున్నారన్న అనుమానంతో పోలీసులు వారిపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి శాంపిల్ లు సేకరించి పరీక్షించగా అందులో ఐదుగురు గంజాయి సేవించినట్లు పోలీసులు నిర్ధారించారు. వారిపై కేసు నమోదు చర్యలు చేస్తున్నట్లు. పోలీసులు తెలిపారు. పోలీసుల అదుపులో తీసుకున్న వారిలో రామచంద్రాపురం, బండలగూడ ప్రాంతానికి చెందిన మనోజ్ కాంత్, కృష్ణ, వినోద్ కుమార్, సురేష్, హేమంత్ ఉన్నట్లు తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలు సేవించిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ జగన్నాథ్ హెచ్చరించారు.

## ఎస్ఐలను సన్మానించిన సీఐ



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐలు ఇంద్రారెడ్డి మహేందర్ గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఎస్ఐ ట్రైనింగ్ కు వెళ్లి వారి మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకొని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో తిరిగి ఎస్ఐ గా రిపోర్ట్ చేసిన ఇంద్రారెడ్డి మరియు మహేందర్ ను ఘట్కేసర్ సీఐ పరశురాం, డీఐ శ్రీనివాస్ లు గురువారం సత్కరించడం జరిగింది. ఈ ఎస్ఐ శిక్షణలో మూడు విభాగాలలో ఉత్తమ బెస్ట్ ఔట్, ఉత్తమ ఆల్ రౌండర్ మరియు ఉత్తమ ఫైరర్ గా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్ఐ ఇంద్రారెడ్డిని శాలువ తో సత్కరించి, పూల మొక్క ఇచ్చి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రభాకర్ రెడ్డి, నరసింహ, శ్రీకాంత్, శేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకత పాటించాలి : స్పెషలాఫీసర్ కృష్ణవేణి



**విశ్వంభర, ఇనుగుర్తి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాల కోసం చేపట్టిన సర్వే లో పారదర్శకత పాటించాలని మండల స్పెషలాఫీసర్ కృష్ణవేణి సంబంధిత టీం అధికారులకు సూచించారు. రైతు భరోసా పథకం అమలులో భాగంగా వ్యవసాయేతర భూములపై మండల కేంద్రం ఇనుగుర్తి పరిధిలో సర్వే టీం క్షేత్రస్థాయి సందర్శన కార్యక్రమంలో గురువారం స్పెషల్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. కాగా అధికారులు రైస్ మిల్లులు, కంకర మిల్లు, కోళ్లఫామ్స్ వద్దకు వెళ్లి ఆరా తీశారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహారావు, గ్రామపంచాయితీ కార్యదర్శి లక్ష్మీకాంత్, ఏఈఓ భాస్కర్, రెవెన్యూ ఉద్యోగులు భగవాన్, రజినీకాంత్, రవి కిరణ్, మధు , ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం

విశ్వంభర, భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 లో భాగంగా సింగరేణి ఓసీ2 లో ఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు కల్పించడం జరిగిందని జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని తెలిపారు. రహదారి ప్రమాదాలకు ముఖ్య కారణాలు మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని, అందులో ముఖ్యంగా రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అతి ముఖ్యంగా ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్, నెగ్లిజెన్సీ అండ్ రాష్ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ ధరించక పోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆయన స్పష్టంచేశారు. రోడ్డుపై నడిచే ప్రతి వ్యక్తి ఇది ఒక సమిష్టి బాధ్యతగా భావించి నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఓసీ 2 మేనేజర్ క్రిష్ణ ప్రసాద్ , అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సుందర్ లాల్, శ్రీనివాస్, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ రఫీ మరియు సింగరేణి ఓసీ2 ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ నూతన సభ్యులకు సన్మానం



**విశ్వంభర, పరిగి:** భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య ఆధ్వర్యంలో పరిగి అసెంబ్లీలో నూతనంగా ఎన్నిక కాబడిన బీజేపీ మండలాధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులను సన్మాన కార్యక్రమం గురువారం పరిగి మున్సిపాలిటీలోని ఎస్వీగార్డెన్ టీచర్స్ కాలనిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప పాల్గొని మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సభ్యులు బీజేపీ పట్టినతకు బూతు స్థాయి నుండి కృషి చేయాలన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ,జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా,యాదయ్య జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య రెడ్డి , ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్, పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, దోమ మండల అధ్యక్షులు మల్లేష్, కుల్కచర్ల మండల అధ్యక్షులు వెంకటేష్, చౌడపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మహమ్మదాబాద్, మండల అధ్యక్షులు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు పిల్లల జీవితాలతో చెలగాటలొద్దు

**విశ్వంభర, సరూర్ నగర్:** హైదరాబాద్ సరూర్ నగర్ లోని సంక్షేమ గురుకులాల కాలేజీలో జరుగుతున్న సంక్షేమ గురుకుల విద్యాలయాలు, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతు గురుకులాల ప్రిన్సిపల్స్, సిబ్బందితో సమావేశం కావడం సంతోషంగా ఉందని,

ప్రతి విద్యా సంవత్సరంలో ఇలాంటి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. గురుకులల్లో పదేళ్లుగా పాతుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు పనిచేస్తున్నామని, పిల్లలే ఈ దేశ భవిష్యత్తు.. వారి భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది తోటమాలి మొక్కలను ఎలా జాగ్రత్తగా సంరక్షిస్తారో.. అదే రకంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని తొలి ప్రధాని నెహ్రూ చెప్పేవారని మంత్రి సీతక్క గుర్తుచేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని, ఆ భవిష్యత్తు టీచర్లు, ప్రిన్సిపల్స్ మీద ఉందన్నారు. కొందరు వ్యక్తిగత స్వార్థంతో గురుకులాల మీద దుష్ప్రచారం చేస్తున్నారు. తామున్నప్పుడే గురుకులాలు గొప్పగా ఉన్నట్లు భ్రమలు కల్పిస్తున్నారని విమర్శించారు. హాస్టల్ జీవితం చాలా అద్భుతం.. నేను ములుగులో ఎస్టీ గర్ల్స్ హాస్టల్లో నాలుగు నుంచి పదో తరగతి వరకు చదువుకున్నానని, నేను నిత్య విద్యార్థిని అన్నారు. ఎల్ ఎల్ బి, ఎల్ఎల్ఎం, పీహెచ్డీ పూర్తి చేశానని, మరో పిజి కోర్సు చేసేందుకు సిద్ధమవుతున్నానని తెలిపారు. హాస్టల్ జీవితం ఆనందదాయకం హాస్టల్లో అందించే ఫుడ్ సొంత కుటుంబాన్ని గుర్తు చేయాలని, మీరు విధి కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థులను సంరక్షించేందుకు ప్రభుత్వం నుంచి మీరు వేతనాలు అందుకుంటున్నారు. పిల్లలను ప్రయోజకులను చేయడం మీ మీద బాధ్యత ఉంది. పరీక్షల్లో మంచి ఫలితాలను ఇవ్వగలిగారు కొన్ని చోట్ల కలుషిత ఆహార ఘటనలు వెలుగుచూస్తున్నాయి. కొన్ని స్వార్థ రాజకీయ శక్తులు దురదృష్టకర ఘటనల మీద రాజకీయం చేస్తున్నాయి. అసలు వాస్తవాలు తెలుసుకోకుండా తప్పులు సోషల్ మీడియాలో పెట్టి విష ప్రచారం చేస్తున్నారు. నిజం కడప దాటకముందు అబద్ధం ఊర్లు చుట్టి వస్తుంది. విద్యకు మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తుంది. అందుకే మెస్ చార్జీలను పెంచాము మెను పక్కగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. సిబ్బందితో సమావేశాలు నిర్వహించి పోషకాహారాన్ని అందజేయాలి. కొందరు టీచర్ల ఇర్షా, అసూయలతో ఆదిపత్య పోరులో కొన్ని హాస్టల్లో ఇబ్బందులు వస్తున్నాయి. అంతా ఒక కుటుంబంలా వ్యవహరిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. మా ప్రభుత్వం టీచర్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అత్యున్నత విద్యా వ్యవస్థను పెంపొందించేలా చర్యలు తీసుకునామ్ ఐఏఎస్ లో గురుకులాల్లో నిద్ర చేసేలా చర్యలు చేపట్టాము విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యపడుతుంది. మీరు విద్యను పంచడం ద్వారా లక్షలమంది ప్రయోజకులై ఈ దేశ నిర్మాణంలో భాగం పంచుకుంటారని మంత్రి సీతక్క తెలిపారు.



# కోడల్ని చంపిన అత్తింటి వారు



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిగ్నల్ కాలనీలో భర్త, అత్త మామ, ఆడపడుచు కలిసి ఓ వివాహితను అతి కిరాతకంగా హతమార్చి చుట్టుపక్కల ఇంటి వారికి ఎవరికీ అనుమానం రాకుండా ఇంటి ప్రహరి గోడలో చిన్న గొయ్యి తీసి పూడ్చివేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనపై సిగ్నల్ కాలనీ వాసులు పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం గడుపుతున్న కాటి లక్ష్మి , రాములు దంపతులు వీరి కుమారుడు, కోడలు గోపి, నాగమణి, కూతురు, అల్లుడు దుర్గా, మహేందర్‌తో కలిసి సిగ్నల్ కాలనీలో భూపతి అంజయ్య ఇంట్లో అద్దెకు ఉంటూ కొంత కాలంగా నివసిస్తున్నారు. గోపీ, నాగమణి ప్రేమించి వివాహం చేసుకున్నారు. వీరి మధ్య కొన్ని రోజుల నుంచి ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వారం రోజుల క్రితం నాగమణిని అత్తింటి వారంతా కలిసిహత్య చేసి అనుమానం రాకుండా ఇంటి ఆవరణలో గొయ్యి తీసి మృత దేహాన్ని గొయ్యిలో పూడ్చి వేసి, ఎవరికి అనుమానం రాకుండా ఆ గొయ్యి వరకే పేడతో అలుకు చల్లి వదిలేశారు. వారం రోజుల నుంచి నాగమణి కనిపించకపోవడంతో చుట్టుపక్కల వాళ్ళు నాగమణి ఎటు వెళ్లిందని ప్రశ్నించగా అనుమానిత కుటుంబ సభ్యులు పొంతన లేని సమాధానాలు చెప్పారు. ఆ ఇంట్లోని చిన్నపిల్లలను అడుగగా నాగమణిని చంపి గొయ్యి తీసి పాతి పెట్టారని చెప్పారు. దీంతో కాలనీ వాసులు కుటుంబ సభ్యులను గట్టిగా నిలదీయడంతో ఇంటికి తాళం వేసి గుట్టుచప్పుడు కాకుండా వెళ్ళిపోయారు. దీంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గురువారం ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తహసిల్దార్ భగవాన్ రెడ్డి సమక్షంలో తవ్వకాలు జరిపి మృతదేహాన్ని వెలికి తీసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోస్టు మార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# సీఎం దావోస్ పర్యటనలో స్కిల్ యూనివర్శిటీపై చర్చ

*** తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్ టూర్**

**కాంగ్రెస్ సర్కార్ కు వ్యక్తిగత కక్ష్యలు ఉండవు: కేఎల్ఆర్**




**విశ్వంభర, మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఫోర్త్ సిటీలో ఏర్పాటు కానున్న స్కిల్ యూనివర్శిటీ సహా పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఈనెల 17 నుండి 23 వరకు సీఎం రేవంత్ రెడ్డి బృందం సింగపూర్, దావోస్ స్విట్జర్లాండ్ పర్యటన కొనసాగుతుందని కే ఎల్ ఆర్ చెప్పారు. దేశ ప్రయోజనాలు, సమైక్యత, సమానత్వం పెంపొందేలా ఏ ఎల్ సీ సీ కార్యాలయం ఢిల్లీలో నిర్మించామని కిచ్చెన్నగారు హర్షం వ్యక్తం చేశారు.

మాజీమంత్రి కేటీఆర్ విషయంలో ఈ ఫార్ములా కేసు చట్టపరిధిలో విచారణ జరుగుతుందన్నారు. ఇందులో కాంగ్రెస్ జోక్యం చేసుకోబోదని కే ఎల్ ఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికే హైకోర్టు, సుప్రీంకోర్టులు మొట్టికాయలు వేసిన విషయాన్ని ఆపార్టీ నేతలు, కార్యకర్తలు గుర్తించాలని సూచించారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల ఏలుబడిలో అభివృద్ధి కంటే అవినీతే ఎక్కువ జరిగిందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గంలో రోడ్లు, అభివృద్ధి, ఫోర్త్ సిటీ నిర్మాణానికి కావాల్సిన నిధులను పార్టీలు, విపక్ష నాయకులపై వివక్షత చూపకుండా సీఎం రేవంత్ రెడ్డి కేటాయిస్తున్నారని కేఎల్ఆర్ స్పష్టం చేశారు.

## ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ట్రాఫిక్ అండ్ ఎల్ అండ్ ఓ పోలీస్ స్టాల్ ఏర్పాటు




**విశ్వంభర, హైదరాబాద్:** గురువారం సాయంత్రం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ట్రాఫిక్ అండ్ ఎల్ అండ్ ఓ పోలీస్ స్టాల్ ను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీ వీ ఆనంద్ ప్రారంభించారు. హైదరాబాద్ సిటీ పోలీసులు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ మరియు ఇతర ముఖ్యమైన సేవలకు ఉపయోగించే అధునాతన సాంకేతికతలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ స్టాల్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సీ వీ అనంద్ అన్నారు. ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో సందర్శకులను ఆకర్షిస్తున్న ఈ ఎగ్జిబిషన్ చారిత్రక ప్రాధాన్యతను పోలీస్ కమిషనర్ హైలైట్ చేశారు. ఈ పోలీసు ఎగ్జిబిషన్‌ను ప్రజలు ముఖ్యంగా తమ పిల్లలతో సందర్శించి ట్రాఫిక్ భద్రత మరియు ట్రాఫిక్ నియమాలను పాటించడంపై అవగాహన పెంచుకోవాలని సీపీ హైదరాబాద్ కోరారు. రోడ్డు భద్రతా విద్యను చిన్న వయస్సులోనే ప్రారంభించాలని ఉద్ఘాటించారు. 45 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ రద్దీ మరియు సాధారణ ట్రాఫిక్‌ను నిర్వహించడంలో ట్రాఫిక్ పోలీసు అధికారుల కృషిని కమిషనర్ అభినందించారు. కమీషనర్ తన ప్రసంగంలో, పోలీస్ స్టాల్ కోసం స్థలాన్ని అందించినందుకు ఎగ్జిబిషన్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు మరియు విద్యా కార్యక్రమాలను నిర్వహించడంలో వారి చొరవను ప్రశంసించారు. మరియు భవిష్యత్తులో ఎగ్జిబిషన్ సొసైటీకి మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ కోటి మందికి పైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో అందరికి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పలేము. ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన పొందాలని అన్నారు కార్యక్రమంలో రాహుల్ హెగ్డే, డీసీపీ ట్రాఫిక్I , ఎన్. అశోక్ కుమార్ డీసీపీ ట్రాఫిక్ -II, ఆర్. వెంకటేశ్వర్లు, డీసీపీ ట్రాఫిక్III, డీ. కవిత డీసీపీ సైబర్ క్రైమ్స్, లావణ్య డీసీపీ మహిళా భద్రత వింగ్, శ్రామదాస్ తేజ అడిషన్ . ఈ కార్యక్రమంలో డీసీపీ ట్రాఫిక్II, ఏసీఎస్పీ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్లు ఇతర అధికారులు ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ దుర్మార్గం : మధుసుదనాచారి



**విశ్వంభర, హైదరాబాద్ :** బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ దుర్మార్గమని మండలి ప్రతిపక్ష నేత మధుసుదనాచారి అన్నారు. ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా న్యాయం, ధర్మం బీఆర్ఎస్ పక్షాన ఉందని పేర్కొన్నారు. తప్పుడు కేసులతో బీఆర్ఎస్ పోరాటాన్ని ఆపలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. కాగా, బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసుల జులుంపై బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ కుమార్, పల్లె రవికుమార్ మండిపడ్డారు. ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మాపై పోలీసులు ప్రవర్తించిన తీరు సరిగా లేదన్నారు. శాంతియుతంగా నిరసనలు తెలుపుతుంటే అక్రమ అరెస్టులు ఏంటని ప్రశ్నించారు. పోలీసులు తమ తీరు మార్చుకోవాలని హితవు పలికారు.అలాగే బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈడీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతుండగా అదుపులోకి తీసుకున్నారు. ఈడీ కార్యాలయం వద్ద అరెస్టు చేసిన పలువురు బీఆర్ఎస్ నేతలను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిలో పల్లెరవికుమార్ గౌడ్, క్రిశాంక్, సుమిత్రానంద్, పావని గౌడ్, కీర్తిలత గౌడ్, తదితరులు ఉన్నారు.

# ఇస్రో మరో ఘనత.. అంతరిక్షంలో స్పేడెక్స్ డాకింగ్ సక్సెస్..!



**హైదరాబాద్:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్‌ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఇస్రో గురువారం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది.

గత డిసెంబరు 30న తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్‌సెంటర్ (షార్)లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్–సీ60 (పీఎస్ఎల్‌వీ)లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్‌వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్–1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్–1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడుసార్లు ప్రయత్నించగా.. పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు గురువారం వీటి అనుసంధాన ప్రక్రియను చేపట్టారు. ఈక్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్ ను మొదలుపెట్టారు. ఇది విజయవంతమైనట్లు ఇస్రో తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీనికోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. తాజా ప్రయోగంతో ఈతరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది.

### మోడీ హర్షం..

దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ హర్షం వ్యక్తం చేశారు. "అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక బృందానికి అభినందనలు. రాబోయే సంవత్సరాల్లో మన దేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయోగాలను ఇది కీలక మెట్టుగానిలిచింది" అని ప్రధాని రాసుకొచ్చారు.

### డాకింగ్ సక్సెస్ వెనుక ఇస్రో ప్లానేంటి !

డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది.

అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానంఅయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో .. షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

## ప్రచారంలో 'ఏఐ'.. పార్టీలకు ఈసీ అడ్వైజరీ




**ఢిల్లీ:** ప్రస్తుతం అన్ని రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం కీలకంగా మారుతోంది. ఎన్నికల ప్రచారంలో కూడా ఆయా పార్టీలు దీన్ని వినియోగిస్తున్నాయి. కొన్నిసార్లు పార్టీలు సృష్టించే తప్పుడు కంటెంట్ ఓటర్ల అభిప్రాయాలను మార్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ (ఈసీ) అప్రమత్తం అయింది. ఈక్రమంలోనే అన్ని పార్టీలకు అడ్వైజరీ జారీ చేసింది. ఎన్నికల ప్రచారంలో ఏఐని వినియోగిస్తున్న పార్టీలు.. వారు సృష్టించే కంటెంట్ పారదర్శకంగా ఉండాలని ఈసీ సూచించింది. అంతేకాకుండా.. అభ్యర్థులు వాటిపై జవాబుదారీతనంతో వ్యవహరించాలని అడ్వైజరీలో పేర్కొంది. ఈ టెక్నాలజీ ద్వారా క్రియేట్ చేసిన ఆడియో, వీడియోలు, చిత్రాలపై ఏఐ జనరేటెడ్, సింథటిక్ కంటెంట్ వంటి సంకేతాలను లేబుల్ చేయాలి. ప్రచార ప్రకటనలను వ్యాప్తి చేసే సమయంలో సింథటిక్ కంటెంట్ వినియోగించినా దానికి డిస్‌క్లైమర్స్ ఇవ్వాల్సిఉంటుంది. కాగా.. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీలు ఏఐని వినియోగిస్తున్నాయి. దీనిలో నకిలీ కంటెంట్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. దీనివల్ల కలిగే నష్టాల గురించి ఇటీవల ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ కూడా హెచ్చరించారు. నకిలీ కంటెంట్, తప్పుడు సమాచారం ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉందన్నారు. ఎన్నికల వేళ బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు కీలక నిర్ణయం తీసుకున్న ఈసీ కొత్త నిబంధనలతో అడ్వైజరీ జారీ చేసింది. అయితే.. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు వేదికగా నైతికత, బాధ్యతయుతంగా నడుచుకోవాలని గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది.

## కేరళ జీవ సమాధిలో ఘటనమృతదేహాన్ని బయటకు తీసిన పోలీసులు



**తిరువనంతపురం:** కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో గోపన్ స్వామి అనే వ్యక్తి జీవ సమాధి అంశం వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ఆ సమాధిని తవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో పోలీసులు సమాధిని తవ్వి ఆయన మృతదేహాన్ని వెలికితీశారు. సమాధి వద్దకు ఉదయం 7 గంటల సమయంలో చేరుకున్నామని.. దానిని తవ్వడాన్ని కుటుంబసభ్యులు తీవ్రంగా వ్యతిరేకించడంతో భారీ భద్రత నడుమ కాంక్రీటుతో నిర్మించిన గోపన్ స్వామి సమాధిని తవ్వామని పోలీసులు పేర్కొన్నారు. లోపల ఆయన మృతదేహం ధ్యాన స్థితిలో ఉందని.. ఛాతి వరకు పూజా సామగ్రి నింపి ఉందని తెలిపారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం తిరువనంతపురంలోని మెడికల్ కాలేజీకి తరలించినట్లు పేర్కొన్నారు. గోపన్ స్వామి అలియాస్ మణ్యన్ జీవ సమాధి అయ్యారని కొన్నిరోజుల క్రితం ఆయన కుటుంబీకులు పోస్టర్లు ప్రచురించారు. బంధువులు, స్థానికులకు తెలియకుండా అతన్ని నెయ్యటింకరలోని ఓ దేవాలయం సమీపంలో పూడ్చిపెట్టడంతో ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎవరూ చూడకుండా తనను సమాధి చేయాలని గోపన్ చెప్పినట్లు ఆయన కుమారులు సనందన్, రాజేశన్ పేర్కొన్నారు. ఈవిషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో.. సబ్ కలెక్టర్ ఆల్ఫ్రెడ్ ఓవీ తన సిబ్బందితో వెళ్లి సమాధిని తవ్వాలని ఆదేశించారు. ఈ చర్యను గోపన్ స్వామి భార్య, కుమారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులు న్యాయపరంగా ముందుకెళ్లారు. సమాధిని తవ్వాలని హైకోర్టు ఆదేశించడంతో మరోసారి ఆ ప్రాంతంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ ఘటనపై విచారణ జరిపిన హైకోర్టు సమాధిని తవ్వి తీరాల్సిందేనని ఆదేశించింది.

## కాల్పుల విరమణ ఒప్పందం వేళ.. గాజాపై విరుచుకుపడిన ఇజ్రాయెల్



**గాజా:** పదిహేను నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ బుధవారం ఇజ్రాయెల్–హమాస్‌లు ఓ అంగీకారానికి వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్ గాజాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. గాజా కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి రానున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ గాజాపై పెద్దఎత్తున విరుచుకుపడింది. ఈ చర్యలతో స్థానికులు భయభ్రాంతులకు గురయినట్లు సివిల్ ఎమర్జెన్సీ సర్వీస్ వెల్లడించింది. దాడిలో పదుల సంఖ్యలో భవనాలు కుప్పకూలగా..పలువురు గాయపడినట్లు పేర్కొంది. అక్టోబరు 7, 2023న సరిహద్దులు దాటి ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించి 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చి, 250 మందిని బందీలుగా చేసుకోవడం ద్వారా హమాస్ మధ్య ఆసియాలో యుద్ధానికి బీజం వేసింది. హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా, హూతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడులకు దిగాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేల మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు. ఈ యుద్ధాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని నెలలుగా కాల్పుల విరమణ కోసం ఈజిప్టు, ఖతార్ ఇరుపక్షాలతో చర్చలు జరుపుతూ వచ్చాయి. ఈ ఒప్పందానికి అమెరికా మొదటినుంచి మద్దతుగా ఉంది. ప్రస్తుతం జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఖతార్ మధ్యవర్తిత్వం వహించింది. ఎట్టకేలకు కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించినట్లు హమాస్ తెలిపింది. అయితే ఒప్పందం తుది ముసాయిదాపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం పేర్కొంది. మరోవైపు తాజా ఒడంబడికకు నెతన్యాహు క్యాబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ లాంఛనం పూర్తికావచ్చని భావిస్తున్నారు. ఈ ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి వస్తుందని ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్‌థానీ ప్రకటించారు.

## పట్టపగలే రెచ్చిపోయిన దోపిడీ దొంగలు.. ఏటీఎం వాహనంపై దాడిచేసి నగదు లూటీ

**బెంగళూరు:** కర్ణాటక రాష్ట్రంలో పట్టపగలే దారి దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఏటీఎంలో డబ్బులు పెట్టేందుకు వచ్చిన వాహనంపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరు మరణించగా.. ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలయ్యాయి. ఈ ఘటన బీదర్‌లో చోటు చేసుకుంది. ఏటీఎంకు డబ్బులు తరలిస్తున్న వాహనంపై దోపిడీ దొంగలు దాడి చేశారు. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ సెక్యూరిటీ గార్డు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలైనట్లు తెలిసింది. దాడి అనంతరం డబ్బు పెట్టెలతో దుండగులు అక్కడి నుంచి ఉడాయించారు అందులో సుమారు రూ.93 లక్షల నగదు ఉన్నట్లు సమాచారం. మరోవైపు దాడి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిని అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన సిబ్బందిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

## ట్రంప్ బెదిరింపులపై ఎదురుదాడికి ట్రూడో యత్నం..



**కెనడా:** భరించలేని స్థాయిలో టారిఫ్‌లు విధిసానని అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రధాని ట్రూడో మరోసారి స్పందించారు. తాము వాణిజ్య యుద్ధాన్ని కోరుకోవడంలేదని.. అవసరమైతే మాత్రం దానికి ప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దేశ రాజధానిలో ఆయన ప్రావిన్షియల్, టెరిటోరియల్ నాయకులతో సమావేశమై అమెరికా నుంచి పొంచి ఉన్న టారిఫ్‌ల ముప్పుపై చర్చించారు. ప్రతిస్పందన విషయంలో ఉన్న ప్రతి అవకాశాన్ని చర్చించినట్లు ట్రూడో పేర్కొన్నారు. దీని వల్ల వచ్చే భారాన్ని కెనడాలోని అన్ని ప్రాంతాలు సమానంగా పంచుకోవాలని.. ఏదో ఒక ప్రాంతంపై మాత్రమేమోపకూడదని నిర్ణయించుకొన్నట్లు చెప్పారు. అమెరికా నుంచి జరిగే దిగుమతి చేసుకొనే స్టీల్, గాజు ఉత్పత్తులపై, ఫ్లోరిడా ఆరెంజ్ జ్యూస్‌పైనా టారిఫ్‌లు విధించాలని నిర్ణయించారు. మరోవైపు అల్బర్టా ప్రావిన్స్ ప్రీమియర్ డేనియల్ స్మిత్ స్పందిస్తూ..అమెరికాకు చమురు, విద్యుత్తు ఉత్పత్తితగ్గిపోతే ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కెనడాలోని ఆ ప్రావిన్స్ నుంచే అత్యధికంగా చమురు అమెరికాకు ఎగుమతి అవుతుంది. కానీ, ఒంటారియో ప్రీమియర్ మాత్రం దేశం మొత్తం ఒక్కటిగా ట్రంప్‌ను ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ఇక అమెరికా–కెనడాలు కీలక వ్యాపార భాగస్వాములు. అమెరికాలోని 36 రాష్ట్రాలకు అత్యధిక ఎగుమతుల కేంద్రంగా కెనడానే నిలిచింది. నిత్యం 3.6 బిలియన్ డాలర్ల విలువైన వస్తుసేవలు సరిహద్దులు దాటి వెళుతుంటాయి. ఇప్పటికే కెనడా ప్రభుత్వం సరిహద్దు భద్రతకు బిలియన్ డాలర్లు వెచ్చించాలని నిర్ణయించింది. ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మానవ అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ఈ మొత్తం వినియోగించనుంది. ట్రంప్ సోమవారం అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## బొగ్గు కుంభకోణం.. కేసు నుంచి తప్పుకున్న జస్టిస్ కేవీ విశ్వనాథన్



**న్యూఢిల్లీ:** బొగ్గు కుంభకోణంపై నమోదు అయిన కేసులపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ కేసుల్ని విచారిస్తున్న ధర్మాసనం నుంచి సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ కేవీ విశ్వనాథన్ తప్పుకున్నారు. ఓ కేసులో తాను లాయర్‌గా వాదించినట్లు ఆయన పేర్కొన్నారు. బొగ్గు స్కామ్‌పై కేసుల విచారణకు కొత్త ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. సుప్రీం ధర్మాసనంలో జస్టిస్ సంజయ్ కుమార్ కూడా ఉన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నుంచి జరిగే విచారణల కోసం కొత్త త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. బొగ్గు కుంభకోణాలపై హైకోర్టుల్లో విచారణ చేపట్టరాదు అని గతంలో సుప్రీం పేర్కొన్నది.

## ముంబయిలో భద్రతపై వారి వ్యాఖ్యలు సరికాదు: సీఎం ఫడ్నవీస్



**ముంబయి:** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటన సంచలనంగా మారింది. గతంలో ప్రముఖ నటుడు సల్మాన్ ఖాన్ నివాసంపై కాల్పులు.. ప్రస్తుతం సైఫ్‌పై దాడి జరగడాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. "ఇంత సురక్షిత ప్రదేశంలో ఉంటున్నా ప్రముఖ నటుడిపై దాడి జరగడం ఆందోళనకరం. గతంలోనూ సల్మాన్ ఖాన్ నివాసంపై కాల్పులు జరిగాయి. ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీను హత్య చేశారు. ముంబయి నగరంసురక్షితం కాదు. సైఫ్ అలీఖాన్ వంటి సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి" అంటూ కొందరు ప్రతిపక్ష నేతలు, సినీ ప్రముఖులు ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన సీఎం దేవేంద్ర ఫడణవీస్ మండిపడ్డారు. "దేశంలోని అన్ని మెగాసిటీల్లో కెల్లా ముంబయి సురక్షితమైనది. అప్పుడప్పుడు కొన్ని సంఘటనలు జరుగుతున్నాయనేది వాస్తవమే. వాటిని తీవ్రంగా పరిగణించాలి. కానీ, ఒక్క సంఘటనను ఆధారంగా చేసుకుని ముంబయి సురక్షితమైన ప్రాంతం కాదని ప్రచారం చేయడం సమంజసం కాదు. ఇది ముంబయి ప్రతిష్ఠను దిగజార్చేందుకు చేస్తున్నా ప్రయత్నమే. నగరాన్ని మరింత సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది" అని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కాగా.. గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో సైఫ్ అలీఖాన్‌పై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఆయనకు వెన్నెముక, మెడ, ఎడమ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. లీలావతి ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న సైఫ్.. ప్రస్తుతం కోలుకుంటున్నారు. నటుడి ఇంట్లోకి వచ్చి ఈ ఘటనకు పాల్పడిన నిందితుడిని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## కశ్మీర్ కొండల్లో 'మిస్టరీ' మరణాలు..



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీని అంతుచిక్కని మరణాలు వెంటాడుతున్నాయి. జిల్లాలోని బుధాల్ గ్రామంలో గడిచిన నెలన్నర వ్యవధిలో అనుమానాస్పద రీతిలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 15కు చేరుకుంది. మరో చిన్నారి పరిస్థితి విషమంగా ఉంది. అయితే, ఈ మరణాలకు బ్యాక్టీరియా లేదా వైరస్ కారక సాంక్రమిక వ్యాధులు కారణం కాదని ప్రాథమికంగా తేలినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఇక్కడి పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పిన ప్రభుత్వం .. దర్యాప్తు కోసం 11 మందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది.

### సహపంక్తి భోజనంతో..

రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో గత డిసెంబర్ 7న సహపంక్తి భోజనం నిర్వహించారు. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఇక్కడ భోజనం చేసిన అనంతరం అస్వస్థతకు గురికాగా.. వారిలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 12న మరో కార్యక్రమంలో విందు ఆరగించిన మరో కుటుంబంలోని తొమ్మిది మంది అనారోగ్యం బారిన పడ్డారు. అందులో ముగ్గురు చనిపోయారు. జనవరి 12న మూడో ఘటన చోటుచేసుకుంది. ఓ కుటుంబంలోని పది మంది తీవ్ర అస్వస్థతకు గురికాగా.. ఆరుగురు చిన్నారులే. వీరిలో బుధవారం రాత్రి ఓ పదేళ్ల బాలిక చనిపోగా.. 15ఏళ్ల అబ్బాయి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇలా గడిచిన నెలన్నర వ్యవధిలోనే మొత్తంగా 15 మంది చనిపోవడం ఆ గ్రామంలో భయాందోళనలకు కారణమైంది.

### వైరస్, బ్యాక్టీరియా కాదు..

ఈ అంతుచిక్కని మరణాలకు గల కారణాలను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ముమ్మర ప్రయత్నాలు చేసింది. బాధితుల నుంచి నమూనాలను సేకరించి దేశవ్యాప్తంగా ఉన్న అత్యున్నత ల్యాబ్‌లకు పంపించింది. ఎన్ఐవీ (పుణె), ఎన్‌సీడీసీ (దిల్లీ), ఎన్ఐటీఆర్ (లఖ్‌నవూ), డీఆర్‌డీఈ (గ్వాలియర్)తోపాటు చండీగఢ్, జమ్మూలలో ఉన్న పరిశోధక ల్యాబ్‌లలో పరీక్షించినప్పటికీ వైరస్ లేదా బ్యాక్టీరియా కారకాలు లేవని తేలింది. ఐఐటీఆర్ (టాక్సికాలజీ రీసెర్చ్) నిర్వహించిన విశ్లేషణలో మాత్రం ఆ నమూనాల్లో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు గుర్తించింది. దీంతో మరింత అప్రమత్తమైన ప్రభుత్వం.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని వివిధ శాఖలను ఆదేశించింది.

తొలి ఘటన వెలుగు చూసిన మరుసటి రోజే అక్కడి ఆహార, నీటి నమూనాలను సేకరించేందుకు వైద్య బృందాన్ని రంగంలోకి దింపినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. సీనియర్ వైద్యులు, పరిశోధకులు తాజా పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపింది. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన చర్యలన్నీ తీసుకుంటోందని జమ్మూ కశ్మీర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సకీనా ఇటూ పేర్కొన్నారు.

## ఒబామా దంపతులు విడాకులు తీసుకోనున్నారా..?

**వాషింగ్టన్:** అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబా మా మిచెల్ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉంటా రు. ఎంత బిజీగా ఉన్నా.. కుటుంబ జీవితానికీ సమ ప్రాధాన్యమిస్తూ మోస్ట్ పాపులర్ కపుల్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. కాగా బరాక్ ఒబామా, ఆయన భార్య మిచెల్ ఒబామా త్వరలో విడాకులు తీసుకోనున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఒబామా హాజరుకానుండగా ఆయన సతీమణి, మాజీ ప్రథమ మహిళ మిచెల్ ఒబామా దూరంగా ఉంటారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈక్రమంలో ఒబామా దంపతుల మధ్య మనస్పర్థలు ఉన్నాయని.. అందువల్లే ఈ కార్యక్రమానికి మిచెల్ హాజరు కావడంలేదని ఊహాగానాలు జోరందుకున్నాయి. ఇటీవల జరిగిన అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ అంత్యక్రియల కార్యక్రమానికి కూడా మిచెల్ హాజరుకాకపోవడంతో ఒబామా దంపతులకు విడాకులు ఖాయమైనట్లు సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తిస్తున్నాయి. కాగా పలువురు నెటిజన్లు ఈ ఊహాగానాలను వ్యతిరేకిస్తున్నారు. 2000 సంవత్సరంలోనే మిచెల్.. బరాక్ ఒబామాకు విడాకులు ఇవ్వాలని అనుకున్నట్లు 2012లో విడుదలైన ఓ పుస్తకంలో పేర్కొన్నారు. 1992లో వివాహబంధంతో ఒక్కటైన ఒబామా దంపతులకు సాషా, మలియా అనే ఇద్దరు కుమారెలు ఉన్నారు. 2009లో బరాక్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. కాగా తమ వైవాహిక బంధంలో చిన్న చిన్న మనస్పర్థలు ఎదురయ్యాయని, వాటిని అధిగమించేందుకు తాము కౌన్సెలింగ్ తీసుకున్నట్లు ఆ మధ్య మిచెల్ ఓ ఇంటర్వ్యూలోనూ చెప్పారు.

## రేషన్ స్కామ్‌లో మాజీ మంత్రికి బెయిల్

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి జ్యోతిప్రియా మాలిక్‌కు కోల్‌కతాలో మనీల్యాండరింగ్ కోర్టు బెయిల్ మంజూరీ చేసింది. ప్రజాపంపిణీ స్కీమ్‌లో జరిగిన స్కామ్‌లో 14 నెలలుగా మాలిక్ జైలుశిక్ష అనుభవించారు. 50 లక్షల వ్యక్తిగత పూచీకత్తు, ఇద్దరు 25వేల బాండ్‌పై సాక్షి సంతకాలు చేసిన తర్వాత బెయిల్ మంజూరీ చేశారు. 2023 అక్టోబర్ 27వ తేదీన మాలిక్‌ను ఈడీ అరెస్టు చేసింది. రేషన్ షాపులకు పంపిన ఆహారధాన్యాలను.. అక్రమమార్గంలో దారి మళ్లించి, వాటిని మార్కెట్‌లో అమ్ముకున్నట్లు మాజీ మంత్రి మాలిక్‌పై ఆరోపణలు ఉన్నాయి. 2023, డిసెంబర్ 12వ తేదీన మాలిక్‌పై ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణకు సహకరించాలని మాలిక్‌కు కోర్టు చెప్పింది. ప్రతి రోజు కోర్టుకు హాజరుకావాలని పేర్కొన్నది. మొబైల్ నెంబర్ ఇవ్వాలని, పాస్‌పోర్టును సరెండర్ చేయాలని ఆదేశించింది. సాక్ష్యులను ప్రభావితం చేయరాదు అని పీఎంఎల్‌ఏ కోర్టు హెచ్చరించింది. ఆహార, సరఫరాల శాఖకు 2011 నుంచి 2021 మధ్య మాలిక్ మంత్రిగా చేశారు.

# రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం: సీఎం చంద్రబాబు

**విశ్వంభర, అమరావతి:** 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ.2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబుఅన్నారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు.

"ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి. గత ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు.సంపద సృష్టిస్తాం.. ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. అందుకే తెలంగాణకు హైదరాబాద్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్‌వే ద్వారా ఎన్‌పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో పరిహారం అందించేందుకు బాధితుల ఇళ్లు, బ్యాంకు ఖాతాల విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇంటికి జియో ట్యాగ్, ఎన్‌పీ ఖాతాతో ఇబ్బందులు అధిగమించవచ్చు"

## వెల్త్, హెల్త్, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం..

"ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్త్, హెల్త్, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం. గతంలో నేను చెప్పింది.. ఇప్పుడు జరిగేది ప్రజలకు వివరించాం. ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకెళ్తున్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ ఇచ్చారు. వికసిత్ భారత్‌కు కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. పది సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం లక్ష్యం. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి నిరంతరం శ్రమించాలి. పేదలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి కార్యక్రమం చేపట్టాలి. ధనికులు తమ శక్తి సామర్థ్యాల మేరకు కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటికే సంపద సృష్టిలో పీ-3(పబ్లిక్-ప్రైవేట్- పార్టనర్‌షిప్) గేమ్‌ఛేంజర్‌గా నిలిచింది. అందుకే పీ-4 విధానం తీసుకొచ్చాం. ప్రజలను ఆర్థికంగా పైకి తేవడానికి పీ-4 విధానం (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్- పార్టనర్‌షిప్) గేమ్ ఛేంజర్ కానుంది. "

## ఈసారి వృద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా..

"గతేడాదితో పోలిస్తే ఈసారి 4.03 శాతం వృద్ధి సాధించాం.



ఈసారి వృద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం. రాష్ట్ర వనరులు, ఎఫ్‌ఆర్‌బీఎం ద్వారా రూ.3.23లక్షల కోట్లు ఖర్చు పెట్టొచ్చు. 15శాతం వృద్ధితో వచ్చే ఏడాదికి జీఎస్‌డీపీ 18.47లక్షల కోట్లుగా ఉంటుంది. రూ.64,600 కోట్ల ఎఫ్‌ఆర్‌బీఎంకు అవకాశం వస్తుంది. దీని వల్ల రాష్ట్రానికి రూ.1,20,056 కోట్ల ఆదాయం వస్తుంది. ఇదే విధంగా వృద్ధి సాధిస్తే ఏడాదికి అదనంగా రూ.20,645 కోట్లు వస్తుంది" అని సీఎం వివరించారు.

## ఆమె డాక్టర్ కాదు.. రోగులను నిలువు దోపిడి చేయడమే పని.. చివరకు ఏమైందంటే?




**విశ్వంభర, అమరావతి :** రోగుల ప్రాణాలను కాపాడే వారిని వైద్యో నారాయణ హరీ అంటారు. కాని ఓ కిలాడీ నకిలీ డాక్టర్ అవతారమెత్తి రోగుల వద్ద ఉన్ననగదు, బంగారు ఆభరణాలను చోరీ చేయడం వృత్తిగా ఎంచుకొని చివరకు కటకటాలపాలై ఊచలు లెక్కబెడుతుంది. తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో జరిగిన ఘటన వివరాలు తెలుసుకుందాం.

వైఎస్సార్‌జిల్లా వల్లూరుకు చెందిన శ్రీవాణి అనే యువతి అనస్తీషియా టెక్నీషియన్ అంటూ రోగులను నమ్మించి మోసాలకు పాల్పడుతుంది. రెండు రోజుల క్రితం వెస్లీ అనే మహిళ గాయాలతో రుయా ఆస్పత్రికి వచ్చింది. ఆమెను పరిచయం చేసుకున్న నకిలీ డాక్టర్ స్కానింగ్ కోసం థియేటర్‌లోకి తీసుకెళ్లి ఒంటిపై ఉన్న నగలు తీసేయాలని సూచించగా ఆమె ఒంటిపై ఉన్న రెండు బంగారు చైన్లు, రెండు బంగారు గాజులు తీసి యువతి చేతికి ఇచ్చి బయట ఉన్న తన భర్తకు ఇవ్వాలని కోరింది.

అయితే ఇక్కడే నకిలీ డాక్టర్ చేతివాటం ప్రదర్శించి బంగారు గొలుసును తన బ్యాగులో వేసుకుని మిగిలిన వస్తువులను వెస్లీ భర్త చేతికి ఇచ్చింది. తన భార్యపై మరో చైన్ ఉండాలని భర్త విక్టరీ నిలదీయడంతో తనకేమి తెలియదంటూ ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయింది.స్కానింగ్ నుంచి బయటకు వచ్చిన వెస్లీ నగలు చూసి అం దులో ఒక చైన్ లేకపోవడాన్ని గమనించి సెక్యూరిటీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టి పట్టుకున్నారు.ఆమె బ్యాగులో ఉన్న బంగారు చైన్‌ను గుర్తించి పోలీసులకు అప్పగించారు.

## అందుబాటులోకి 70.25 మెట్రిక్ టన్నుల యూరియా

**విశ్వంభర, తాళ్లపూడి:** తాళ్లపూడి మండలంలోని మూడు సొసైటీలకు 70.25 మెట్రిక్ టన్నుల యూరియా గురువారం వచ్చిందని ఏవో రుచిత తెలిపారు. మండలంలో ఎక్కడా యూరియా కొరత లేదన్నారు. అధిక మోతాదులో యూరియా వినియోగిసే తెగుళ్లు సోకి దిగుబడి తగ్గే అవకాశముందని తెలిపారు. సమపాళ్లలో వాడాలని సూచించారు. తాడిపూడి సొసైటీ, గజ్జరం డీసీఎంఎస్‌కు 50, రాగోలపల్లి సొసైటీకి 20.25మెట్రిక్ టన్నులు యూరియాఉందన్నారు. మిగిలిన వాటిలో కూడా యూరియా వస్తోందన్నారు. రైతులు ఇబ్బందులు పడనవసరం లేదన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

విశ్వంభర, గురుద్వారా: ఆర్థిక ఇబ్బందులూ తాళలేక భీమిలి ఎమ్మార్వో కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న ముస్తఫా బుధవారం పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. సీతమ్మధార ఆర్ అండ్ బీ క్వార్టర్స్‌లో భార్య ఇద్దరు పిల్లలతో నివాసముంటున్నాడు. మద్యానికి బానిసై అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక బుధవారం పురుగుల మందు తాగి బలవన్మరణానికిపాల్పడ్డాడు.ద్వారక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇస్రో ఘనతపై శాస్త్రవేత్తలను అభినందించిన వైఎస్ జగన్



విశ్వంభర, అమరావతి : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘనత సాధించడం పట్ల వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇస్రోకు అభినందనలు తెలిపారు. ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టిన విషయం తెలిసిందే.ఈ మిషన్‌లో భాగంగా శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపించారు. ఈ శాటిలైట్లను విజయవంతంగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం ఉపగ్రహాలను రోదసిలో డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ ట్విటర్ వేదిక ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలో ఉపగ్రహాలను విజయవంతంగా డాకింగ్ చేయడం అద్భుతమైన మైలురాయని కొనియాడారు. ఈ విజయం రాబోయే సంవత్సరాల్లో భారతదేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష కార్యకలాపాలకు కీలకమైన ముందడుగు వేస్తుందని ఆకాంక్షించారు.

# తిరుపతి నుంచి వెళ్లిపోవాలని మంచు మనోజ్‌కు పోలీసుల వార్నింగ్



**విశ్వంభర, అమరావతి :** ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్‌బాబు ఫ్యామిలీలో వివాదాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. నిన్న తిరుపతిలోని మోహన్‌బాబుకు చెందిన వర్సిటీకి మంచు మనోజ్ రావడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. చివరకు పోలీసులు జరిపిన చర్చలతో మంచు మనోజ్ తన తాత, నాయనమ్మ సమాధుల వద్ద నివాళి అర్పించి వెళ్లిపోవడంతో పరిస్థితి సద్దు మణిగింది.అయితే తనపై, తన భార్య మౌనికపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడులకు పాల్పడ్డారంటూ చంద్రగిరి పోలీసు స్టేషన్‌లో మంచు మనోజ్ గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మనోజ్‌కు పోలీసులు పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల దృష్ట్యా తిరుపతి నుంచి వెళ్లిపోవాలని తెలిపారు.అనంతరం ఆయన పోలీసు స్టేషన్ ఎదుట మీడియాతో మాట్లాడుతూ ఎవరితో గొడవ పెట్టడానికి రాలేదని, సంక్రాంతి పండుగను కూతురుతో కలిసి జరుపుకుందామని వచ్చానని తెలిపారు. అయితే రెండు రోజుల పాటు తనను పండుగను జరుపుకోకుండా ఆటంకాలుసృష్టించారని మీడియాకు వివరించారు. తాను తిరుపతికి వస్తున్న సందర్భంగా తన అభిమానులు ఏర్పాటుచేసిన బ్యానర్లను చించివేయడం, అభిమానులను బెదిరించడం సరికాదని అన్నారు. ఫ్యాన్స్‌ను బెదిరించకుండా ఉంటే సైలెంట్‌గా ఉండేవాడినని తెలిపారు. తన కుటుంబ విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబుతో గాని, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే నానికి వివరించ లేదని, సహాయం చేయాలని కూడా ఎవరినీ అడగలేదని వెల్లడించారు.

# మహా కుంభమేళాలో శ్రీవారికి వైభవంగా స్నపన తిరుమంజనం, చక్రస్నానం



**విశ్వంభర, తిరుమల:** ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన మహా కుంభ మేళాలో ప్రయాగ్ రాజ్ లోని దశాశ్వమేధ ఘాట్ వద్ద గురువారం స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని తితిదే ఘనంగా నిర్వహించింది. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చకుల బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శ్రీనివాసస్వామివారికి స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని పవిత్ర గంగా నది ఒడ్డున కన్నుల పండువగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి సుగంధ ద్రవ్యాలతో నిర్వహించిన స్నపన తిరుమంజనం స్థానిక భక్తులను భక్తి పారవశ్యానికిలోను చేసింది. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ సూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, పురుష సూక్తం, నారాయణసూక్తం, మొదలైన పంచ సూక్తాలను అర్చకులు వల్లించారు. అభిషేకానంతరం తులసి మాలలతో ఉత్సవ మూర్తులను అలంకరించారు. సహస్ర ధారాపాత్రతోఅభిషేక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదనంతరం శ్రీ చక్రతాళ్వార్‌నుమంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ గంగా నదిలోకి తీసుకువెళ్లారు. అక్కడ శ్రీ చక్రతాళ్వార్ కు ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించి చక్రస్నాన మహోత్సవాన్ని నిర్వహించారు.

## బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం



**విశ్వంభర, అమరావతి:** రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ దివస్ బృందంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమావేశమయ్యారు. సంవిధాన్ గౌరవ దివస్ కార్యాచరణకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, అండమాన్ నికోబార్ రాష్ట్రాల ఇన్‌ఛార్జ్ ఎన్. మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంవిధాన్ కార్యక్రమం క్షేత్ర స్థాయిలోకి తీసుకుని వెళ్ళేందుకు పురందేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమ రూప కల్పన చేశారు.

## రహదారి భద్రతా మహోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ




విశ్వంభర, చిత్తూరు: చిత్తూరు జిల్లా సచివాలయంలోని సమా వేశపు మందిరం నందు ఈనెల 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు రవాణా శాఖ నిర్వహించనున్న 36వ జాతీయ రహదారి భద్రతా మహోత్సవాల కరపత్రాలు, బ్యానర్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, హాజరైన వివిధ శాఖల అధికారులు ఆవిష్కరించారు.

## ఆటో, ద్విచక్రవాహనం ఢీ.. ఐదుగురికి గాయాలు

విశ్వంభర, తాళ్లరేవు: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి.మల్లవరం 216 జాతీయరహదారిపై గురువారం తెల్లవారుజామున ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. వైద్యంకోసం రెండు 108 వాహనాల్లో కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు.

## కొల్లేరు సరస్సు సరిహద్దుల వ్యవహారం.. సుప్రీంకోర్టులో విచారణ



**ఢిల్లీ:** కొల్లేరు సరస్సు సరిహద్దుల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత ఏడాది డిసెంబర్‌లో విచారణ తరువాత చేపట్టిన కార్యాచరణను ఏపీ రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చింది. సరిహద్దులను వచ్చే మూడు నెలల్లో ఖరారు చేయనున్నట్లు కోర్టుకు చెప్పింది. గత ఏడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు సుమారు 5వేల ఎకరాల్లో ఆక్రమణలు తొలగించినట్లు పేర్కొంది. మిగిలిన ఆక్రమణలు కూడా తొలగించే పనిలో ఉన్నట్లు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్‌ని పరిశీలించిన సుప్రీంకోర్టు.. తదుపరి నివేదిక దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం మార్చి 19కి వాయిదా వేసింది. అప్పటి లోపు మిగిలిన వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ప్రకాశం జిల్లాలో విషాదం.. సముద్రంలో ఆరుగురు గల్లంతు



**విశ్వంభర, సింగరాయకొండ:** ప్రకాశం జిల్లా సింగరాయకొండలో విషాదం చోటుచేసుకుంది. సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లిన ఆరుగురు గల్లంతయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న మెరైన్ పోలీసులు.. స్థానిక మత్స్యకారుల సాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చేపట్టారు. ఇద్దరు బాలికలు, యువకుడి మృతదేహాలు లభ్యం కావడంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులు పొన్నలూరు మండలం శివన్నపాలెంకు చెందిన నోసిన జెస్సిక (15), నోసిన మాధవ (25), కందుకూరు మండలం కొల్లగుంట గ్రామానికి చెందిన యామిని (16)గా గుర్తించారు. గల్లంతైన మరో ముగ్గురి కోసం గాలింపు కొనసాగుతోంది.

## ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీ.. సౌకర్యాల లేమిపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం



**విశ్వంభర, ఏలూరు:** మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో సౌకర్యాలు, సేవలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య కళాశాల స్థాయిలో సౌకర్యాలు లేవని అసహనం వ్యక్తం చేశారు. రోగులను తీసుకెళ్లేందుకు వీల్‌ఛైర్లు కూడా లేకపోవడం దారుణమన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. శౌచాలయాల నిర్వహణ దారుణంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చేపట్టిన అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని.. లేని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రకాశం జిల్లాలో విషాదం.. సముద్ర స్నానానికి వెళ్లి ముగ్గురు మృతి



విశ్వంభర, సింగరాయకొండ: ప్రకాశం జిల్లా సింగరాయకొండలో విషాదం చోటుచేసుకుంది. సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లిన ఆరుగురు గల్లంతయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న మెరైన్ పోలీసులు.. స్థానిక మత్స్యకారుల సాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చేపట్టి ఇద్దరిని రక్షించారు. మరో ఇద్దరు బాలికలు, యువకుడి మృతదేహాలు లభ్యం కావడంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులు పొన్నలూరు మండలం శివన్నపాలెంకు చెందిన నోసిన జెస్సిక (15), నోసిన మాధవ (25), కందుకూరు మండలం కొల్లగుంట గ్రామానికి చెందిన యామిని (16)గా గుర్తించారు. గల్లంతైన మరో వ్యక్తి కోసం గాలింపు కొనసాగుతోంది.బీచ్‌లో ముగ్గురు మృతి చెందడంపై మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరితో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని.. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బీచ్‌ల వద్ద ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



సౌరాష్ట్రతో రంజీ మ్యాచ్..

# ఢిల్లీ సారథిగా రిషభ్ పంత్!

**ఢిల్లీ:** జనవరి 23 నుంచి గ్రూప్ స్టేజ్ రంజీ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోన్న స్టార్ క్రికెటర్లు ఈసారి భాగమవుతున్నారనే వార్తలతో మరింత ప్రత్యేకంగా మారింది. రిషభ్ పంత్, యశస్వి జైస్వాల్, గిల్, నితీశ్.. ఇలా యువ క్రికెటర్లు బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. తాజాగా దిల్లీ క్రికెట్ సంఘం నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. రంజీ ట్రోఫీలో సౌరాష్ట్రతో మ్యాచ్‌కు రిషభ్ పంత్ నాయకత్వం వహిస్తాడని దిల్లీ క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. తమ స్క్వాడ్‌ను జనవరి 17న ప్రకటిస్తామని తెలిపాయి. చివరిసారిగా 2017/18 సీజన్‌లో విదర్భతో జరిగిన మ్యాచ్‌లో రిషభ్ పంత్ ఆడాడు. ''సెలక్షన్ మీటింగ్ శుక్రవారం మధ్యాహ్నం జరగనుంది. రిషభ్ పంత్ జట్టు పగ్గాలను చేపట్టే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. అయితే, అతడు ఆడతాడని మేం భావిస్తున్నాం'' అని డీడీసీఏ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఇప్పటికే ప్రాబబుల్స్‌లో చోటు కల్పించిన విరాట్ కోహ్లీ ఆడతాడా? లేదా? అనేది శుక్రవారం తేలిపోనుంది.

**రోహిత్ కూడా స్పందించలేదా?**

మరోవైపు ముంబయి తరపున రంజీ బరిలోకి దిగేందుకు భారత కెప్టెన్ రోహిత్ సిద్ధంగా ఉన్నాడని తొలుత వార్తలు వచ్చాయి. కానీ, ఇప్పటి వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని ముంబయి క్రికెట్ సంఘం పేర్కొనడం ఇప్పుడు కొత్త చర్చకు తెరదీసింది. తమ జట్టును జనవరి 20న ప్రకటిస్తామని ముంబయి క్రికెట్ సంఘం వెల్లడించింది. ఆ సమయానికి రోహిత్ తన అభిప్రాయాన్ని చెబుతాడని ఆశిస్తున్నట్లు తెలిపింది. బీసీసీఐ (BCCI) మాత్రం ప్రతి ఒక్కరూ దేశవాళీ క్రికెట్ ఆడాలని గట్టిగా చెబుతోంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ, రోహిత్ తమ సంసిద్ధతను తెలియజేయకపోతే భవిష్యత్తులో బోర్డు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఆసీస్ పర్యటనలో ఘోర పరాభవం నేపథ్యంతోపాటు వచ్చే నెలలో ఛాంపియన్స్ ట్రోఫీ ఉండటంతో ఫామ్ అందుకోవడానికి దేశవాళీ క్రికెట్‌ను వినియోగించుకోవాలని మాజీలూ సూచించారు.

# టీమ్‌ఇండియాలో మళ్లీ యో యో టెస్టు!

**ముంబయి:** భారత జట్టులో ఒకప్పుడు యో యో టెస్టుతో ఆటగాళ్ల ఫిట్‌నెస్ స్థాయిని నిర్ధరించేవారు. విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఈ పద్ధతిని క్రమంతప్పకుండా పాటించారు. అయితే, కఠినమైన పరీక్షతో ప్లేయర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనే వ్యాఖ్యలు రావడంతో బీసీసీఐ దానిని పక్కన పెట్టేసింది. క్రికెటర్ల ఫిట్‌నెస్ ఇప్పుడు అత్యంత కీలకంగా మారడంతో ఆ రూల్‌ను మళ్లీ ప్రవేశపెట్టాలని బీసీసీఐ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో ఘోర పరాభవంతో ఇప్పటికే పలు మార్పులకు శ్రీకారం చుట్టిన బీసీసీఐ.. ఆటగాళ్ల ఫిట్‌నెస్ విషయంలోనూ కఠినంగా వ్యవహరించనుంది. స్క్వాడ్‌ను ప్రకటించే సమయంలో ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను కొలిచేందుకు 'యో యో' టెస్టు నిర్వహించాలని వైద్యబృందం నుంచి సూచనలు వచ్చాయని వార్తలు వస్తున్నాయి. ''ఇప్పటివరకు క్రికెటర్లు ఎక్కువ మ్యాచ్‌లు ఆడుతూ ఉండటం వల్ల బోర్డు ఉదాసీనంగా వ్యవహరించింది. ఇప్పుడు గాయాలు కావడం కూడా ఇబ్బందికి గురి చేసే అంశంగా మారింది. ఫిట్‌నెస్ విషయాన్ని కొందరు తేలిగ్గా తీసుకుంటున్నారు. అందుకే, ఫిట్‌నెస్ స్థాయిని నిర్దేశించేందుకు అవసరమైన టెస్టును మళ్లీ తీసుకురావాలని భావిస్తోంది'' అని బీసీసీఐ క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఫామ్ విషయంలో ఇప్పటికే దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన సంగతి తెలిసిందే. సరైన కారణాలతో అనుమతి తీసుకున్న క్రికెటర్లు మినహా.. మిగిలిన ఆటగాళ్లు డొమిస్టిక్ క్రికెట్ ఆడాల్సిందే.

**అదనంగా బ్యాటింగ్ కోచ్‌ను కూడా..**

ఆస్ట్రేలియాతో సిరీస్‌లో భారత సీనియర్ ప్లేయర్లు రోహిత్, విరాట్ కోహ్లీ దారుణంగా విఫలమయ్యారు. ఈక్రమంలో కోచ్ గంభీర్ బృందంలో అదనంగా మరో బ్యాటింగ్ కోచ్‌ను తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోందని సమాచారం. అయితే, ఈ ఇది ప్రపోజల్ స్థాయిలోనే ఉందని.. ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్రీలంకతో వన్డే సిరీస్, కివీస్, ఆసీస్ జట్లతో టెస్టు సిరీస్‌లను భారత్ కోల్పోయింది. బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా రాణించినా.. మిగతా బౌలర్ల నుంచి పెద్దగా సహకారం దక్కలేదు. మరోవైపు బ్యాటింగ్ విభాగం తీవ్రంగా నిరాశ పరుస్తోంది. దీంతో పలు మార్పులు చేయాలని బోర్డు భావిస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి.

భారత క్రికెట్లో 'స్మిత్' ప్రయోగం..

# టెస్టు సారథిగా యశస్వి జైస్వాల్!



**ముంబయి:** ఆస్ట్రేలియా సిరీస్‌తోనే రోహిత్ శర్మ టెస్టు కెరీర్ కూడా ముగుస్తుందని జోరుగా ప్రచారం జరిగింది. కానీ భారత కెప్టెన్ అక్కడ రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించలేదు. మరి కొంతకాలం టెస్టుల్లో కొనసాగుతానని తేల్చాడు. కానీ టెస్టు కెరీర్‌ను రోహిత్ మరీ ఎక్కువ కాలం సాగదీసే అవకాశాలైతే కనిపించడం లేదు. 38వ పడికి చేరువ అవుతున్న రోహిత్.. ఈ ఏడాది ఏదో ఒక సమయంలో టెస్టులకు గుడ్‌బై చెప్పడం ఖాయం. అతడి వారసుడు ఎవరవుతారన్న ప్రశ్నకు కొత్తగా వినిపిస్తున్న సమాధానం.. యశస్వి జైస్వాల్ . ఈ యువ ఓపెనర్‌ను కెప్టెన్‌ను చేసే విషయంలో బీసీసీఐ 'స్మిత్' ప్రయోగాన్ని అనుసరించనున్నట్లుగా కనిపిస్తోంది.

రోహిత్ తర్వాత టెస్టు కెప్టెన్ ఎవరు అనే ప్రశ్నకు నెల ముందు జస్‌ప్రీత్ బుమ్రా పేరే ప్రధానంగా వినిపించింది. అతను ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ అందుబాటులో లేని తొలి మ్యాచ్‌కు నాయకత్వం వహించి జట్టుకు ఘనవిజయాన్నందించాడు. సారథిగా తనేంటో రుజువు చేసుకున్నాడు. అతను జట్టుకు వైస్ కెప్టెన్ కూడా. కానీ బుమ్రాను కొన్నేళ్ల నుంచి ఫిట్‌నెస్ సమస్యలు వెంటాడుతున్నాయి. మధ్యలో ఏడాదిన్నర పాటు జట్టుకు దూరమయ్యాడు. పునరాగమనం తర్వాత కూడా ఎక్కువ పని భారాన్ని తీసుకునే స్థితిలో లేడు.

ఆస్ట్రేలియా సిరీస్‌లో వరుసగా అయిదు మ్యాచ్‌లు ఆడేసరికి వెన్నుగాయం తిరగబెట్టింది. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యే స్థితిలో ఉన్నాడు. బుమ్రా వయసిప్పుడు 31 ఏళ్లు. ఈ వయసులో, ఈ ఫిట్‌నెస్‌తో కెరీర్‌ను ఎంతమేర పొడిగించుకోగలడనే అనుమానాలున్నాయి. ఈ నేపథ్యంలో కెప్టెన్‌గా వేరే ప్రత్యామ్నాయాలు చూడాల్సి వస్తోంది. ఆస్ట్రేలియా సిరీస్‌పై జరిగిన సమీక్ష సమావేశంలో బుమ్రానే కెప్టెన్‌ను చేసే విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని వార్తలు వచ్చాయి. మరి రోహిత్ వారసుడెవరు అనే ప్రశ్నకు కోచ్ గౌతమ్ గంభీర్ సూచించిన పేరు.. యశస్విదేనట.

చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాత్రం రిషబ్ పంత్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే రిషబ్ బ్యాటింగ్ ఎలా ఉంటుందో తెలిసిందే. మరీ దూకుడుగా ఆడతాడు. బాధ్యతారాహిత్యంగా షాట్లు ఆడతాడనే విమర్శలున్నాయి. కెప్టెన్ అయ్యాక ఇలా ఆడితే కష్టం. అలా అని కెప్టెన్సీ కోసం శైలి మార్చుకున్నా ఇబ్బందే. టెస్టు జట్టులో సారథిగా ఎంపిక కాగల నైపుణ్యం, నిలకడ ఉన్న ఆటగాళ్లు ఇంకెవరూ కనిపించరు! ఈ నేపథ్యంలో జైస్వాలే సరైన ఎంపిక అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

క్లార్క్ రిటైరవ్వకముందే అతను అందుబాటులో లేనపుడు కొన్ని మ్యాచ్‌లకు తాత్కాలిక సారథిగా వ్యవహరించి సత్తా చాటుకున్న అతను.. తర్వాత పూర్తి స్థాయి కెప్టెన్ అయ్యాడు. స్మిత్ సారథ్యంలో ఆస్ట్రేలియా 38 టెస్టులాడి 21 విజయాలు సాధించింది. ఆ సమయంలో బ్యాటర్‌గా కూడా స్టీవ్ గొప్ప ప్రదర్శన చేశాడు. 66.67 సగటుతో 3867 పరుగులు చేశాడు. అందులో 15 శతకాలుండడం విశేషం. స్మిత్ ఇంకా చాన్నాళ్లు కెప్టెన్‌గా కొనసాగేవాడు కానీ.. 2018 బాల్ టాంపరింగ్ కుంభకోణం అతడి కెప్టెన్సీకి ఎసరు తెచ్చింది.

ఇక భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సైతం 25 ఏళ్లకే కెప్టెన్ అయ్యాడు. కానీ అప్పటికే అతడికి చాలా అనుభవం వచ్చేసింది. నాలుగైదేళ్లు అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు. 30కి పైగా టెస్టుల తర్వాతే సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. తనతో పోలిస్తే యశస్వి వయసు తక్కువ. అనుభవమూ తక్కువే. కెప్టెన్సీ అందుకునే సమయానికే కోహ్లి సూపర్ స్టార్. కానీ యశస్వి వర్ధమాన ఆటగాడు. అయితే అతడి ఏకాగ్రత, పట్టుదల ఎలాంటిదో ఇప్పటికే అభిమానులు చూశారు. ఎన్నో కష్టాలకు ఓర్చి అతను అంతర్జాతీయ క్రికెటర్‌గా ఎదిగాడు. జట్టులోకి వచ్చాక అతడికి ఆట తప్ప ఇంకే ధ్యాస ఉన్నట్లు కనిపించలేదు. నిలకడగా రాణిస్తూ మూడు ఫార్మాట్లలో కీలక ఆటగాడిగా ఎదుగుతున్నాడు. టెస్టులకు అవసరమైన ఓపిక ఉంది. కాబట్టి అతణ్ని కెప్టెన్‌ను చేస్తే గ్రేమ్ స్మిత్ తరహాలో బ్యాటర్‌గా, కెప్టెన్‌గా గొప్ప పేరు సంపాదించగలడనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి బీసీసీఐ అతడికే ఓటేస్తుందేమో చూడాలి.

## ఆ ఇద్దరే ఉదాహరణ..

ప్రస్తుతం యశస్వి జైస్వాల్ వయసు 23 ఏళ్లు మాత్రమే. అతను ఇప్పటిదాకా 19 టెస్టులే ఆడాడు. ఇంత తక్కువ అనుభవంతో, చిన్న వయసులో టెస్టు జట్టుకు కెప్టెన్ కావడమేంటి అనే ప్రశ్న తలెత్తడం ఖాయం. కానీ ఇలా తక్కువ వయసులో కెప్టెన్లు అయి గొప్పగా విజయవంతమైన ఆటగాళ్లున్నారు. దక్షిణాఫ్రికా దిగ్గజ ఆటగాడు గ్రేమ్ స్మిత్ ఈ విషయంలో స్ఫూర్తిగా నిలుస్తాడు. అతను 22 ఏళ్లకే కెప్టెన్ అయ్యాడు. 16 టెస్టుల అనుభవంతోనే అతణ్ని కెప్టెన్‌ను చేసేసింది క్రికెట్ దక్షిణాఫ్రికా. 2000 నాటి మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణంతో సఫారీ క్రికెట్ ఎలా కుదేలైందో తెలిసిందే. కెప్టెన్ హాన్సీ క్రానే అందులో చిక్కుకోవడంతో షాన్ పొలాక్‌తో రెండేళ్లు నెట్టుకొచ్చింది. అతడి స్థానంలో కొత్త కెప్టెన్‌ను నియమించాల్సిన స్థితిలో సరైన ప్రత్యామ్నాయం కనిపించలేదు. ఈ క్రమంలోనే స్మిత్ తెరపైకి వచ్చాడు. ఓపెనర్‌గా సత్తా చాటుకోవడంతో వయసు, అనుభవం చూడకుండా అతణ్ని సారథిని చేశారు. ఈ ప్రయోగం గొప్ప ఫలితాన్నిచ్చింది. స్మిత్ బ్యాటర్‌గా ఇంకా ఎదిగాడు. జట్టునూ గొప్పగా నడిపించాడు. టెస్టులు, వన్డేల్లో దక్షిణాఫ్రికాను బలమైన శక్తిగా తీర్చిదిద్దాడు. స్మిత్ ఏకంగా 109 టెస్టుల్లో జట్టుకు నాయకత్వం వహించి 53 మ్యాచ్‌ల్లో విజయాలందించాడు. చివరగా అతను నాయకత్వం వహించిన 12 విదేశీ సిరీస్‌ల్లో దక్షిణాఫ్రికా ఒక్కటీ ఓడిపోలేదు. మరోవైపు ఆస్ట్రేలియా సైతం 2015లో 25 ఏళ్ల స్టీవ్ స్మిత్‌ను సారథిని చేసి మంచి ఫలితాలు రాబట్టింది. మైకేల్ క్లార్క్ తర్వాత ఎవరనే ప్రశ్నకు తన అద్భుత బ్యాటింగ్ నైపుణ్యాలతో సమాధానంగా నిలిచాడు స్మిత్.

గంభీర్ బృందంలో చేరేందుకు

# ఆసక్తిగా ఉన్నా

## కెవిన్ పీటర్సన్



**ముంబయి:** భారత జట్టుకు కొత్త బ్యాటింగ్ కోచ్‌ను నియమించే దిశగా బీసీసీఐ అడుగులు వేస్తోందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీసుల్లో బ్యాటింగ్ విభాగం ఘోరంగా విఫలమైంది. ప్రత్యర్థి బౌలింగ్‌ను కాచుకోవడంలో సీనియర్లు రోహిత్, విరాట్ కోహ్లీ ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు అదనంగా బ్యాటింగ్ కోచ్‌ను నియమించాలని భావిస్తోందనే వార్తలు వచ్చాయి. వీటిపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ స్పందించాడు. టీమ్‌ఇండియాతో పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు వెల్లడించాడు. సోషల్ మీడియాలో ఓ పోస్టుకు స్పందిస్తూ ''నేను అందుబాటులో ఉన్నా' అనే అర్థంలో రిప్లయ్ ఇచ్చాడు. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన పీటర్సన్ ప్రస్తుతం వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు.

**అతడు సరిపోతాడా?**

భారత జట్టుతో కెవిన్ పీటర్సన్‌కు మంచి అనుబంధమే ఉంది. ఐపీఎల్‌లో ఆడిన పీటర్సన్ ప్రస్తుతం ఈ మెగా టోర్నీకి వ్యాఖ్యాతగానూ కొనసాగుతున్నాడు. కెరీర్‌లో ఇప్పటివరకు 104 టెస్టులు ఆడిన కెవిన్ 8వేలకుపైగా పరుగులు చేశాడు. ఇందులో 23సెంచరీలు ఉన్నాయి. 136 వన్డేలు ఆడిన అతడు 40.73 సగటుతో 4,440 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టీ20ల్లోనూ రాణించాడు. మొత్తం 37 మ్యాచ్‌లు ఆడిన కెవిన్ 1,176 పరుగులు చేశాడు. క్రికెట్‌లో మెరుగైన గణాంకాలు ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు కోచింగ్ అనుభవం లేకపోవడం మైనస్‌గా మారే అవకాశం లేకపోలేదు.

**ఇదీ గంభీర్ బృందం**

గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తనకు బాగా పరిచయం ఉన్న వారినే సహాయక సిబ్బందిగా పెట్టుకొన్నాడు. అసిస్టెంట్ కోచ్‌లుగా భారత మాజీ క్రికెటర్ అభిషేక్ నాయర్‌తోపాటు టెన్ డెస్చటేను ఎంచుకున్నాడు. బౌలింగ్ కోచ్‌గా ఉన్న మోర్నీ మోర్కెల్ దక్షిణాఫ్రికా మాజీ పేసర్. అతడు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు పని చేశాడు. ఐపీఎల్‌లో ఈ రెండుజట్లకు గంభీర్ మెంటార్‌గా వ్యవహరించాడు. స్వతహాగా బ్యాటర్ కావడంతో ప్రత్యేకంగా బ్యాటింగ్ కోచ్‌ను నియమించుకోలేదు. అతడికంటే ముందు కోచ్‌లుగా బాధ్యతలు నిర్వర్తించిన అనిల్ కుంబ్లే, రవిశాస్త్రి, రాహుల్ ద్రవిడ్ హయాంలో బ్యాటింగ్ కోచ్ కూడా జట్టుతోపాటు ఉండేవాడు. ఇప్పుడు మళ్లీ ఆ పదవిని భర్తీ చేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# టీమ్‌ఇండియాలో 'క్రమశిక్షణారాహిత్యం'

## అందుకే రూల్స్‌పై గంభీర్ పట్టుదల?



ముంబయి:ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని భారత్ 1-3 తేడాతో కోల్పోయింది. బ్యాటింగ్ విభాగం విఫలం కావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. దీంతో భారత జట్టులో సమూల మార్పులకు బీసీసీఐ శ్రీకారం చుట్టనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇప్పటివరకు కుటుంబసభ్యుల విషయంలో చూసీచూడనట్లుగా వ్యవహరించిన బోర్డు.. ఇకపై కఠినంగా వ్యవహరించనుంది. విదేశీ పర్యటనల్లో కుటుంబసభ్యులతో ఆటగాళ్లు వెచ్చించే సమయం.. ప్రయాణాల విషయంలో కఠినమైన నిబంధనలు అమలుచేయాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ మార్పులకు భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పట్టుబట్టినట్లు తెలుస్తోంది. గత వారం బీసీసీఐ సమీక్ష సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. ''గత రివ్యూ మీటింగ్‌లో గౌతమ్ గంభీర్ భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్ గురించి మాట్లాడాడు. క్రమశిక్షణ లేకపోవడం వంటి అంశాలను బోర్డు దృష్టికి తీసుకొచ్చాడు. అందుకే, బీసీసీఐ కొవిడ్ ముందున్న నిబంధనలను మళ్లీ అమలుచేయాలని భావిస్తోంది. కుటుంబసభ్యులను రెండు వారాల కంటే ఎక్కువ ఉండటానికి వీల్లేకుండా రూల్‌ను ప్రవేశపెట్టాలని చూస్తోంది. గంభీర్ ఈ విషయంలో పట్టుబట్టాడు. ఆటగాళ్లూ దీనికి అంగీకరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మరో భారత సీనియర్ ప్లేయర్ మ్యాచ్ ఫీజుల విషయంలో ఓ సూచన చేశాడు. సిరీస్ ముగిసిన వెంటనే ఆ మొత్తాన్ని ఇవ్వకుండా.. ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా చేయాలని చెప్పాడు. ఎవరైతే దేశవాళీ, జాతీయ క్రికెట్‌కు ప్రాధాన్యం ఇవ్వకుండా ఉంటారో వారిని పక్కన పెట్టాలని సూచించాడు''అని క్రికెట్ వర్గాలు తెలిపాయి.

**ఆ విషయంలోనూ..**

ఆస్ట్రేలియా పర్యటనలో ఒకే ఒక్కసారి మాత్రమే భారత ఆటగాళ్లంతా కలిసి డిన్నర్‌లో పాల్గొన్నారు. ప్రతి మ్యాచ్‌కు ముందు ప్లేయర్లు గ్రూప్‌లుగా మారి బయటకు వెళ్లిన వీడియోలూ వైరల్‌గా మారాయి. అయితే, ఇలాంటి సంప్రదాయం కోచ్ గంభీర్‌కు నచ్చలేదని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. కేవలం ప్లేయర్లకు సంబంధించిన నిబంధనల్లోనే కాకుండా.. గంభీర్ వ్యక్తిగత మేనేజర్ విషయంలోనూ బీసీసీఐ కఠినంగానే వ్యవహరించనుంది.



# విరాట్ ఇస్తానంటే.. ఎవరైనా వద్దంటారా?: ఆకాశ్ దీప్

**ముంబయి:** ఆస్ట్రేలియాతో సిరీస్‌లో భారత పేసర్ ఆకాశ్‌దీప్ సంచలన ఇన్నింగ్స్‌తో ఫాలోఆన్ గండం నుంచి గట్టెక్కిన సంగతి తెలిసిందే. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని టీమ్‌ఇండియా కోల్పోయినా.. గబ్బాలో అతడి ఇన్నింగ్స్ మాత్రం అభిమానులకు గుర్తుండిపోతుంది. విరాట్ కోహ్లీ (Virat Kohli) ఇచ్చిన బ్యాట్‌తోనే సిక్స్ బాదాడు. ఆ మ్యాచ్‌కు ముందు డ్రెస్సింగ్ రూమ్‌లో కోహ్లీతో జరిగిన సంభాషణను తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకొన్నాడు. పదో వికెట్‌కు జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి ఆకాశ్‌దీప్ 47 పరుగులు జోడించాడు. ఆ మ్యాచ్ వర్షం కారణంగా డ్రాగా ముగిసింది. ''అవును. అది విరాట్ కోహ్లీ బ్యాట్. దానిపై ఎంఆర్‌ఎఫ్ లోగో కూడా ఉంది. ఆ లోగో ఉన్న బ్యాట్‌ను వాడేది కోహ్లీనేనని అందరికీ తెలుసు. ఆ ఇన్నింగ్స్‌లో నేను బ్యాటింగ్‌కు వెళ్లే ముందు.. విరాట్ నాదగ్గరకు వచ్చి 'నీకేమైనా మంచి బ్యాట్ అవసరం ఉందా?' అని అడిగాడు. నేను స్పందిస్తూ 'అవును. ఈ ప్రపంచంలో నువ్వు ఇచ్చే బ్యాట్‌ను ఎవరైనా వద్దంటారా?' అని సమాధానం ఇచ్చా. అప్పుడు నాకు తన బ్యాట్‌ను ఇచ్చాడు. విరాట్ కోహ్లీతో నా అనుబంధం ప్రత్యేకమైంది. ఆసీస్ పర్యటనలో అతడితో ఆడే అవకాశం రావడం బాగుంది. విరాట్ కోహ్లీ లాంటి స్టార్ క్రికెటర్‌ను బ్యాట్ అడగడం సరైందేనా? అనే ఆలోచన ఎప్పుడూ వస్తూనే ఉంటుంది. ఏదైనా మ్యాచ్ జరిగేటప్పుడు అతడి దృష్టి ఆటపైనే ఉంటుంది. అలాంటి సమయంలో కోహ్లీని ఎవరూ ఇబ్బందిపెట్టరు. కానీ, అతడే స్వయంగా బ్యాట్ ఇస్తానని వచ్చాడు'' అని ఆకాశ్ తెలిపాడు.

**కావాలని ఎవరూ క్యాచ్‌లు వదిలేయరు**

నాలుగో టెస్టులో ఆకాశ్‌దీప్ బౌలింగ్‌లో మార్నస్ లబుషేన్ ఇచ్చిన క్యాచ్‌ను యశస్వి జైస్వాల్ వదిలేశాడు. అప్పటికి ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. బాక్సింగ్ డే టెస్టులో లబుషేన్ హాఫ్ సెంచరీతో తన జట్టును కాపాడుకున్నాడు. ఆ క్యాచ్‌ను యశస్వి వదిలేయడంపై.. ''ఎవరూ కూడా క్యాచ్‌లను కావాలని వదిలేయరు. కానీ, యశస్వి ఆ క్యాచ్‌ను మిస్ చేశాక.. కాస్త బాధపడ్డా. ఒకవేళ దానిని పట్టి ఉంటే బాక్సింగ్ డే టెస్టులో భారత్ గెలిచి ఉండేదేమో. సిడ్నీ టెస్టుకు ముందు ఆసీస్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లడం వారికి కలిసొచ్చింది. అయితే, చివరివరకూ ఆస్ట్రేలియాకు గట్టి పోటీనిచ్చిన జట్టు భారత్ తప్ప ఏదీ లేదని అనుకుంటున్నా'' అని వెల్లడించాడు.

# ప్రతీకా రావల్.. సైకాలజీ అమ్మాయి..

## బ్యాటుతో రెచ్చిపోతోంది




**ముంబయి:** ప్రతీక రావల్ .. నెల రోజుల ముందు వరకు భారత అభిమానులకు పరిచయం లేని పేరిది. కానీ ఇప్పుడా పేరు భారత క్రికెట్లో మార్మోగిపోతోంది. తొలిసారి భారత జట్టులో అవకాశం దక్కించుకొని.. వరుసగా ఆడిన రెండు వన్డే సిరీస్‌ల్లోనూ పరుగుల వరద పారించిన ఈ దిల్లీ అమ్మాయి అందరి దృష్టినీ తనవైపు తిప్పుకొంది. సైకాలజీ డిగ్రీ చదివి క్రికెట్ వైపు అడుగులు వేసిన ప్రతీక.. బౌలర్ల వ్యూహాల్ని చదివేస్తూ వారికి కొరకరాని కొయ్యలా మారుతోంది. ఆరు మ్యాచ్‌లు.. 444 పరుగులు.. 74 సగటు.. ఒక శతకం.. 3 అర్ధ శతకాలు.. వన్డేల్లో ప్రతీక రావల్ గణాంకాలివి. మహిళల క్రికెట్లో తొలి 6 ఇన్నింగ్స్‌ల్లో ఏ బ్యాటరూ ఇన్ని పరుగులు నమోదు చేయలేదు. పురుషుల క్రికెట్‌నూ కలిపి చూస్తే ఆమెది రెండో స్థానం. ఆమె గత నెల 22నే అంతర్జాతీయ క్రికెట్లోకి అరంగేట్రం చేసింది. వెస్టిండీస్‌పై తన తొలి మ్యాచ్‌లోనే 40 పరుగులు చేసింది. రెండో మ్యాచ్‌లో 76 పరుగులు సాధించింది. ఆపై ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌లో వరుసగా 89, 67, 154 పరుగులు చేసింది. మహిళల వన్డేల్లో ఇన్నేళ్లలో భారత్ తరఫున 150కి పైగా స్కోర్లు చేసింది ఇద్దరే. వాళ్లే.. దీప్తి శర్మ (188), హర్మన్‌ప్రీత్ (177 నాటౌట్). ప్రతీక తన ఆరో మ్యాచ్‌లోనే ఈ ఘనత సాధించింది. ఐర్లాండ్‌తో చివరి వన్డేలో 154 పరుగులు సాధించింది. కెరీర్ ఆరంభంలోనే ఇంత సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడడం అంటే చిన్న విషయం కాదు. ఈ కుడిచేతి వాటం ఓపెనింగ్ బ్యాటర్.. ఉపయుక్తమైన ఆఫ్‌స్పిన్నర్ కూడా. ఇప్పటివరకు ఆడిన రెండు సిరీస్‌ల్లోను బౌలింగ్‌లో కూడా ఆకట్టుకుంది. కొన్నేళ్ల నుంచి స్మృతి మంధానతో కలిసి వివిధ ఫార్మాట్లలో షెఫాలివర్మనే ఓపెనింగ్ చేస్తోంది. కానీ ఇటీవల ఆమె నిలకడ తప్పింది. దీంతో దిల్లీ, రైల్వేస్ తరఫున దేశవాళీల్లో రాణించిన ప్రతీక రావల్ వైపు సెలక్టర్ల చూపు పడింది. ఆమెకు ఓ అవకాశం ఇచ్చి చూద్దామని వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో ఆడిస్తే.. నిలకడగా రాణించింది. తర్వాత ఐర్లాండ్‌పై ఇంకా రెచ్చిపోయింది. ప్రతీక నిలకడ చూస్తే.. షెఫాలికి ఆమె తలుపులు మూసేస్తుందా అనిపిస్తోంది. కానీ సొంతగడ్డపై వెస్టిండీస్, ఐర్లాండ్‌లపై చూపిన నిలకడను.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా లాంటి అగ్ర జట్లపై.. ముఖ్యంగా వారి దేశాల్లో చూపించడం కీలకం. అదే చేయగలిగితే భారత మహిళల జట్టుకు ఓ ఆణిముత్యం దొరికినట్లే.

**అంపైర్ కూతురు.. సైకాలజీలో డిగ్రీ**

దిల్లీకి చెందిన 24 ఏళ్ల ప్రతీకకు క్రికెట్ నేపథ్యం ఉంది. ఆమె తండ్రి ప్రదీప్ రావల్ యుక్త వయసులో క్రికెట్ ఆడారు. ఆయన అంపైర్ కూడా. బీసీసీఐ సర్టిఫైడ్ లెవెల్-2 అంపైర్ అయిన ప్రదీప్.. దేశవాళీల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతీక సైకాలజీలో బ్యాచిలర్ డిగ్రీ చదివింది. పాఠశాల స్థాయిలో ఆమె బాస్కెట్ బాల్ ప్లేయర్ కావడం విశేషం. జాతీయ స్కూల్‌గేమ్స్‌లో ప్రతీక బంగారు పతకం కూడా సాధించింది. కానీ తర్వాత ఆమె అడుగులు క్రికెట్ వైపు పడ్డాయి. దిల్లీ తరఫున అన్ని వయసు విభాగాల్లో రాణించింది. గత ఏడాది వరకు దిల్లీతోనే ఉన్న ఆమె.. తర్వాత రైల్వేస్‌కు మారింది. దేశవాళీల్లో నిలకడగా రాణించి వెస్టిండీస్ సిరీస్‌కు ఎంపికైంది. బ్యాటింగ్‌లో తన మెరుపులకు సైకాలజీ చదువు బాగానే ఉపకరిస్తోందని ప్రతీక చెబుతోంది. ''నేను మనుషుల మెదళ్లను చదవాలనుకున్నా. అందుకే డిగ్రీలో సైకాలజీ తీసుకున్నా. మైదానం లోపల, బయట ఎవరెలా ఆలోచిస్తారో తెలుసుకోవాలని ప్రయత్నిస్తుంటా. క్రికెట్లో నాకిది బాగా ఉపయోగపడుతోంది'' అని బీసీసీఐ 'ఎక్స్'లో పోస్ట్ చేసిన వీడియోలో ప్రతీక చెప్పింది.

# 18న లెజెండరీ డైరెక్టర్ సీఎస్ రావు శత జయంతి వేడుక

తెలుగు సినిమా స్వర్ణ యుగానికి చెందిన దర్శకుడు, ఎన్నో అద్భుత చిత్రాల్ని తెలుగు ప్రేక్షకులకు అందించిన చక్కని దర్శకుడు సీఎస్ రావు. ఆయన తెలుగు చలనచిత్ర పితామహుడు సీ పుల్లయ్య తనయుడు, అందాల నటి, అద్భుత నర్తకి రాజసులోచన భర్త. సీఎస్. రావు పూర్తి పేరు చిత్తజల్లు శ్రీనివాసరావు. తెలుగులో పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. స్పీడ్ డైరెక్టర్ గా పేరొందారు. అలాగే ఒకసారి సీన్ పెపర్ చూస్తే చాలు అందులో ఏ పేజీలో ఏ డైలాగ్ ఉందో చెప్పగలిగిన జ్ఞాపక శక్తి సి.ఎస్.రావు సొంతం. ఇది ఆయన శత జయంతి సంవత్సరం. ఈ సందర్భంగా జనవరి 18 న చెన్నై లో సెంటినరీ సెలబ్రేషన్స్ జరుపుతున్నట్లు సీఎస్ రావు కుమార్తెలు దేవి, కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి సినిమా చరిత్ర కారుడు వీఏకే రంగారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని వారు తెలిపారు.





# సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తాం

**కేఎస్ రామారావు**

హైదరాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో సంక్రాంతి సంబురాలు వైభవంగా జరిగాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ సన్నాయి మేళం, గాలిపటాల రెపరెపలాతో పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కేఎస్ రామారావు మాట్లాడుతూ.. ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ మొదటి నుంచి తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలకు ప్రాధాన్యత ఇస్తుందని, గత మూడు దశాబ్దాలుగా ఆ వారసత్వాన్ని తాము కొనసాగిస్తున్నామని చెప్పారు. సంక్రాంతి పండుగను తెలుగువారందరూ గ్రామాల్లో కుటుంబ సభ్యులందరితో ఘనంగా జరుపుకుంటారని, పట్టణాల్లో, నగరాల్లో వున్నవారు కూడా పండుగను ఆనందోత్సాహాలతో వేడుగగా జరుపుకుంటారని చెప్పడానికి అదే నిదర్శనమని రామారావు తెలిపారు. కార్యదర్శి తుమ్మల రంగారావు మాట్లాడుతూ.. ఫిలింనగర్ కల్చరల్ సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తుందని, ప్రతి పండుగను సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుతామని, సంప్రదాయ వంటలను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మన కళలు, మన సంస్కృతి కి ఈ కల్చరల్ సెంటర్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని రంగారావు తెలిపారు. రెండు గంటల పాటు గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు ఆలపించే కీర్తనలతో గాలిపటాలను ఎగురవేస్తూ సభ్యులు ఆనందంగా పండుగను కుటుంబాలతో జరుపుకున్నారు. ఈ వేడుకల్లో కల్చరల్ సెంటర్ మాజీ అధ్యక్షులు ఘట్టమనేని ఆదిశేష గిరిరావు, ఉపాధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి , సంయుక్త కార్యదర్శి శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు కోగంటి భవాని, భాస్కర నాయుడు, ఏడిద శ్రీరామ్, కల్చరల్ కమిటీ చైర్మన్ గోపాల రావు, మీడియా కమిటీ చైర్మన్ భగీరథ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కిల్లర్ మూడో షెడ్యూల్ షూటింగ్

"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో ప్రక్షకుల దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా..మరో ఇద్దరు హీరోలుగా విశాల్ రాజ్, గౌతమ్ యాక్ట్ చేస్తున్నారు. ఏయు అండ్ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ఈ సినిమా మూడో షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్ లో లీడ్ ఆర్టిస్టులంతా పాల్గొంటున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలను ఈ తాజా షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ సినిమాను రూపొందుతోంది. సరికొత్త సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ గా "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ సినిమా ప్రేక్షకులకు మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుంది. నటీనటులు - జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, విశాల్ రాజ్, గౌతమ్, తదితరులు.






## 'డాకు మహారాజ్'.. వివాదాస్పద స్టెప్స్‌పై స్పందించిన

# ఊర్వశీ రౌతేలా

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బాబీ కొల్లి కాంబోలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ డాకు మహారాజ్ చిత్రం సంక్రాంతి బరితో విడుదలై విజయం సాధించింది. సితార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ మూవీని నిర్మించారు. ఈ సినిమాలో బాలయ్య సరసన ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్‌గా నటించింది. బాబీ డియోల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి, బాబీ డియోల్, సచిన్ ఖేడేకర్, హర్షవర్ధన్, హిమజ లు ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ యాక్షన్ ఎంటర్టెనర్ కు థమన్ మ్యూజిక్ అందించారు.

అయితే ఇందులో ఊర్వశీ రౌతేలా- బాలకృష్ణలపై తెరకెక్కిన 'దబిడి దిబిడి' సాంగ్ ట్రెండ్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇందులో ఓ స్టెప్ వివాదాస్పదమైన విషయమూ తెలిసిందే! తాజాగా దీనిపై ఊర్వశీ రౌతేలా ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ''ఒక సినిమా విజయం సాధించినప్పుడు దానిపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతాయి. నేను ఈ విషయాన్ని అర్థం చేసుకోగలను. బాలకృష్ణతో డ్యాన్స్, నటనకు ప్రాధాన్యం ఉండే ఎలాంటి బిన్నమైన సినిమాలనైనా నేను గౌరవిస్తాను. ఆయన లెజెండ్. ఆయనతో కలిసి వర్క్ చేసే అవకాశం రావడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. ఇదంతా కళలో భాగం. బాలకృష్ణతో డ్యాన్స్ చేయడం కేవలం పెర్ఫామెన్స్ కాదు.. కళపై నాకున్న గౌరవానికి చేసుకున్న వేడుకగా భావిస్తాను. ఆయనతో పనిచేయడం నా కల. అది ఈ సినిమాతో నెరవేరింది. ఆయన ఆర్టిస్టులకు ఎంతో సపోర్ట్ చేస్తారు'' అని అన్నారు. ఈ పాట విడుదలైనప్పుడు వచ్చిన ట్రోల్స్‌పై కూడా ఊర్వశీ ఇటీవల స్పందించారు. 'జీవితంలో ఏం సాధించలేని కొందరు.. కష్టపడే వారిని విమర్శించే అర్హత ఉందనుకుంటారు. రియల్ పవర్ అంటే ఇతరులను విమర్శించడం కాదు.. వారి గొప్పదనాన్ని ఆదర్శంగా తీసుకోవడం' అని ఓ నెటిజన్‌కు ఘాటు రిప్లై ఇచ్చారు. బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తొలిరోజు ఈ చిత్రం రూ.56 కోట్లు వసూళ్లు చేసింది. దీంతో బాలకృష్ణ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల లిస్ట్‌లో 'డాకు మహారాజ్' చేరింది.

**రూ. 100 కోట్ల క్లబ్‌లోకి చేరిన డాకు మహారాజ్**

తాజాగా ఈ చిత్రం రూ. 100 కోట్ల క్లబ్‌లోకి చేరినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. నాలుగు రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా రూ.105 కోట్లు (గ్రాస్) రాబట్టినట్లు చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వెల్లడించింది. 'కింగ్ ఆఫ్ సంక్రాంతి' అంటూ ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేసింది. అలాగే ఈ మూవీని రేపు తమిళంలోనూ విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇక 'డాకు మహారాజ్'కు మొదటి రోజైన ఆదివారం నాడు ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ.56 కోట్లకు పైగా వసూళ్లు రావడంతో బాలయ్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్ రాబట్టిన సినిమాగా నిలిచింది.

# 'బ్రహ్మ ఆనందం' టీజర్ విడుదల

తండ్రీకొడుకులు బ్రహ్మానందం, రాజా గౌతమ్... తాత, మనవడిగా నటిస్తున్న చిత్రం 'బ్రహ్మ ఆనందం'. ఈ మూవీలో మరో కమెడియన్ వెన్నెల కిశోర్ కీరోల్‌లో కనిపించనున్నారు. తాజాగా ఈ చిత్రం టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఒక నిమిషం 53 సెకన్ల నిడివితో ఉన్న ఈ టీజర్ ఆకట్టుకుంటోంది. టీజర్‌లో వెన్నెల కిశోర్, గౌతమ్‌ల కామెడీ అదిరిపోయింది. బ్రహ్మానందం ఎంట్రీతో పాటు ఆయన సీన్స్ చాలా బాగున్నాయి. చివరలో ఎమోషనల్ సీన్స్ కూడా ఉన్నాయి. మొత్తంగా ఈ టీజర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్న ఈ మూవీకి ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రలను పోషించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రం యూనిట్ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. అందులో భాగంగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది.




# వాషింగ్టన్ సుందర్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

ఎస్ ఎస్ మూవీ కార్పొరేషన్ పతాకంపై సత్య వినుగొండ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న తాజా చిత్రం "వాషింగ్టన్ సుందర్". అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను జాతి రత్నాలు దర్శకులు అనుదీప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సత్య మాట్లాడుతూ.. 'ఇదొక వేరైటి యాక్షన్ తో కూడిన ఫన్ ఎంటర్ టైనర్ మా చిత్ర పోస్టర్ ను అనుదీప్ ఆవిష్కరించడం సంతోషంగా వుంది. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. మా సినిమాను అన్ని హంగులతో మార్చి నెలలో రిలీజ్ చేయాలనుకుంటున్నాం."అన్నారు. సత్య వినుగొండ, అనుశ్రీ, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: నందన్ రాజ్ బొబ్బిలి, డి ఓ పి: మధు బసిరెడ్డి, ఎడిటర్:శ్రీ మెనుగ, కొరియోగ్రఫీ: గణేష్ స్వామి, ఫైట్స్: యాక్షన్ మల్లి, నందు మాస్టర్, పీఆర్ ఓ: బాసింశెట్టి వీరబాబు, కథ, స్క్రీన్ ప్లే దర్శకత్వం: సత్య వినుగొండ.




రిపోర్టర్స్ కావలెను V3 NEWS తెలుగు దినపత్రిక విశ్వంభర
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com